ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

30-7-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 179 పేజీలు: 10+4 వెల: 6.50



ఖర్గేకు క్షమాపణలు చెప్పిన కేంద్ర మంత్రి నడ్డా 3

బీహార్ 'సర్'లో తప్పులుంటే జోక్యం తప్పదు: సుప్రీం 5


## 'ఆపరేషన్ సిందూర్'కు ఇది
# విజయోత్సవం

### ప్రపంచం మొత్తం మద్దతిస్తే కాంగ్రెస్ విమర్శిస్తోంది



మంగళవారం పార్లమెంటులో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

నెహ్రూ తప్పిదాల వల్లనే 33 వేల చదరపు కి.మీ కోల్పోయాం

కాంగ్రెస్ పార్టీ ఇక హెడ్‌లైన్స్‌కే పరిమితం

పాక్‌కు గట్టిగా బుద్ధి చెబుతామని వాన్స్‌కు చెప్పా

పార్లమెంటులో ప్రధాన మంత్రి మోడీ

**న్యూఢిల్లీ, జూలై 29:** ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో భారత్ విజయోత్సవాలు జరుపుకుంటున్నదని, ఈవర్షాకాల పార్లమెంటు సమావేశాలు విజయోత్సవాలకు ప్రతీక అని ప్రధానిమోడీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చలో మాట్లాడిన ప్రధానిమోడీ ప్రపంచం మొత్తం భారత్‌కు మద్దతిస్తే కాంగ్రెస్ మాత్రం విమర్శలుచేసిందని మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్ అన్నారు. కేవలం 23 నిమిషాల్లోనే మన సైనికులు ఉగ్రవాదులను, వారి స్థావరాలను మట్టిలోకలిపేసారని, ఈ విజయంతో 140 కోట్లమంది భారతీయులు తనపై ఎంతో నమ్మకం ఉంచారని అన్నారు. సైన్యం వెనుక దేశం ఉందని, మతకోణంలో పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులుజరిపారని, శత్రువుకు ఊహకు అందని విధంగా శిక్షలువేసామని, మన సైనికులకు పూర్తిస్వేచ్ఛనిచ్చామన్నారు. ఆపరేషన్ సింధూర్ నిలిపివేయాలని ప్రపంచంలో ఏ దేశాధినేత కూడా నాకు చెప్పలేదని, మే 9వ తేదీ అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ కూడా ఫోన్‌లోమాట్లాడారని, పాక్ భారీ స్థాయిలో దాడిచేయబోతోందని అలర్ట్‌చేసారని, పాక్ భారీ >>2




మన సైన్యం చేతుల్ని మోడీ సర్కార్ కట్టేసింది -రాహుల్ గాంధీ 3





పాలస్తీనాపై ప్రధాని మోడీ మౌనం సిగ్గుచేటు -సోనియా గాంధీ 7




మంగళవారం నాగార్జున సాగర్ 24 గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలిన దృశ్యం

జలజలా పారిన 'సాగర్' జలాలు

## హైదరాబాద్‌లో కాలుష్యాన్ని
# తరిమేస్తాం..

### పర్యావరణ హితంగా రాజధాని

కాలుష్య పరిశ్రమలు ఓఆర్ఆర్ బయటకు తరలింపు

నగరానికి ఐకానిక్‌గా మూసీ అభివృద్ధి

త్వరితగతిన మెట్రో పనులు: సిఎం రేవంత్



మంగళవారం మున్సిపల్ సమీక్షలో సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై29:** హైదరాబాద్ నగరాన్ని పర్యావరణహితంగా మార్చాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని... అటువంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదన్నారు. కోర్ సిటీలో ఉన్న కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని సీఎం ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు చేపట్టాలని... ఇందుకు రానున్న 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇందుకుగానూ ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని సీఎం సూచించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని.. నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ నగరంలో మంచినీటిసరఫరా, మురుగునీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలని, >>2


సిఎం రేవంత్‌కు 'సుప్రీం'లో ఊరట

హైకోర్టు న్యాయమూర్తిపైనే అభ్యంతర వ్యాఖ్యలా?: సిజెఐ గవాయ్ 2

భూ వివాదం కేసు


## షెడ్యూలుకు ముందే
# ఎడమ కాల్వకు నీరు

సాగర్ క్రస్ట్‌గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన మంత్రులు ఉత్తమ్, లక్ష్మణ్

గత ఖరీఫ్, రబీ సీజన్‌లో 281 లక్షల మె.ట ధాన్యం దిగుబడి



ఎడమ కాల్వ నీటి విడుదల దృశ్యం



'సాగర్' వద్ద కృష్ణానదికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి ఉత్తమ్

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, జూలై 29:** వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తమ్ కు మార్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి పంచవర్ష ప్రణాళిక లోనే తొలి ప్రధాని నవ భారత నిర్మాత పండిట్ జవహా ర్ లాల్ నెహ్రూ ఆధునిక దేవాలయాలకు అంకురార్పణ చేశారని, నెహ్రూ వేసిన పునాది ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర ప్రధాయిని గా మారిందని గుర్తు చేశారు. దేశం కోసం ప్రాణాలు బలిదానం చేసిన దివంగత ప్రధాని ఇందిరా గాంధీ చేతుల మీదుగా ప్రారంభమైన నాగార్జున సాగర్ ప్రాజెక్టు అని వివరిం చారు. మంగళవారం ఆయన జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్ మణ్ తో కలిసి నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట ఖరీఫ్, రబీ సీజన్ లతో పాటు ప్రస్తుత ఖరీఫ్ కు సమృద్ధిగా కృష్ణా జలాశయాలు నిండు కుండలా ఉన్నాయన్నారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని, నిర్దిష్ట షెడ్యూల్ కు ముందే ఎడమ కాలువ ద్వారా మూడు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసి రైతాంగానికి ప్రభుత్వం బాసటగా నిలిచిందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క.ల నేతృత్వంలో రాష్ట్రంలో ధాన్యం దిగుబడి రికార్డు సృష్టించిందని వివరించారు. సమిష్టి నిర్ణయాలతో పోయిన సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్ లు కలిపి 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించామని, ఇది యావత్ భారతదేశము లోనే అరుదైన >>2



'ముద్రా' సొసైటీ చైర్మన్, కుమారుని
# అరెస్టు

2 వేల మందికి రూ.140కోట్లు టోకరా

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో రెండు వేల మందికి పైగా రైతులతో పాటు నిరుద్యోగులు, అమాయకులను నిండా ముంచి 140 కోట్ల రూపాయలు కాజేసిన కేసులో ముద్రా అగ్రకల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (ముద్రా అగ్రికల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ సొసైటీ) ఛైర్మన్ తిప్పినేని రామదాసప్ప నాయుడు (64) అతనిఇ కుమారుడు తిప్పినేని సాయి కిరణ్ (40)ను సిఐడి అధికారులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కీలక పత్రాల ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ చారు సిన్హా మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఐదేళ్ల క్రితం ఎపిలోని అమరావతిలో ప్రారంభమైన ఈ కంపెనీ ఒక పథకం ప్రకారం రెండు వేల మందికి పైగా ని రుద్యోగులను, రైతులను, అమాయకులను >>2

## ఇక గురుకులాల్లో
# నాణ్యమైన భోజనం

డైట్ టెండర్లలో భారీ మార్పులు

తక్కువ కోట్ చేసిన వారికి కాకుండా.. ఫిక్స్‌డ్ రేట్ నిర్ణయం

మహిళా సమాఖ్యలకు టెండర్లలో ప్రాధాన్యం



**హైదరాబాద్, ప్రభాతవార్త, జులై 29:** ఇప్పటి వరకు రాష్ట్రంలో పలు గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇకపై అటువంటి ఘటనలు జరగకుండా.. గురుకులాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలోని వివిధ సంక్షేమ శాఖల అధ్వర్యంలో కొనసాగుతున్న ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, సాధారణ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో భోజన టెండర్లను సెంట్రలైజ్డ్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకోసం రాష్ట్ర కేంద్రంలో ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్(పిఎంయు)ను ఏర్పాటు చేశారు. పిఎంయుకి చైర్మన్‌గా ఎస్‌సి గురుకుల సొసైటీ సెక్రటరీ డాక్టర్ విఎస్ అలుగు వర్షిణి చైర్మన్‌గా నియమించారు. ఇందులో భాగంగా ఆహార సంబంధిత వస్తువుల కొనుగోలు కోసం అన్ని గురుకులాలకు కామన్ మార్గదర్శకాలను రూపొందించారు. ఇకపై ఈ మార్గదర్శకాల ఆధారంగానే టెండర్లను పిలవనున్నారు. తద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించనున్నారు. ఇప్పటి వరకు భోజన టెండర్లను పిలిచే సమయంలో తక్కువ ధరకు కోడ్ చేసిన వారికి టెండర్లను కట్టబెట్టేవారు. దీంతో నిత్యవసరాల వస్తువుల ధరలు పెరిగిన సమయంలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో టెండర్‌దారులు సరైన చర్యలు తీసుకునేవారు కాదు. కానీ ఇకపై అటువంటి విధానం కాకుండా విద్యార్థుల సంఖ్యను బట్టి వారికి భోజనానికి అవసరమైన వస్తువుల ధరలను అందులో తక్కువ ధరలు .. రేటు పెరిగిన సమయంలో ఉండే ఎక్కువ ధరలను సరాసరి చేసి ఏడాదిలో విద్యార్థుల భోజనాలకు అయ్యే ఖర్చును లెక్కకట్టి టెండర్ల కోసం ఫిక్స్‌డ్ రేట్‌ను నిర్ణయిస్తారు. ఇలా నిర్ణయించిన రేటుకి ఎక్కువ సంఖ్యలో టెండర్లు వస్తే వాటిల్లో లాటరీ ద్వారా టెండర్లను ఫైనల్ చేస్తారు. అలాగే టెండర్లలో మహిళా సమాఖ్య సంఘాలు పాల్గొంటే వారికే ప్రాధాన్యతను ఇవ్వనున్నారు. మహిళా సమాఖ్య అంటే ఒక గ్రామంలో ఉన్న స్వయం సహాయక మహిళా సంఘాలన్నింటినీ కలిపి గ్రామ మహిళా సమాఖ్యగా గుర్తిస్తారు. అలాగే మండలంలో ఉన్న సంఘాలను మండల మహిళా సమాఖ్య >>2



## రాష్ట్రపతితో భేటీకి
# కెసిఆర్ ప్లాన్!

బిసి రిజర్వేషన్లపై బిఆర్ఎస్ కార్యాచరణ

8న కరీంనగర్‌లో భారీ బహిరంగసభ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై29:** బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ బీసీ నేతలంతా ఢిల్లీలో రాష్ట్రపతిని కలవడా నికి కార్యాచరణను >>2

## గోదావరి బోర్డు చైర్మన్‌గా బిపి పాండే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై29:** కేంద్ర ప్రభుత్వం గోదావరి నదీ యాజమాన్య బోర్డు చైర్మన్ గా బి.పి.పాండే నియమిస్తూ కేంద్ర జలశక్తి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఆఫీసు తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు రెండు రాష్ట్రాలు అంగీకరించిన నేపథ్యంలో ప్రస్తుతం కొత్త చైర్మన్ ను నియమించడం పట్ల ఆసక్తి నెలకొంది. గోదావరి నదీ యాజమాన్య బోర్డు ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 2014 సెక్షన్ 85 కింద మే 28 ఏర్పాటు చేశారు. ఈ బోర్డు కేంద్ర జలశక్తి అధీనంలో పని చేస్తుంది. గోదావరి నదిపై ప్రాజెక్టుల నిర్మాణం, నీటి వాటాల నిర్వహణ, తెలుగు రాష్ట్రాల మధ్య నీటి వివాదాల పరిష్కారంపై ఇది పనిచేస్తుంది. కాగా ప్రస్తుతం బోర్డు చైర్మన్‌గా ప్రధాన్ బాధ్యతలు నిర్వహిస్తుండగా కేంద్ర జలశక్తి శాఖ బి.పి.పాండేను కొత్త చైర్మన్‌గా నియమించింది. పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివాదం నెలకొన్న నేపథ్యంలో కొత్త చైర్మన్ నియామకం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఎప్‌సెట్ ఫేజ్-2లో
# 83,521 మందికి సీట్లు

7974 సీట్లు ఖాళీ

**హైదరాబాద్, ప్రభాతవార్త, జులై 29:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో విడతలో 83,521 మందికి సీట్లు కేటాయించారు. మరో 7974 సీట్లు ఖాళీగా ఉన్నట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన మంగళవారం ప్రకటనలో తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 1లోగా ట్యూషన్ ఫీజు చెల్లించి ఆగస్టు 2 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని తెలిపారు. 96,974 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించారు. సెకండ్ పేజ్‌లో 68,630 మందికి వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. మొత్తం 26,74,976 ఆప్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో 91,495 కన్వీనర్ కోటా సీట్లు ఉండగా వారిలో వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 83,521 మందికి సీట్ల కేటాయింపు చేశారు. మరో 7974 >>2


31 నుంచి ఆగస్టు 6 వరకు

2 పాదయాత్ర, శ్రమదానం

పాల్గొననున్న మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్ గౌడ్


ఏజెన్సీ ప్రాంతాల నుంచి శిశువుల కొనుగోలు!

సుమారు 30 మంది దంపతులకు అప్పగింత

సరోగసీ చేయకుండానే రూ.లక్షల్లో ఫీజు వసూలు

ముమ్మరంగా కొనసాగుతున్న పోలీసుల దర్యాప్తు

ఇండియన్ స్పెర్మ్‌టెక్ నిర్వాహకుడి అరెస్టు




# 'సృష్టి' అంతా మోసమే!

**హైదరాబాద్, జులై 29, ప్రభాతవార్త:** అమ్మతనం కోసం వచ్చిన మహిళలను నిండా ముంచి, వారి ఆశలను ఆవిరి చేసిన సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ మోసాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఐవిఎఫ్ చేస్తే కేవలం రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు మాత్రమే వస్తాయి.. అదే సరోగసీ ద్వారా రూ. 30లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు సంపాదించవచ్చని పథకం రచించింది. ఇంకేముంది తన వద్దకు వచ్చిన దంపతుల ఆర్థిక స్థోమత ఆధారంగా వారికి మాయమాటలు చెప్పి తన బుట్టలో వేసుకుంది. సృష్టి ఫెర్టిలిటీ కేంద్రాల్లో ల్యాబ్‌లు, ఆపరేషన్ థియేటర్లను అక్రమంగా ఏర్పాటు చేసి తమ వద్దకు వచ్చే వారిని తెలివిగా బురిడీ కొట్టించింది. వివాహం జరిగి ఏళ్లు గడుస్తున్నా సంతానం కలగకపోవడంతో ఆయా తల్లిదండ్రులు ఖర్చుకు వెనకడకుండా కిలాడీ డాక్టర్ నమ్రత అడిగినంతా సమర్పించుకున్నారు. కానీ, రూ. లక్షల్లో ఫీజులు చెల్లించిన దంపతులకు సరోగసీ నిర్వహించకుండా ఏపీ, తెలంగాణ, ఒడిశా, అసోం తదితర రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల నుంచి నవజాత శిశువులను కొనుగోలు చేసి సరోగసీ పద్ధతిలో పుట్టినట్లు వారిని నమ్మించి సొమ్ము చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

**సుమారు 200 మంది బాధితులు..**

సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ సంస్థ తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లను ఏర్పాటు చేసి ఇప్పటివరకు సుమారు 200 మంది దంపతులను మోసం చేసినట్లు తెలుస్తోంది. సరోగసీ నిర్వహించకుండానే కేవలం నవజాత శిశువులను కొనుగోలు చేసి దంపతులకు >>2



హిమాచల్ ప్రదేశ్‌లోని మండిలో భారీ వర్షాలు, వరదల కారణంగా బురదలో చిక్కుకుపోయిన వాహనాలు

## రాష్ట్రపతితో భేటీకి కెసిఆర్ ప్లాన్!

>> సిద్ధం చేసుకున్నట్లు సమా చారం. ఆగస్ట్ 8వతేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. కరీంనగర్ సభ వేదికగా బీసీ రిజర్వేషన్లకు తాము అనుకూలంగా ఉన్నామనే స్పష్టమైన ప్రకటన ఇవ్వాడానికి బీఆర్ఎస్ హై కమాండ్ ఓ కార్యాచరణ రూపొందించింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్, బీజేపీ నేతల వైఖరిని కేటీఆర్ ప్రశ్నించనున్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. తెలంగాణ భవన్‌లో మంగళవారం బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది. కాంగ్రెస్‌కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఆగస్ 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడనికి ప్లాన్ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లుపై కాంగ్రెస్, బీజేపీలు కలసి డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. ఈ నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టి కాంగ్రెస్ తప్పుకుంటోందని మండిపడ్డారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో డ్రామాలు ఆపాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు.

## సిఎం రేవంత్‌కు 'సుప్రీం'లో ఊరట

### హైకోర్టు న్యాయమూర్తిపైనే అభ్యంతర వ్యాఖ్యలా?: సిజెఐ గవాయ్

### భూ వివాదం కేసు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై29:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధిన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయ సిజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు. ఒక న్యాయవాదిగా న్యాయమూర్తిపై వ్యాఖ్యలు చేస్తూ పిటీషన్ ఎలా దాఖలు చేస్తారని సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం మంగళవారం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి తదుపరి విచారణకు పిటిషనర్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. అయితే ఈ అంశంపై పిటిషనర్ తరపు న్యాయవాది రితేష్ పాటిల్.. కోర్టు సాక్షిగా క్షమాపణ కోరారు. అందుకు నిరాకరించిన సిజేఐ... పిటీషన్ రాసేటప్పుడు, దాఖలు చేసేటప్పుడు గుడ్డిగా ఎలా వేశారని ప్రశ్నించారు. పిటీషన్ ఉపసంహరించుకునేందుకు అనుమతివ్వాలని న్యాయవాది రితేష్ పాటిల్ కోరగా అందుకు సిజేఐ నిరాకరించారు. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ సీజేఐ ప్రశ్నించారు.పిటీషన్ దాఖలు చేసే ముందు న్యాయవాదిగా అన్ని విషయాలు చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందని ధర్మాసన వ్యాఖ్యానించింది. కోర్టు ధిక్కరణ నోటీస్‌పై లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే.. కోర్టు పరిగణలోకి తీసుకుంటుందని సీజేఐ పేర్కొన్నారు. ఈ కేసుపై తదుపరి విచారణను ఆగస్టు 11 కు వాయిదా వేశారు.

## ఎడమ కాల్వకు నీరు

>> రికార్డ్ సృష్టించిందన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు విస్తీర్ణం 22.12 లక్షల ఎకరాలు కాగా తొలి ప్రధాని నెహ్రూ గారితో పిలువ బడుతున్న కుడి కాలువ ఆయకట్టు 11. 74 లక్షల ఎకరాల ని, మలి ప్రధాని దివంగత లాల్ బహుదూర్ శాస్త్రి పేరుతో పిలువబడుతున్న ఎడమ కాలువ విస్తీర్ణం 10.38 లక్షల ఎకరా లని చెప్పారు.అందులో తెలంగాణా భూభాగంలో 6.30 లక్షల ఎకరాలకు ఆంధ్రప్రదేశ్ భూభాగంలో 4.08 లక్షల ఎకరాల కు సాగునీటి తో పాటు త్రాగు నీరు అందిస్తున్న అతి పెద్ద ప్రాజెక్టు అంటూ కితాబునిచ్చారు. జిల్లాల వా రిగా చూస్తే నల్లగొండ జిల్లాలో 1.46 లక్షల ఎకరాలకు, సూర్యపేట జిల్లాలో 2.30 లక్షల ఎకరాలకు ఖమ్మం జిల్లాకు 2.54 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు.1955 డిసెంబర్ 10 న తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఈ ప్రాజెక్టు 1967 నాటికి స్పిల్ వే పను ల పూర్తి చేసుకుందని తెలిపారు.అదే సంవత్సరంలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగిందన్నారు. 1974 నాటికి క్రస్ట్ గేట్లు పూర్తి చేసి పూర్తి స్థాయిలో నీటిని నిలువ చే యడం జరిగిందని, 2005 నాటికి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకున్నామని, ఎడమ కాలువ పొడవు 180.75 కిలో మీటర్లు కాగా 21 వ బ్రాంచ్ కెనాల్ పొడవు 112.02 కిలో మీటర్లు అని, తెలంగాణా భూ బాగంలో 15,642 కిలో మీటర్లు విస్తరించి ఉన్నదని వివరిం చారు. ఆరుమార్లు శాసన సభ్యుడిగా ఒక మారు లోకసభ సభ్యుడి గా కృష్ణా పరివాహక ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించడం అదృష్టం గా భావిస్తున్నానని పేర్కొన్నారు. రైతాంగం సమస్యలు తెలిసిన వాడి గా రైతులకు సమృద్ధిగా సాగు నీరు అందిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సమృద్ధిగా సాగు నీరు అందిస్తామన్నారు. 30 వేల క్యూసెక్కుల నీటి వినియోగంతో సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి 7 యూనిట్స్ లలో 700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని, ఎడమ కాలువ నీటి వినియోగం తో 2 యూనిట్స్ లలో 60 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి కోసం తన వంతుగా ప్రభుత్వంతో చర్చించి సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో చర్చించి తగినన్ని నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా నల్లగొండ జిల్లాతో పాటు ఉమ్మడి నల్లగొండ లోని పలు ప్రాంతాల కు చెందిన రైతులు ఎంతో లబ్ధి చేకూరుతున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ తది తరులు ఉన్నారు.

## 31 నుంచి ఆగస్టు 6 వరకు పాదయాత్ర, శ్రమదానం

### పాల్గొననున్న ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్, జూలై 29 ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీ నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటి విడతగా పరిగిలో పాదయాత్ర ప్రారంభమై, వర్ధన్నపేటలో ముగుస్తుంది. ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర, శ్రమదానం కార్యక్రమాలు జరుగుతాయని పార్టీ వర్గాలు తెలిపారు. రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలో పరిగి, మెదక్ జిల్లాలో ఆందోల్, నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్, ఆదిలాబాద్ జిల్లాలో ఖానాపూర్, కరీంనగర్ జిల్లాలో చొప్పదండి, వరంగల్ జిల్లాలో వర్ధన్నపేటలో జరుగుతాయని వెల్లడించారు.

## బైసారన్ లోయలో భద్రతను ఎందుకు ఏర్పాటు చేయలేదు?

### లోక్‌సభలో ఎంపి ప్రియాంక

**న్యూఢిల్లీ, జూలై 29:** ఆపరేషన్ సింధూర్‌పై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీవాద్రా ప్రసంగిస్తూ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఖండించారు. బైసారన్ వ్యాలీలో ఎందుకు భద్రతను ఏర్పాటు చేయలేదని ఆమె ప్రశ్నించారు. సరైన భద్రత లేకపోవడం వల్లే అక్కడ ఉగ్రదాడి జరిగినట్లు ఆమె ఆరోపించారు. దాని వల్లే 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆమె వెల్లడించారు. ప్రభుత్వంపై బాధ్యతతో టూరిస్టులు బైసారన్ లోయకు వెళ్లారని, కానీ ప్రభుత్వం మాత్రం దేవుడి మీద భరోసా వేసిందన్నారు. 2019లో టీఆర్ఎఫ్ ఉగ్ర సంస్థ ఏర్పడిందని, ఆర్మీ అధికారుల్ని చంపుతూ 25 సార్లు ఉగ్రదాడులకు పాల్పడిందని, కానీ 2023లో ఆ సంస్థను ఉగ్ర సంస్థగా ప్రకటించారన్నారు. బైసారన్ లో జరిగిన భద్రతా లోపాన్ని దృష్టిలో పెట్టుకుని ఎవరైనా తమ పదువులకు రాజీనామా చేశారా అని ప్రియాంకా గాంధీ వద్రా అడిగారు. నెహ్రూ గురించి బీజేపీ నేతలు ప్రస్తావించడంతో ఆమె మాట్లాడుతూ మీరు గతం గురించి చెబుతున్నారని, కానీ తాను మాత్రం ప్రస్తుత పరిస్థితి గురించి మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

30-07-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
షష్ఠి రా.2.43
హస్త రా.9.55
వర్జ్యం : ఉ.6.51-8.38
దు.ఉ.11.49-12.41
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** అకారణంగా వివాదాలు వస్తాయి. ఇతరులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్త అవసరం. వస్తు కొనుగోలు.

**వృషభం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు. అనుకోని ప్రయాణాలు.

**మిథునం:** అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ప్రముఖుల నుండి శుభవార్తలు అందుకొంటారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** పారిశ్రామిక, సాంకేతిక రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును.దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**కన్య :** క్రయవిక్రయాలలో చికాకులు ఎదురైన అధిగమిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగావున్న అవసరాలకు డబ్బు అందుతుంది.శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** మీమాటే అందరికి వేదవాక్కు కాగలదు. కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. మిత్రుల కలయిక.

**మకరం:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా వుండును. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మీనం :** చిరకాల ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'ఆపరేషన్ సిందూర్'కు ఇది విజయోత్సవం

>> మూల్యం చెల్లించుకుంటుందని తాను బదులిచ్చినట్లు మోడీ చెప్పారు. పాక్‌కు ఎవరు సాయంచేసినా ఊరుకునేది లేదని స్పష్టంచేసామని, పాక్ ఎలాంటి దాడిచేసినా మేం చూసుకుంటామని జెడివాన్స్‌కు తానుచెప్పినట్లు మోడీ వెల్లడించారు. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెపుతామని అందువల్లనే పాక్‌కు చిరకాలం గుర్తుండిపోయే విధంగా గుణపాఠం చెప్పామన్నారు. పాకిస్తాన్ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ అర్ధరాత్రిఫోన్‌చేసి దాడులు ఆపాలని బతిమిలాడితేనే ఆపరేషన్‌సింధూర్ నిలిపామని మోడీ పార్లమెంటులో చెప్పారు.మనదాడులతో పాకిస్తాన్ కాళ్లబేరానికి వచ్చింది. దయచేసి ఇక దాడులు ఆపండి అంటూ ప్రాధేయపడితేనే ఆపరేషన్ నిలిపివేసామని మోడీ గుర్తుచేసారు. ప్రపంచంలోని 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌కు మద్దతిచ్చాయన్నారు. అఖిలపక్షభేటీలోకూడా ద్రోహులకు కలలోకూడా ఊహించనివిధంగా శిక్షిస్తామని చెప్పామని, పాక్‌లోని మూలమూలలకకువెళ్లి ఉగ్రస్థావరాలను ధ్వంసంచేసామన్నారు. పాక్ ఎయిర్‌బేస్‌లు ఇప్పటికీ ఐసియూలోనే కొట్టుమిట్లాడుతున్నాయన్నారు. అణుబెదిరింపులు చెల్లవని పాక్‌ను హెచ్చరించామని పాకిస్తాన్‌కు కేవలం మూడే మూడుదేశాలు అండగా నిలిచాయన్నారు. పాక్ మళ్లీఎలాంటి కుట్రలుచేసినా ఆపరేషన్‌సిందూ ర్‌కొనసాగుతుందన్నారు. ధీటుగా బదులిస్తామన్నారు. పహల్గాంవ్‌లో దాడిచేసిన ఉగ్రవాదులను కూడా మట్టుబెట్టా మని,ఆపరేషన్ మహాదేవ్‌తో ఉగ్రవాదుల్ని ఏరివేసామ న్నారు.

**కాంగ్రెస్ పత్రికల్లో హెడ్‌లైన్స్‌కే పరిమితం..!**

56 ఇంచ్‌ల చెస్ట్ ప్రధాని ఎక్కడా అంటూ కాంగ్రెస్‌పార్టీ తనపై విమర్శలుచేసిందని, పహల్గాంవ్‌దాడి విషయంలో కాంగ్రెస్ రాజకీయాలుచేసిందని, ఉగ్రదాడి తర్వాత కాంగ్రెస్ నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకుందని ప్రధాని ధ్వజమెత్తారు. ప్రపంచం మొత్తం కాంగ్రెస్‌ను కాదని, దేశానికి మద్దతిచ్చిందని, కాంగ్రెస్ హెడ్‌లైన్స్‌లో ఉండొచ్చేమోకానీ, ప్రజల హృదయాల్లోమాత్రం కాదని గుర్తుచేసారు. ఆపరేషన్ సిందూర్‌లో మన ఎయిర్‌ఫోర్స్ నూరుశాతం విజయం సాధించాయని, సిందూనుంచి సిందూర్‌వరకూ మన పరాక్రమం ప్రదర్శించామన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్‌మైండ్‌కు నిద్రకరువయిందన్నారు. ఆధమ్‌పూర్ బేస్‌పై దాడి అంటూ పాకిస్తాన్ అసత్య ప్రచారం చేసిందన్నారు. ఆమరుసటిరోజే తాను అక్కడికివెళ్లి మన సైనికుల్ని అభినందించానన్నారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ దేశాన్ని పాలించిందని, మన దేశ సైనిక సామర్థ్యంపై కాంగ్రెస్‌కు నమ్మకంలేదన్నారు. ఒక్క పాక్ క్షిపణి కూడా భారత్‌ను టచ్‌చేయలేదన్నారు. ఉగ్రవాదుల్ని ఖతంచేయాలంటే ముహూర్తం కావాలా ఎంటి అని ప్రధాని ప్రశ్నించారు. ఉగ్రవాదులను ఎందుకు చంపారని విపక్షాలు అడిగాయని, ఎన్నిగంటలు ఆపరేషన్ మహాదేవ్ చేపట్టారని ప్రశ్నలువేసారని, అందుకు ముహూర్తం కావాలా ఏంటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్‌పార్టీ పాకిస్తాన్‌ను వెనకేసుకురావడం మన దౌర్భాగ్యమన్నారు. మెరుపుదాడుల పరంగా కూడా కాంగ్రెస్ నేతలు ఇదేవిధంగా మాట్లాడారని, పైలట్ అభినందన్ పాక్‌కు చిక్కినపుడు కూడా ఇదే వ్యాఖ్యలు చేసారన్నారు. అభినందన్‌ను పాక్‌నుంచి మోడీ ఎలా తెస్తారో చూస్తామన్నారని, మేం సురక్షితంగా భారత్‌కు తెచ్చామన్నారు. తనవరకూ తనకు భారత్‌ముఖ్యమని, ఎప్పటికీ భారత్‌తోనే నిలిచి ఉంటామని భారత ప్రజలకు రుణపడి ఉంటామని ప్రధానిమోడీ చెప్పారు.

**నెహ్రూ తప్పులవల్లే పివోకేను కోల్పోయాం...**

ఆనాడు కాంగ్రెస్ చేసిన తప్పులవల్లనే అత్యధిక విస్తీర్ణం కోల్పోయామని, ప్రధాని నెహ్రూ చేసిన తప్పిదాలకు భారత్ 34వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని కోల్పోయామని, పాకిస్తాన్‌కు నెహ్రూ అప్పనంగా అప్పగించారన్నారు. కచ్చతీవును శ్రీలంకకు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ బహుమతిగా ఇచ్చిందని, పీవోకేను ఎప్పుడు వెనక్కి తెస్తారని అడుగుతున్నారని, ఎప్పటికయినా పీవోకే భారత్‌లో అంతర్భాగమేనని ప్రధానిమోడీ స్పష్టంచేసారు. భారత సైనికదళాలు పీవోకేను రాబట్టేస్థానంలో ఉంటే అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడంవల్లనే ఛాన్స్ పోయిందని అన్నారు. వల్లభ్‌భాయ్‌పటేల్‌కూడా నెహ్రూ చర్యలు వ్యతిరేకించారని గుర్తుచేసారు.

**ఏదేశాధినేతలు మాకు ఫోన్‌చేయలేదు...**

ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేయాలని ఏ ఒక్క ప్రపంచదేశాధినేత మాకు ఫోన్‌చేయలేదన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తనతో మాట్లాడారన్న ప్రచారంలో ఇసుమంతయినా వాస్తవం లేదని మోడీ స్పష్టంచేసారు. అమెరికానుంచి ఉపాధ్యక్షుడు జెడివాన్స్ ఫోన్‌చేసి పాక్ భారీ దాడులు సిద్ధంచేస్తోందని అలర్ట్ ఇచ్చారని, భారీ మూల్యం చెల్లించుకుంటుందని చెప్పానని, పాక్‌కు ఎలాంటి నిధులు సాయం చేయవద్దని, ఉగ్రస్థావరాలు ధ్వంసంచేసేంతవరకూ నిధులు నిలిపివేయాలని కూడా కోరామన్నారు.

## సి.నారాయణరెడ్డి జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై29:** తెలంగాణ సాహిత్యానికి వన్నె తెచ్చిన మహాకవి,సారస్వత శిఖరం,జ్ఞానపీఠ పురస్కార గ్రహీత ఆచార్య సి.నారాయణరెడ్డి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. గేయ రచయితగా, నవలాకారుడిగా, పద్యకవిగా సాహిత్య రంగంలోనే కాకుండా తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా,రాజ్యసభ సభ్యుడిగా వారు అనేక సామాజిక సేవలు అందించారని గుర్తు చేశారు.

## ఇక గురుకులాల్లో నాణ్యమైన భోజనం

>> సంఘాలుగా గుర్తిస్తారు. మహిళా సమాఖ్యలు టెండర్లలో పాల్గొంటే వారికి ఈఎండి నుంచి మినహాయింపు ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు వివిధ సొసైటీలకు వేరువేరుగా టెండర్ల ప్రక్రియ నిర్వహించేవారు. దీనివల్ల వేరు వేరు హాస్టల్లకు వేరు వేరు ధరలు వేస్తూ క్వాలిటీ విషయంలో, క్వాంటిటీ విషయంలో ఇబ్బందులు వస్తుండేవి. గతంలో నాణ్యత పాటించకుండా ఎవరు తక్కువ ధరకు టెండర్ వేస్తే వారికే టెండర్ వచ్చేది. ఈ విధానం వల్ల విద్యార్థులకు సరైన ఆహారం అందించడం సాధ్యమయ్యేది కాదు. కానీ ఇప్పుడు అలా కాకుండా ఇకపై సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో నిర్దిష్టమైన ధరలను నిర్ణయించి ఆ ధరకు మాత్రమే టెండర్లను స్వీకరిసానతరు. దరఖాస్తు చేసుకున్న వారిలో డిప్ వేసి లాటరీ ద్వారా ఎంపిక చేస్తారు. ఈ విధానం ద్వారా కామన్ డైట్‌ను సమర్థవంతంగా, పకడ్బందీగా అమలు చేసేందుకు వీలుపడుతుంది. ఆహార వస్తువులతోపాటు యూనిఫామ్స్, విద్యార్థులకు అవసరమయ్యే బెడ్స్ ఇతర వస్తువులను కూడా ఇదే విధానంలో కొనుగోలు చేయనున్నారు. విద్యా సంవత్సరానికి ముందే యూనిఫామ్స్‌తోపాటు విద్యార్థులకు కావలసిన వివిధ రకాల వస్తువులు ముందుగానే అందించేందుకుగాను ఒక పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లడానికి ప్రణాళికను సిద్ధం చేశారు. టెండర్ల మార్గదర్శకాల్లో భాగంగా.. డైట్ ప్రొవిజన్స్‌ను జిల్లా స్థాయిలో ప్రొక్యూర్ మెంట్ చేసుకునేందుకు జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో డిస్ట్రిక్ట్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ(డిపిసి) ద్వారా టెండర్ ప్రక్రియను నిర్వహించనున్నారు. కూరగాయలు, పండ్లు కొనుగోలు కోసం మండల స్థాయిలోనూ అలాగే చికెన్, మటన్ కొనుగోలు కోసం మండల స్థాయిలో ఒక యూనిట్‌గా ఎంపిక చేసుకుని టెండర్ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుంది. ఈ నెల 31న టెండర్లకి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. ఆగస్టు 14 వరకు టెండర్లకు సంబంధించిన దరఖాస్తులను సేకరించనున్నారు. ఆగస్టు 18 నుంచి 22 వరకు టెండర్‌దారుల దరఖాస్తులను పరిశీలించనున్నారు. ఆగస్టు 23న టెండర్లలో అర్హులైన వారి పేర్లను ప్రకటిస్తారు. ఆగస్టు 28న వర్క్ ఆర్డర్లను జారీ చేస్తారు. కేటరింగ్ కాంట్రాక్ట్ సెప్టెంబర్ 1 నుంచి అమలులోకి రానున్నట్టు ప్రకటించారు. గురుకులాల్లో కామన్ ప్రొక్యూర్‌మెంట్‌తో పాటు ఎస్‌సి గురుకుల సొసైటీకి సంబంధించిన అడ్మిషన్లపై సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి డాక్టర్ వీఎస్ అలగు వర్షిణి మంగళవారం తమ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్‌లో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నాయని.. 5 నుండి 9వ తరగతి వరకు సీట్లు భర్తీ అయినట్టు తెలిపారు. మెరిట్‌లిస్ట్ ఆధారంగానే సీట్లను భర్తీ చేశామన్నారు. గురుకులాల్లోసీట్లు ఇప్పిస్తామనే దళారులను నమ్మి మోసపోవద్దని తల్లిదండ్రులు, విద్యార్థులకువిజ్ఞప్తి చేశారు. 31న జూనియర్ కాలేజీల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయడానికి స్పాట్ అడ్మిషన్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఖాళీల వివరాలను నేడు(జులై30న) వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. బోర్డు సభ్యులకు 2 శాతం సీట్ల భర్తీకి అవకాశం ఉంటుందని.. వాటిని ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న పిల్లలను చదివించడానికి ఉపయోగిస్తామని సెక్రటరీ స్పష్టం చేశారు.



మంగళవారం శ్రీశైలం ప్రాజెక్టు 7 గేట్లు తెరిచిన దృశ్యం

## కాలుష్యాన్ని తరిమేస్తాం..

>> ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా.. సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలని సీఎం సూచించారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు. మార్గదర్శకాల రూపకల్పనలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాతబస్తీలో మెట్రో పనుల పరిస్థితిపైనా సీఎం ఆరా తీశారు. అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించబోమని హెచ్చరించారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు.మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సీఎం సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని అధికారులకు తెలిపారు. నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా సీఎం సమీక్షించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని సీఎం ఆదేశించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలని... పార్క్, మీరాలం ట్యాంక్ తోపాటు నగరాన్ని వీక్షించేలా హోటల్ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి (హెచ్ఎండీఏ ఏరియా) కార్యదర్శులు ఇలంబర్తి, టి.కె.శ్రీదేవి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ కే.శశాంక, వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, ఎంఆర్‌డీసీఎల్ ఎండీ ఇ.వి. నరసింహారెడ్డి, జేఎండీ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## అంతా మోసమే!

>> ఇచ్చినట్లు అనుమానాలు వ్యక్తమవుతోంది. ఇందుకోసం అనేక రాష్ట్రాల్లో దళారులను ఏర్పాటు చేసుకొని నవజాత శిశువుల విక్రయాలను కొనసాగిస్తోందని సమాచారం. కస్టడీలోకి తీసుకొని విచారిస్తే 30 ఏళ్లుగా డా.నమ్రత కొనసాగించిన అక్రమాల బాగోతాలు బయటకొస్తాయని భావిస్తున్న పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు నిందితులు కూడా బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది.

**ముమ్మరంగా కొనసాగుతున్న విచారణ..**

పోలీసుల తనిఖీల సమయంలో స్వాధీనం చేసుకున్న వివరాల ఆధారంగా విచారణ వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 30 వరకు దంపతుల సరోగసీ ప్రక్రియ కొనసాగుతున్నట్లు గుర్తించిన పోలీసులు వారిని రహస్యంగా విచారణ చేస్తున్నట్లు సమాచారం. దీంతో పాటు ఇప్పటివరకు డా.నమ్రతను ఆశ్రయించి సంతానం పొందిన దంపతులను విచారించి డాక్టర్ అరాచకాలను వెలుగులోకి తెచ్చేందుకు పోలీసులు కృషి చేస్తున్నారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ను ఆశ్రయించి మోసపోయిన దంపతులు పోలీసులను ఆశ్రయించి, తమకు జరిగిన నష్టంపై వివరిస్తున్నట్లు తెలుస్తోంది. 2021లోనే కిలాడీ డాక్టర్ నమ్రతపైనా నమోదైన కేసుల ఆధారంగా ఆసుపత్రిని సీజ్ చేశారు అధికారులు. కానీ, ఎవరి అండతో గత 4 ఏళ్లుగా ఆసుపత్రిని నడిపిస్తుంది.. ఆమెకు సహాయ సహకారాలు అందిస్తున్నది ఎవరు? అనే కోణాల్లోనూ పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం. కాగా సికింద్రాబాద్‌లోని ఇండియన్ స్పెర్మ్‌టెక్‌లో మంగళవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. క్లూస్ టీమ్ సాయంతో గోపాలపురం పోలీసులు ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. దాతల నుంచి సేకరించిన వీర్యకణాలకు సంబంధించిన మూడు డబ్బాలు, ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఇండియన్ స్పెర్మ్‌టెక్ నిర్వాహకుడిగా ఉన్న పంకజ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇటీవల యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాలు బయటపడిన నేపథ్యంలో దానితో సంబంధమున్న ఇండియన్ స్పెర్మ్‌టెక్‌లో రోజువారీ కూలీలు, యాచకులు, యువకులు, పాదచారులకు డబ్బుల ఆశ చూపి వీర్యకణాల కోసం రూ. 2 వేల నుంచి రూ. 5 వేల వరకు, అండాల కోసం యువతులకు రూ. 30 వేల నుంచి రూ.50 వేలు ఇస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు.

## చైర్మన్, కుమారుని అరెస్టు

>> ముంచి 140 కోట్ల రూపాయలకు పైగా ముంచింది. మొదట చిన్నపాటి సొసైటీగా ప్రారంభమైన ఈ కం పెనీ కొందరు నిరుద్యోగులను నియమిం చుకుని తెలుగు రాష్ట్రాలలోని రైతుల నుంచి డిపాజిట్లు వసూలు చేసింది. అనంతరం తమ కంపెనీ జాతీ య బ్యాంకుగా మారుతుందని తమ వద్ద ఏజెంట్లుగా వున్న వారు బ్యాంకు ఉద్యోగులుగా మారతారని నమ్మించి వందల సంఖ్యలో ఏజెంట్లుగా ని యమించుకుని వారి విద్యార్హత సర్టిఫికెట్లను తీసుకుని, ప్రతీనెల ఇన్ని కోట్ల రూపాయల డిపాజిట్లు వసూలు చేయాలని టార్గెట్ పెట్టింది. టార్గెట్ పూర్తి చేసిన వారికే జీతాలు ఇచ్చి మిగతా వారికి చెల్లించకుండా ఇబ్బందులు పెట్టేడి. ఇదే సమయంలో రైతులు, ఆయా ప్రాంతాలలోని ప్రజల ను ంచి వసూలు చేసిన కోట్లాది రూపాయల డిపాజిట్లకు వడ్డీలు చెల్లించక పోవడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై నల్లకుంట, కాచిగూడ, గాంభారావుపేట, రామాయపేట, దుబ్బాక, వేములవా డ, అచ్చంపేట్, ఆత్మకూర్ పోలీసు స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఈ కేసు విచారణను సిఐడికి బదలాయించారు. సిఐడి విచారణ మొదలయ్యాక పలువురు అరెస్టు కాగా తాజాగా కంపెనీ చైర్మన్‌గా వున్న రామదాసప్ప నాయుడు అతని కుమారుడు కంపెనీ సహ యజమానిగా వునన సాయి కిరణ్‌ను సిఐడి అధికారులు మంగళవారం అరెస్టు చేశారు. కాగా ఈ తరహా కంపెనీల పట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలని సిఐడి చీఫ్ చారు సిన్హా కోరారు.

## ఫేజ్-2లో 83,521 మందికి సీట్లు

>> సీట్లు ఖాళీగా ఉన్నాయి. సీట్ల కేటాయింపులో ఒక గవర్నమెంట్ కాలేజీలో 198 సీట్లు ఉండగా.. 41 సీట్లను(20.7శాతం) కేటాయించారు. 20 యూనివర్సిటీ కాలేజీల్లో 6198 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 4942 సీట్లను(84.30శాతం) కేటాయించారు. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1386 సీట్లు ఉంటే వాటిలో 1380 సీట్లను(99.5 శాతం) కేటాయించారు. 155 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 83,713 సీట్లు అందుబాటులో ఉండగా అందులో 77,158 సీట్లను(92.1 శాతం) కేటాయించారు. మొత్తం 178 కాలేజీల్లో 91,495 సీట్లు అందుబాటులో ఉంటే ..వాటిలో 83,521 సీట్లను (91.2 శాతం) కేటాయించారు. మరో 7974 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 6,377 మందికి సీట్లు కేటాయించ లేదని అధికారులు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో 6445 మందికి సీట్లను కేటాయించారు. 77 కాలేజీల్లో 100 శాతం సీట్లను కేటాయించారు. వాటిలో 5 యూనివర్సిటీ కాలేజీలు ఉండగా.. 72 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. జూన్ 28 నుంచే ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమైన విషయం తెలిసిందే. సీటు పొందిన విద్యార్థులు ఆగస్టు 1లోగా ట్యూషన్ ఫీజు చెల్లించి ఆగస్టు 2 లోగా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# హక్కుల ఉల్లంఘనలపై ఎన్‌హెచ్ఆర్‌సి దర్యాప్తు వేగవంతం

## జాతీయ స్థాయిలో 34 వేల కేసులు

## తెలంగాణలో 780 కేసులు నమోదు

## కమిషన్ చైర్మన్ జస్టిస్ రామసుబ్రమణియన్

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** వివిధ రకాల మానవహక్కుల ఉల్లంఘన కేసులు జాతీయ స్థాయిలో ఏటా పెరుగుతున్నాయి. ప్రస్తుతం 34,685 కేసులు పెండింగ్‌లో ఉండగా.. తెలంగాణలో 780 కేసులు నమోదైనట్లు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సి) చైర్మన్ జస్టిస్ వి.రామసుబ్రమణియన్ అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసిహెచ్ఆర్‌డి)లో రెండు రోజుల పాటు 'ఫిర్యాదులు-కేసుల పరిశీలన'పై జరిగిన బహిరంగ విచారణ, శిబిరంలో పలు కీలకాంశాలపై మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ స్థాయిలో మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా దర్యాప్తు చేపడుతున్నట్లు వి.రామ సుబ్రమణియన్ తెలిపారు. అదేవిధంగా 2021లో 17కేసులు దర్యాప్తు చేయగా 2022 ఏడాది వచ్చే సరికి 60కి చేరిందన్నారు. ఇక రెండేళ్ల క్రితం107, గతేడాది 105 ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది ఇప్పటికే యాభై కేసులు దర్యాప్తు చేశాం. ఇక్కడ ఏర్పాటైన బహిరంగ విచారణలో రెండు డివిజన్ బెంచీలు, కమిషన్‌ల విచారణలో 87కేసులు పరిష్కరించినట్లు వివరించారు. ఇందులో కస్టోడియల్ డెత్ కేసులో పరిహారాలపై కమిషన్ ఆదేశాలు జారీ చేయంగా అధికంగా చెల్లింపులు జరిగాయని, అయితే పెండింగ్‌లో ఉన్నవి నాలుగు వారాల గడువు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇక తెలంగాణలో 780కేసుల్లో నాలుగు పోలీస్ కస్టోడియల్ డెత్‌లు, జ్యుడిషియల్ మరణాలు 30 ఉన్నాయని వి.రామ సుబ్రమణియన్ వెల్లడించారు.

**బలహీనవర్గాల అభివృద్ధిపై చర్చ..**

మహిళా,శిశు సంక్షేమంతో పాటు విద్య మౌలిక వసతులు, వికలాంగుల మద్దతు అంశాలపై కమిషన్, ఆయా విభాగాధిపతులు, రాష్ట్ర అధికారులతో కీలకంగా చర్చించారు. పలు విషయాలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నివేదిక సమర్పించాలని నిర్ణయించింది. బలహీన వర్గాల హక్కులు జీవన నాణ్యతను మెరుగుపరచడానికి మార్గాలపై వ్రాతపూర్వక సిఫార్సులను సమర్పించమని మానవ హక్కుల కార్యకర్తలు, పౌర సమాజ సభ్యులకు సూచించారు. అదేవిధంగా వార్తాపత్రికలు మరియు సోషల్ మీడియాను నిశితంగా పర్యవేక్షి స్తామని, కస్టోడియల్, బహిరంగ కాలువల మరణాలతో పాటు విద్యాసంస్థలు, హాస్టళ్ల నిర్లక్ష్యానికి జరిగిన ఆత్మహత్యల వంటి సంఘటనలపై చర్యలు చేపడుతాం. ముఖ్యంగా ఇటీవల జరిగిన ఘటనలో 40 రోజుల పాటు తప్పుగా జైలు శిక్ష విధించబడిన బాలనేరస్థుడికి పరిహారం మంజూరు చేశామని, పాఠశాలల్లో సామూహిక ఆహార విషప్రయోగం కేసులు పరిశీలనలో ఉన్నాయి. కుల ఆధారిత వివక్ష, సామాజిక బహిష్కరణ, కస్టడీ మరియు పోలీసుల అత్యుత్సాహచర్యలతో పాటు జీవించే హక్కు, జీవనోపాధి ఉల్లంఘన అంశాలు ఉన్నాయని జస్టిస్ వి.రామసుబ్రమణియన్ వెల్లడించారు. కమిషన్ సభ్యులు జస్టిస్ బిద్యుత్ రంజన్ సారంగి, విజయభారతి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ శమీమ్ అక్తర్, జాతీయ కమిషన్‌సభ్యులు భరత్‌లాల్, మీనా, ఇంద్రజిత్, ఇలకియా కరుణాగరన్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తాతోపాటు జిల్లా కలెక్టర్లు, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




ఉన్నతాధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌హెచ్ఆర్‌సి చైర్మన్ జస్టిస్ రామసుబ్రమణియన్

## తెలంగాణ న్యాయమూర్తుల సంఘం అధ్యక్షుడిగా జి.రాజగోపాల్

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** తెలంగాణ న్యాయమూర్తుల సంఘం అధ్యక్షుడిగా రాజగోపాల్ ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి జి.రాజగోపాల్, ప్రధాన కార్యదర్శిగా కె. మురళీమోహన్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్. శశిధర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా..ఈ నెల 19న ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు తర్వాత ఫలితాలను ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా డి.దుర్గాప్రసాద్. జి.వేణు, పి.లక్ష్మీ శారద, సంయుక్త కార్యదర్శులుగా సి.హెచ్. సంపత్, పి. శ్రీదేవి, ఎం.రాజు, మహిళా ప్రతినిధిగా జె. మైత్రేయి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా గౌస్ పాషా, సాయి కిరణ్, శ్యామ్ ప్రసాద్, బి.కల్పన, వి.శివ నాయక్, జి.హిమబిందు,మహ్మద్ అసదుల్లాషరీప్,కె.గోపీకృష్ణ, జె.ఉపేందర్ రావు, ఎన్. ఆరుణ్కుమార్, కె.పూజ, ఖుష్బూ ఉపాధ్యాయ్ ఎన్నికయ్యారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad.**

**O.A. No. 248 of 2025**

AXIS Bank Limited ..Applicant
And
Karthik Enterprises ....Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

1. **Karthik Enterprises,** Rep By. Proprietor Mr. Ch. Srinivas, Plot No. 4, Shakthi Nagar, Karmanghat, Saroor Nagar, Rangareddy, Hyderabad, Telangana, India - 500035. Ph.No.: 9948910705. ....Defendants

Please take the summons in the above **O.A.No.248 of 2025** filed by the Applicant for Recovery of money of **Rs. 34,77,499/** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA TELUGU NEWSPAPER"**, Daily Newspaper Hyderabad District Edition newspaper and posted the matter to.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application; iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **01-09-2025 at 10.30 a.m** at **Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad-500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this **Day 24th of July, 2025.**

(By order of the Court) Sd/- Asst. Registrar
Debts Recovery Tribunal-II, Hyderabad.


## హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి 14 మంది ప్రైవేటు గన్‌మెన్‌తో భద్రత పెంపు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూలై 29:** బీఆర్ఎస్ నాయకుడు, హుజూ రాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ ప్రైవేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసింది. ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికైనందున ప్రభుత్వం పరంగా ఆయనకు నలుగురు గన్‌మన్‌లు ఉన్నారు. తాజాగా బీఆర్ఎస్ ఆయనకు అదనంగా మరో 14 మంది ప్రైవేటు గన్‌మన్‌లను నియమించింది. ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్రవిమర్శలు చేశారు. ఆయన విమర్శలకు కాంగ్రెస్ నాయకులు సైతం ప్రతి విమర్శలు చేశారు. ముఖ్యమంత్రిపై ఇష్టాను సారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు, ప్రజలు ఉరి కించి కొడతారని కూడా కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యా నించారు. ఈ నేపథ్యంలో పాడి కౌశిక్ రెడ్డి పార్టీ తరఫున పెద్దఎత్తున సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవడం చర్చ నీయాంశంగా మారింది.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**టెండర్ ప్రకటన నం. SCR-BZA-SNT-E09-OT-25-26**
**తేది : 28.07.2025**

భారత రాష్ట్రపతి తరఫున ఈ క్రింది సంతకందారులు ఈ క్రింది పని నిమిత్తం 22.08.2025 తేదీన 15.30గం. వరకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.

టెండర్ ప్రకటన నం.: SCR-BZA-SNT-E09-OT-25-26 తేది: 28.07.2025. పనిపేరు: విజయవాడ డివిజన్, RPDC లిమిటెడ్ కొరకు SC రైల్వే BZA డివిజన్ యొక్క రైల్వే స్టేషన్ TETTU నుండి టేకింగ్-ఆఫ్ రామాయపట్నం వద్ద గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ కొరకు రైల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రతిపాదన: (TTU) టెట్టుతో సంబంధించిన S&T పనులు. సిగ్నల్ మరియు టెలికాం డిపార్ట్‌మెంట్. టెండర్ విలువ : రూ.6,27,81,626.46PS. బయానా : రూ. 4,63,900.00. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే లేదా బిడ్ సెక్యూరిటీ CTB : నిల్. పూర్తి చేయు కాలం : 365 రోజులు. ముగింపు యొక్క తేదీ మరియు సమయం: 22.08.2025, 15.30గం.

1. "www.ireps.gov.in" వద్ద వెబ్‌సైట్‌లో ప్రచురింపబడిన టెండర్ డాక్యుమెంట్స్‌లో టెండర్ నిబంధనలు/పని యొక్క పేరు పూర్తి వివరాలు/ పై పనుల అటువంటి స్వభావం, అర్హతా ప్రమాణం వగైరాలు/అటువంటి ఇతర వివరాలు అందుబాటులో ఉన్నాయి.
2. ఏ టెండర్‌కైనా ఏవైనా మార్పులు/సవరణ గమనికకు కాగోరు. టెండర్‌దారులు టెండర్ ముగింపు తేదీకి ముందు "www.ireps.gov.in" వెబ్‌సైట్ వీక్షించవలసినదిగా సూచించడమైనది.
3. SC రైల్వే విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ (సిగ్నల్ & టెలికాం) కార్యాలయంలో ఉన్న నోటీస్ బోర్డులో టెండర్ ప్రకటన కూడా ప్రదర్శించబడింది.
4. ఎటువంటి కారణం చెప్పనక్కర్లేకుండానే టెండర్ రద్దు చేసే హక్కు రైల్వేకు రిజర్వ్ అయిఉన్నది.

మా సైట్ "www.ireps.gov.in" వద్ద వీక్షించండి.

డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T) విజయవాడ.

PUB/0918

**ఇ- టెండర్ ప్రకటన నం. S&T/13/2025**
**తేది : 29.07.2025**

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ సిగ్నల్ మరియు టెలికమ్యూనికేషన్స్ ఇంజనీర్ (నిర్వహణ) దక్షిణ మధ్య రైల్వే గుంతకల్‌వారు 22.08.2025 యొక్క 15.00గం. వరకు ఈ క్రింది పని కొరకు ఇ-టెండర్‌లు (బహిరంగం) కోరుతున్నారు.

క్ర.సం.: 1. టెండర్ నం.: 01-SNT-13-2025. పని యొక్క వివరణ (సిగ్నల్ మరియు టెలికాం పని) : దక్షిణ మధ్య రైల్వే -గుంతకల్ డివిజన్ -EDD (కలుపుకొని) DHNE-BEY (కలుపుకొని) సెక్షన్ (మొత్తం - 8 స్టేషన్‌లు మరియు 4 LC లు)- RDSO/RDPM/FRS/2021 తేదీ: 06.05.2021 ప్రకారం రిమోట్ డయాగ్నోస్టిక్ మరియు ప్రిడిక్టివ్ మెయింటనెన్స్ సిస్టమ్ (RDPMS) యొక్క ఏర్పాటు మరియు LC Nos. 141, 149, 161, 162 బ్లాక్ మిడ్ సెక్షన్ LC గేట్స్: 5Rd స్టేషన్: పెండేకల్లు, మల్లియాల, మల్కాపురం 6-RRD స్టేషన్‌లు, 4 RD స్టేషన్: ఎద్దులదొడ్డి, రంగాపురం, బేతంచర్ల, బుగ్గానిపల్లి ఎస్సెట్స్ మెయింటనెన్స్ మరియు మేనేజిమెంట్‌కు ఎనలిటిక్స్ యొక్క ఏర్పాటు. పని యొక్క ప్రకటిత టెండర్ విలువ : రూ.7,11,97,538.70, బయానా : రూ.5,06,000.00. పూర్తి చేయు కాలం : 12 నెలలు.

క్ర.సం.: 2. టెండర్ నం.: 02-SNT-13-2025. పని యొక్క వివరణ (సిగ్నల్ మరియు టెలికాం పని) : గుంతకల్ డివిజన్‌లో ఆటో ఫ్యూజ్ ఫ్యాంజ్ ఓవర్ సిస్టమ్స్ మరియు డిజిటల్ ELDల యొక్క ఏర్పాటు కొరకు విశ్వసనీయ అభివృద్ధి పనులకు సంబంధించిన సిగ్నలింగ్ ఏర్పాట్లు. పని యొక్క ప్రకటిత టెండర్ విలువ : రూ.5,18,74,772.00. బయానా : రూ.4,09,400.00. పూర్తి చేయు కాలం : 12 నెలలు.

క్ర.సం.: 3. టెండర్ నం.: 03-SNT-13-2025. పని యొక్క వివరణ (సిగ్నల్ మరియు టెలికాం పని) : గుంతకల్ డివిజన్‌లో విశ్వసనీయ సిగ్నలింగ్ కొరకు సర్జ్ రక్షణ పద్ధతులు మరియు ఎర్తింగ్ పటిష్టపరచుట. పని యొక్క ప్రకటిత టెండర్ విలువ : రూ.5,96,44,981.00. బయానా : రూ.4,48,200.00. పూర్తి చేయు కాలం : 12 నెలలు.

టెండర్‌లు తెరచు తేదీ ఒకవేళ సెలవు తేదీగా ప్రకటింపబడినట్లయితే టెండర్‌లు మరొక రోజున తర్వాతి పని రోజున నిర్దేశిత వేళలో తెరువబడును. ఆఫర్ యొక్క చెల్లుబాటు తెరచు తేదీ నుండి 60 రోజులు ఉంటుంది. పై టెండర్‌కు సవరణ ఏవైనా అవసరమయితే ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. తదుపరి టెండర్ నిబంధనలు/వివరాలకు మరియు టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ www.ireps.gov.in వీక్షించండి.

A1132 సీనియర్ డివిజనల్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్.

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in చూడవచ్చును.


## ఆపరేషన్ల సమయంలో వాడే మత్తు ఇంజక్షన్లు బహిరంగ మార్కెట్‌లో విక్రయం

### నిర్మల్‌లో పోలీసులకు పట్టుబడిన నలుగురు నిందితులు

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** ఆపరేషన్ల సమయంలో వైద్యుల సూచనల మేరకు రోగులకు పరిమిత మోతాదులో ఇవ్వాల్సిన మైడాజోలం, అమ్నేషియా వంటి మత్తుఇంజక్షన్లు నిర్మల్ పట్టణంలో నలుగురు యువకులు డ్రగ్స్‌కు బానిసలుగా మారిన వారికి అమ్ముతున్న వైనం వెలుగు చూసింది. నిర్మల్ జిల్లాలో గంజాయి సహా పలు రకాల మాదకద్రవ్యాలకు అలవాటుపడ్డ వ్యక్తులు ఇప్పుడు కొత్తరకం మత్తులకు అలవాటుపడుతున్నారు. ఇందులో భాగంగా ఆపరేషన్ల సమయంలో రోగులకు పరిమిత మోతాదులో వచ్చే మైడాజోలం, అమ్నేషియా వంటి మత్తు ఇంజక్షన్లను ప్రైవేటు ఆసుపత్రులతోపాటు మెడికల్‌షాప్‌లలో పనిచేసే కొందరి దగ్గర తీసుకుం టుండడం పోలీసులకు షాక్‌కు గురిచేస్తోంది. మైడాజోలం, అమ్నేషియా వంటి మత్తు ఇంజక్షన్లు ఒక వయల్‌లో ఐదు మిల్లీ లీటర్ల వరకు వుంటుంది. దీనిని రోగుల దేహదారుడ్యాన్ని బట్టి ఆపరేషన్‌ను బట్టి వైద్యులు ఒక మిల్లీ లీటర్ నుంచి అంతకు పైగా ఇస్తుంటారు.

ఈ ఇంజక్షన్లను నలుగురు యువకులు ప్రైవేటు ఆసుపత్రుల, మెడికల్ షాపుల నుంచి వైద్యుల సిఫార్సు లేకుండానే అక్రమంగా సేకరించసాగారు. ఒక్కో వయాల్ నుంచి ఒక మిల్లీ లీటర్ చొప్పున ఐదు ఇంజక్షన్లుగా మార్చి డ్రగ్స్‌కు బానిసలుగా మారిన వారికి ఒక్కో ఇంజక్షన్‌ను ఐదు వందల రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. అవసరాన్నిబట్టి ఈ ఇంజక్షన్ ను డ్రగ్స్ బానిసలకు ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది వారి ఇళ్లు లేదా ప్రైవేటు స్థలాల్లో ఇస్తున్నారు. రెండున్నర నెలల క్రితం ఓ వ్యక్తి ఇలాంటి మ త్తు ఇంజక్షన్ అక్రమంగా విక్రయిస్తూ దొరికిపోగా తాజాగా నలుగురు యువకులు పట్టుబడ్డారు. పట్టుబడ్డ నలుగురు యువకులు ఏకంగా ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకుని ఈ గోల్‌మాల్ వ్యాపారం చేస్తున్నట్లు తేలింది. ఈ మత్తుఇంజక్షన్‌ను మెడికల్ షాప్‌లలో ఒక్కో వయల్‌ను రూ. 500లకు కొని డ్రగ్స్ బానిసలకు రూ. 2,500 నుంచి ఐదు వేల రూపాయలకు అమ్ముతున్నారు. కాగా మత్తుఇంజక్షన్లను అక్రమంగా అమ్ముతూ పట్టుబడిన నలుగురు యువకులను నిర్మల్ పోలీసులు విచారిస్తున్నారు. వీరు ఎంతకాలంగా ఈ వ్యాపారం చేస్తున్నారనే దానిపై ఆరా తీస్తున్నారు. వీరి వెనుక ఉన్నది ఎవరునే దానిపైనా ఆరా తీస్తున్నారు. ఇందులో ఏదైనా ఆసుపత్రి, మెడికల్ షాప్ పాత్ర ఉందా...? అనే దానిపైనా విచారిస్తున్నారు. ఈ ముఠా వలలో చిక్కుకున్న డ్రగ్స్ బానిసల వివరాలు సేకరిస్తున్నారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad.**

**O.A. No. 210 of 2025**

AXIS Bank Limited ..Applicant
And
CATALOG IT Solutions Private Limited ....Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

1. **Catalog IT Solutions Private Limited,** Rep by its Directors, R/o. 2nd Floor, Suit No. 216, Prajay Corporate House, Chikoti Gardens, Begumpet, Hyderabad - 500 016, Telangana, Email: accounts@catalogsolutions.in, Ph: 9703947949.
2. **Mrs. Sirimalla Swetha, D/o. Mr. Sudhakar Terala,** Age: 41 Years, Occ: Business, House No. 6-3-787, F.No. 702, Shali Estates Pvt. Ameerpet Hyderabad, Telangana-500016, Ph: 9703947949, 9494609696.
3. **Mr. Sirimalla Koruraiah S/o Mr. Nallaiah Sirimalla,** Age: 70 Years, Occ: Business, H.No. 2-27, Karimnagar Mandal, Cherala Buthkur Hyderabad, Telangana-505186, Ph. 9703947949. ....Defendant(s)

Please take the summons in the above **O.A.No.210 of 2025** filed by the Applicant for Recovery of money of **Rs. 29,66,022/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA TELUGU NEWSPAPER"**, Daily Newspaper Hyderabad District Edition newspaper and posted the matter to.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application; iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **29-08-2025 at 10.30 a.m** at **Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad-500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default the Application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this **Day 24th of July, 2025.**

(By order of the Court) Sd/- Asst. Registrar
Debts Recovery Tribunal-II, Hyderabad.


## ఉత్తమ్‌పై అలిగి వెళ్లిపోయి.. 2 ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకున్న మంత్రి కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై 29:** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటర్ రెడ్డి అలిగి వెళ్లిపోయారు. మంగళవారం నాడు నాగార్జున సాగర్ డ్యామ్ గేట్లు ఎత్తడానికి బేగంపేట నుంచి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్లగొండ ఇన్‌చార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హెలికాప్టర్‌లో బయల్దేరాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం మంత్రులు కోమటిరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాత్రం 10 గంటలు అయినా అక్కడకు చేరుకోలేదు. తమను ఉదయం 9 గంటలకే రమ్మని చెప్పి.. 10 గంటలు దాటినా ఉత్తమ్ కుమార్ రెడ్డి రాకపోవడంపై కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెంతసేపు ఆగాలి అంటూ అలిగి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత కొద్దిసేపటికి ఎయిర్‌పోర్టు చేరుకున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి.. అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి నాగార్జున సాగర్ బయల్దేరి వెళ్లారు. అక్కడ సాగర్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ క్రమంలోనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డ తన రెండు ఫోన్లను స్విచ్ఛాఫ్ చేసుకున్నట్లు సమాచారం.

# మన సైన్యం చేతుల్ని మోడీ సర్కారు కట్టేసింది!

## ఆపరేషన్ 30 నిమిషాలకే యుద్ధం ఆలోచన లేదని పాక్‌కు చెప్పింది

## లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, జూలై 29:** ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైన్యానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇవ్వ లేదని లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఉగ్రస్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకోవాలని వాయుసేనకు ఆదేశాలు ఇవ్వటంతో భారత యుద్ధవిమానాలు పాకిస్థాన్ సైన్యానికి లక్ష్యంగా మారాయని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన 30 నిమిషాలకే భారత్ డీజీఎంవో ద్వారా తాము ఉద్రిక్తతలు కోరుకోవడం లేదనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌కు తెలియజేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేసే ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని చెప్పడానికి ఇది నిదర్శనమని చెప్పారు. ప్రధాని మోదీ తన ఇమేజ్ కోసం, పబ్లిసిటీ కోసం సైనికులను వినియోగించుకుంటున్నారని రాహుల్ తీవ్ర ఆరోపణలు చేశారు. యుద్ధం విషయంలో డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం వహించకపోతే అదే విషయాన్ని ప్రధాని మోదీ సభకు వచ్చి చెప్పాలని సవాల్ విసిరారు. ప్రధానమంత్రి తన ప్రతిష్ఠను కాపాడుకోవడానికి సైన్యాన్ని వినియోగించుకోవడం ప్రమాదకరం. అది దేశానికి కూడా ప్రమాదకరం. సైన్యాన్ని దేశ ప్రయోజనాల కోసం మాత్రమే వినియోగించాలి. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి వారి సేవలను వినియోగించుకోవాలి. ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపానని డొనాల్డ్ ట్రంప్ 29 సార్లు చెప్పారు. ఒకవేళ ఆయన అబద్ధం చెప్పి ఉంటే అదే విషయాన్ని సభకు వచ్చి ప్రధానమంత్రిని చెప్పమనండి. ప్రధాని మోడీకి ఇందిరాగాంధీలా ధైర్యం ఉంటే సభకు వచ్చి డొనాల్డ్ ట్రంప్ అబద్ధాలు చెబుతున్నారని చెప్పమనండి. యుద్ధ విమానాలు కోల్పోలేదని చెప్పమనండి. ఇందిరాగాంధీలో 50 శాతం ధైర్యం ఉన్నా ఈ విషయాలన్నీ సభలో చెప్పమనండని రాహుల్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ 22 నిమిషాల్లో పూర్తయిందని రక్షణమంత్రి చెప్పారు. పాక్ సైనిక స్థావరాలపై దాడి చేయలేదని ప్రభుత్వమే చెప్పింది. పాక్ మిలటరీ స్థావరాలపై దాడి చేయలేదని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టివేశారు. అర్ధరాత్రి 1.35కు పాకిస్థాన్‌తో మాట్లాడామని రాజ్‌నాథ్ చెప్పారు. దాడి ప్రారంభించి కేవలం 30 నిమిషాల్లోనే పాకిస్థాన్‌కు భారత్ లొంగిపోయింది. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని పాక్‌తో చెప్పామని రాజ్‌నాథ్ చెప్పారు. అంటే పాకిస్థాన్‌తో పోరాడే ఆలోచన లేదని రాజ్‌నాథ్ చెప్పారు. అసలు పాకిస్థాన్‌తో యుద్ధం చేసే ఆలోచనే రాజ్‌నాథ్ చెప్పకనే చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించారు. ఎయిర్‌క్రాఫ్ట్‌లను నష్టపోయామని ఎయిర్‌ఫోర్స్ అధికారులు చెప్పారు. జెట్ విమానాల నష్టానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిచాలి. పాక్ సైనిక స్థావరాలపై దాడి చేయలేదని అనిల్ చౌహాన్ చెప్పారు. పాక్ కేవలం ఉగ్రస్థావరాలపైనే దాడి చేశామని రాజ్‌నాథ్ చెప్పారని రాహుల్ గాంధీ తెలిపారు.


**NOTICE**

MAHADHAN

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited, brings to you the following imported & Indigenous 100% Water Soluble Mixture of Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Sr. No. | Particulars / Grade | NPK 14:25:10 | NPKS 9:6:31:8 | NPK 24:24:0 | NPK 0:40:40 | NPK 12:30:20 |
|---|---|---|---|---|---|---|
| 1 | Moisture percent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 14 | 9 | 24 | 0 | 12 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 25 | 6 | 24 | 40 | 30 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 10 | 31 | 0 | 40 | 20 |
| 5 | Sulphur (as S) percent by weight, minimum | 0 | 8 | 0 | 0 | 0 |
| 6 | Total Chloride per cent by weight, maximum | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 7 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 8 | Sodium as NaCl per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 9 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 10 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 11 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

**Salient Features:**
1. 100% Water Soluble.
2. Improves quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

**Packing :** Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

**Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.**

*Manufactured / Imported & Marketed by -*
**MAHADHAN AGRITECH LIMITED**
**Registered Office :** Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036, Maharashtra.
**www.mahadhan.co.in**



## కెజిబివి విద్యార్థినులకు బూట్లు ఇవ్వనున్న సర్కార్

### త్వరలో స్పోర్ట్స్ ట్రాక్‌సూట్‌తోపాటు స్పోర్ట్స్‌షూస్ కూడా పంపిణీ

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాల యాల (కెజిబివి)ల్లో చదువుతున్న విద్యార్థినులకు ఈ ఏడాది నుంచి షూస్ (బూట్లు) ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే రాష్ట్రంలో ఉన్న 495 కెజిబివిల్లో చదువుతున్న విద్యార్థినులకు షూస్‌ను ఇవ్వనున్నారు. 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రస్తుతం రాష్ట్రంలో 1.43 లక్షల మంది విద్యార్థినులు ఉన్నారు. అయితే వారిలో 6 నుంచి 10వ తరగత వరకు ఉన్న వారికి షూస్ ఇవ్వాలని సర్కార్ నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో సుమారు 95 వేలమంది విద్యార్థినులకు షూస్‌ను త్వరలోనే పంపిణీ చేయనున్నారు. వారందరికీ ఇప్పటికే యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. ఇప్పుడు అదనంగా షూస్‌ను కూడా పంపిణీ చేయనున్నారు. త్వరలో కెజిబివిల్లో చదివే విద్యార్థి నులకు స్పోర్ట్స్ ట్రాక్‌సూట్‌తోపాటు షూస్‌ను కూడా ఇవ్వాలని పాఠశాల విద్య శాఖ నిర్ణయించినట్లు తెలిసింది.

## ఖర్గేకు క్షమాపణలు చెప్పిన కేంద్ర మంత్రి జెపి నడ్డా

**న్యూఢిల్లీ, జూలై 29:** ఆపరేషన్ సిందూర్‌పై రాజ్యసభలో జరిగిన చర్చాకార్యక్రమంలో రాజ్యసభ విపక్షనేత మల్లికార్జున్‌ఖర్గేపై సభా పక్ష నేత జెపినడ్డా చేసిన అభ్యంతరకరవ్యాఖ్యలకు క్షమా పణ చెప్పాలంటూ విపక్ష ఎంపి లందరూ సభలో తీవ్రనిరసన వ్యక్తం చేసి నినాదాలు చేయడంతో సభ దద్దరిల్లింది. చివరకు తన వ్యాఖ్యలను నడ్డా వెనక్కి తీసు కుని క్షమాపణలు చెప్పడంతో సభలో సద్దుమణిగింది. పహ ల్గాం దాడి ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ అద్యక్షుడు మల్లి కార్జున్‌ఖర్గే సుమారు గంటపాటు ప్రసంగించారు. ఈ క్రమంలోప్రధానిమోదీ పైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖర్గేప్రసంగం ముగిసిన తర్వాత స్పందించిన నడ్డా కాంగ్రెస్ అధ్యక్షుడు మానసిక సమతుల్యత కోల్పోతున్నారని తీవ్రస్థాయిలో వ్యాఖ్యలుచేసారు. మోడీపై ఖర్గేచేసిన వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలంటూ విపక్ష ఎంపిలు డిమాండ్‌చేసారు. ఎన్డీయే ప్రభుత్వంలో తాను గౌరవించే మంత్రుల్లో నడ్డాకూడా ఒకరని అయితే తనపై ఇలాంటి వ్యాఖ్యలుచేస్తారని భావించలేదన్నారు. వెంటనే కేంద్ర మంత్రి నడ్డా స్పందిస్తూ ఇప్పటికే తన మాటలు వెనక్కితీసుకుంటున్నానని, క్షమాపణ కూడా చెప్పానని అన్నారు. ప్రపంచ స్థాయిలో ఆదరణ ఉన్న ప్రధానిమోడీపై ఖర్గే అభ్యంతరకరంగా మాట్లాడారని, కాంగ్రెస్ అధ్యక్షుడికి సుదీర్ఘ అనుభవం ఉన్నప్పటికీ తనపరిధిని దాటిప్రధానిపై వ్యాఖ్యలుచేసారని నడ్డా ఆరోపించారు. వాటిని రికార్డులనుంచి తొలగించాల్సిన అవసరం ఉందని జెపి నడ్డా అన్నారు.




**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093

NIWAS HOUSING FINANCE

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

NHFPL ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసితగృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్/RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. అందువలన NHFPL సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణబకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణబకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇవ్వనైనది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు amp తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే NHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ ఆదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం/రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/ సహ రుణగ్రహీతలు/ హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్‌ప్రకారం మొత్తం |
|---|---|---|---|---|
| 1 | హైదరాబాద్ ఎల్‌బి నగర్ LNLBN0HL-09190011996 | 1. కొమరయ్య సి (ఋణగ్రహీత) 2. పోచమ్మ చింతం (సహ ఋణగ్రహీత) | 18-జూలై-2025 | రూ.1457836 /- (రూపాయలు పద్నాలుగు లక్షల యాభై ఏడు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు మాత్రమే) |
| | ఆస్తి కలిగి వున్నది : తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కుందికల్, ఉప్పుగూడ, అంబికానగర్ వద్ద వున్న 71.40 చ.మీ.కు సమానం లేదా 85.00 చ.గ. కలిత (గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగివున్న) మునిసిపల్ నం. 18-7-466/2/బి/86/6 కలిగివున్న ఆస్తి యొక్క మొత్తం ఆదంతా. ఈక్రింది సరిహద్దులతో : తూర్పు : రోడ్ 20-0 వెడల్పు, పడమర : ఇల్లు నం. 18-7-466/2/బి/86/92. ఉత్తరం : ఇ.నం. 18-7-466/2/బి/86/5. దక్షిణం : ఇల్లు నం. 18-7-466/2/బి/86/7. | | | |
| 2 | బోడుప్పల్ LNBODLAP-07240045819 | 1. గొండ్ల పార్వతమ్మ (ఋణగ్రహీత) 2. లింగం గొడండ్ల (సహ ఋణగ్రహీత) | 18-జూలై-2025 | రూ.776112 /- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై ఆరు వేల ఒక వంద పన్నెండు మాత్రమే) |
| | ఆస్తి కలిగి వున్నది : రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం రెవిన్యూ మండలం, నెర్రపల్లి గ్రామం వద్ద వున్న ఆస్తి నెర్రపల్లి గ్రామం యొక్క గ్రామ కంఠంలో 468చ.అ. ఆర్‌సిసి పై కప్పు దాని ప్లింత్ ఏరియా కలిగి 58.52 చ.మీ.కు సమానం లేదా 70చ.గ. కొలత ఇల్లు నం. 2-65 కలిగిన ఆస్తి యొక్క మొత్తం ఆదంతా. సరిహద్దులు ఈ క్రింది విధంగా : తూర్పు : గొర్ల్లన్న శేఖర్‌కు చెందిన ఇల్లు. పడమర : గొర్ల్లన్న ఆంజయ్యకు చెందిన ఇల్లు. ఉత్తరం : జీపి రోడ్, దక్షిణం : జీపి రోడ్ మరియు ఒడ్డ ఆశోక్ యొక్క బహిరంగ స్థలం. | | | |

ప్రదేశం : హైదరాబాద్, తెలంగాణ
తేదీ : 30.07.2025

సం/- అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

వార్త

నీ గురించి ప్రజలు ఏమనుకోవాలని కోరుకుంటారో అలా కావడానికి ప్రయత్నించడంలోనే జీవితానికి సార్థకత ఉంది.

-గౌతమ బుద్ధుడు

# మహిళల పథకంలో మగాళ్లెలా?

భారతదేశ చరిత్రలో ప్రభుత్వ పథకాలు ఎక్కడా లబ్ధిదారులకు సజావుగా అందిన దాఖలాలు లేవు. ప్రభుత్వ పథకాలన్నాక తప్పుదారి పట్టడాలు, లబ్ధిదారులకు సరిగా అందకపోవడాలు, వంటివన్నీ సర్వసాధారణమే. అయినా కొంతలో కొంత లబ్ధిదారులకు అందుతున్నాయని, ఉచిత నగదు బదలీలు సైతం జనానికి చేరుతున్నాయని సరిపెట్టుకోవడమే ప్రభుత్వానికి ఊరట కలిగిస్తుంది.ఆ సంతృప్తి మాత్రమే ఆయా ప్రభుత్వాలను బతికిస్తుంది. కానీ ఏకంగా మూలం నుంచే లబ్ధిదారుల కోత, అనర్హుల చేర్పు, మార్పులవంటి తమాషాలు జరిగి చివరికి ఆ పథకంలోని డొల్లతనం బయటపడేసరికి ఆ ప్రభుత్వాలే కించిత్తు విస్మయానికి గురవడం చూస్తుంటారు. ఇలాంటి వాటికి తాజాగా మహారాష్ట్రలో అమలవుతున్న 'లడ్కీ బహెన్ యోజన' పథకంలో కళ్లకు కట్టినట్లు కన్పిస్తున్నాయి. వీటన్నిటినీ సరిచేయకపోతే సామాన్య అతివలు బలైపోతారు. ప్రభుత్వం కల్పించే 'ఆసరా'కి దూరమవుతారు. దానాదీనా, 'మహాయుతి' ప్రభుత్వాన్ని అందలమెక్కించడానికి ఉపయోగపడిన ప్రాయోజిత ప్రతిష్ఠాత్మక పథకం. 'లడ్కీ బహెన్‌యోజన. అప్పట్లో ఇంతటి మంచి పథకం మళ్లీరాదనే అంచనాలతో ప్రభుత్వ నిజాయితీపై నమ్మకంతో ఆ ప్రభుత్వాన్ని మళ్లీ పట్టం కట్టారు. పాలకపెద్దలు అటునిటుగా మారినా 'కూటమి' తన లక్ష్యాన్ని చేరుకోగలిగింది. నిజానికి ఇరుగు పొరుగు రాష్ట్రాలు కూడా మహిళల కోసం వేర్వేరు పేర్లతో విశేషలబ్ధినందించే పథకాలను అందిస్తున్నాయి. అయినా ఎందుచేతనో 'లడ్కీ బెహన్' పథకానికి ఎనలేని ఆదరణ లభించింది. కాగా అక్రమ విధానాలతో ఆ పథకం ఎంత భ్రష్టుపట్టిందో తాజాగా బయటపడింది. అర్హులైన మహిళలకు నెలకు 1500 రూపాయలు అందించే పథకమిది. దీనికి 21 నుంచి 65 సంవత్సరాలున్న మహిళలను ఎంపిక చేసి వారికి మాత్రమే నగదు పథకంగా అందిస్తుండగా అందులో లెక్కకు మించి మగాళ్ల పేర్లు చోటు చేసుకున్నాయి. ఈపథకంలో 24.1 మిలియన్ల మంది మహిళలు అర్హులుగా చేసి ఇంతవరకు రూ. 21.44 కోట్ల మేరకు నగదును వారి ఖాతాల్లోకి బదలీ చేశారు. సాధారణంగా ఒకే ఇంట్లో ఇద్దరు మహిళలుంటే వారిద్దరికీ చెరో 15 వందల రూపాయలు ముట్టచెప్పారు. కాగా చాన్నాళ్లకు ప్రభుత్వానికి జ్ఞానోదమై ఆయా లబ్ధి దారుల చెకింగ్‌లో దాదాపు 14.298 మంది మగాళ్లు తప్పుడు గుర్తింపు ద్వారా నెలనెలా ఆర్థికసాయం పొందా రని తేలింది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఈ పథకం ప్రవేశపెట్టినా మగాళ్లు కూడా ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేయడం, ఆ వెంటనే అప్రూవ్ కావడం విశేషం. ఇలా ఎంతో ఆశ్చర్యంగా ఆన్‌లైన్‌లో మగాళ్లు ఆడవారి జాబితాలో ఏకంగా పదినెలలపాటు లబ్ధి పొందారు. ఎవరూ కిమ్మనలేదు. లక్ష్మీదేవి తలుపు తడితే ఆహ్వానిం చకుండా ఉండగలరా! అయితే వారి దరఖాస్తులు ఎలా అనుమతించబడినవో మిలియన్‌డాలర్ల ప్రశ్న. ఈ'మహా' మాయగాళ్లు 'ఫేక్‌ఐడీ'లు సృష్టించి ఈ పథకంలో చేరిపో యారు. ప్రతి దరఖాస్తులో జండర్, ఫొటో, పేరు ఉం టాయి. ఏదోఒక 'సెర్చ్'లో అలాంటి ఫేక్ అప్లికేషన్‌లను వడకట్టవచ్చు. కానీ 'మహా'లో ఏం జరిగిందో విశ్లేషించాలంటే ప్రత్యేక దర్యాప్తు అవసరమే. మహిళలుగా తమ పేర్లు నమోదు చేసుకొని లబ్ధిపొందిన మగాళ్లను 'ది ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్'వారు ఎలాగో పసికట్టారు. వారి గుట్టురట్టు చేశారు. ఇలాంటివి ఒక్కొక్కటిగా బయటపడి ఆ పథకంలోని డొల్లతనం బయటపడింది. పథకం మంచిదే. మహిళల ఆర్థిక స్వావ లంబన కల్పించే మార్గాల అన్వేషణ ఆహ్వానించదగినదే. ఈ నేపథ్యంలోనే మహిళలకు కొద్దో గొప్పో నగదు సహాయం అందించడమూ మంచి ఉద్దేశమే! కానీ ఈ పథకం కింద లబ్ధిపొందే వారిలో ఫోర్ వీలర్‌లు ఉన్నవారు 1.62లక్షల మంది మహిళలు కూడా ఉన్నారు. కేవలం పేదల కోసం నిర్దేశించబడిన ఈ పథకం కింద అధికా దాయాల వారి పేర్లుకూడా అర్హత పొందడం విస్మయం కలిగిస్తోంది. గరిష్ఠ వయోపరిమితిని 65 ఏళ్లని నిర్ణయించినా అంతకన్నా వయసున్న మహిళలు కూడా ఈ పథక లబ్ధిదారుల్లో కనపడతారు. వారి సంఖ్య 2.87 లక్షల మంది. సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్‌లో వడపోతలు సాధ్యమే. కానీ వాటన్నిటినీ దాటుకుని అనర్హులు ఎలా అర్హులయ్యారో తేల్చడం శ్రమతో కూడుకున్న పనే. ఇలా అనర్హుల జాబితాకు ఆర్థిక సహాయం పేరిట రూ. 431.7 కోట్ల నష్టం వాటిల్లుతోందని మహారాష్ట్ర ప్రభుత్వం లెక్క తేల్చింది. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు చేయనున్నట్లు ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రకటించారు. ఈ పథకమే లోపభూయిష్టమైనదని విపక్షాలు దుమ్మెత్తి పోస్తుండడం ఇప్పుడు ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ఇవన్నీ విపక్షాల అన్వేషణలో బయటపడినవి కాదు. ఆ రాష్ట్ర మహిళాశిశు అభివృద్ధి శాఖ (డబ్ల్యుసిడి) ఆడిట్‌లో వెల్లడైనందున పూర్తి సాక్ష్యాధారాలు నమోదైనవే కావడం వల్ల ప్రభుత్వ పెద్దలు నోరెత్తలేకపోతున్నారు. 'ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ'ను తప్పుదారి పట్టించడం సాధ్యమా? లేక ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే వ్యవహారంలో ఎవరి హస్తమైనా ఉందేమో చిత్తశుద్ధితో తెలుసుకోవాల్సి ఉంది. భారీ సంఖ్యలో పలు రకాలుగా పలు వ్యూహాలతో అనర్హుల జాబితా 'కొండ వీడు చాంతాడు' పెరిగిపోవడంతో ఇంతదాక ప్రభుత్వ ఖజానాకు భారం పడింది. అనర్హులకందిన ఆర్థిక లబ్ధి దుర్వినియోగమే కదా! అనర్హులకు తాత్కాలికంగా నిధుల జమ ఆపివేశారు. అక్రమ మార్గాల ద్వారా ఆర్థిక ప్రయోజనాలు పొందిన మోసపూరిత లబ్ధిదారులపై చర్యలు తీసుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

ప్రతి వాడు ఓర్పుతో ఉండలేడు. అలా ఉన్నవాడే తనను తాను జయించగలడు. ఓర్పు లేకపోవడం ఒకరకమైన దౌర్బల్యం. అది ప్రజాస్వామ్య ప్రగతికి అవరోధం.



మహాత్మా గాంధీ

జీవితంలో సంతృప్తిపడడం నేర్చుకున్న వ్యక్తి ఎప్పుడూ ఆనందంగానే ఉంటాడు. అది చేతకాని వ్యక్తి ఎప్పుడూ దుఃఖానికి గురవుతూనే ఉంటాడు.



జార్జ్ ఇలియట్

## ప్రజావాక్కు



### చర్చలా, కొట్లాటలా?

టి.వీలలో ప్రసారమయ్యే డిబేట్లలో అన్నిపార్టీల ప్రతినిధులు, రాజకీయవిశ్లేషకులు పాల్గొంటారు. యాంకర్లు అడిగే ప్రశ్నలకువారు సమాధానం చెప్పాలి.కానీ వారిలో క్రమశిక్షణ లోపిస్తోంది. ఒకరు మాట్లాడుతుంటే మరోకరు అనవసరంగా కలగజేసుకుని గట్టిగా మాట్లాడుతుంటారు. అప్పుడప్పుడు మూడో వ్యక్తి కూడా తన అభిప్రాయాన్ని వెలుబుచ్చుతుంటారు. ఒకరి తరువాత ఒకరు మాట్లాడాలని తాను వారికి మరల అవకాశమిస్తానని యాంకర్లు మర్యాదగా మందలిస్తున్నా వినిపించుకోరు. టి.వి.ల ముందు కూర్చుని వినేవారికి ఈ గోల భరించ లేనంతగా ఉన్నది.వినేవారి మనోభావాలు యిలా ఉన్నాయని యాంకర్లు ముందుగా ఈ లేఖను వారికి చదివి చెప్పి దారిలోకి తేవటానికి ప్రయత్నించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### హరిద్వార్ ఘటన బాధాకరం

ఉత్తరాఖండ్‌లోని పవిత్ర నగరం హరిద్వార్‌లోని మానసదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది మరణించడం బాధాకరం. అనేక మంది భక్తులు గాయపడడం అందరిని కలచి వేసింది. ప్రధాన ఆలయానికి వెళ్లే ఆలయ రహదారిపై మెట్లపై తొక్కిసలాట జరిగిందని తెలుస్తుంది. విద్యుత్ షాక్ పుకార్లు జనంలో భయాందోళనలకు కారణమయ్యాయని,తొక్కిసలాటకు దారితీసిందని అంటున్నారు. తొక్కిసలాట జరగడానికి ముందే మాన్సాదేవి ఆలయం వద్ద భారీ జనసమూహం గుమిగూడిందని అంటున్నారు. మరో మారు ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### వ్యవసాయమే ప్రాణాధారం

ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజనా వాటర్ షెడ్ కార్యక్రమం అనేది బహుళ ఉపయోగకరంగా రైతులకు ఉండనుంది. దీని ముఖ్య ఉద్దేశం నీటీని ఒడిసిపెట్టడమే. దాని ద్వారా దిగుబడిని పెంచడం అయితే నీటిని ఒడిసిపట్టడంతో పాటు రైతులకు ఉపయోగకరమైన పనిముట్లను దీని ద్వారా అందజేయనున్నారు.పైపులైన్‌లతో పాటు మందు పిచికారీ చేసే పంపులు వర్షాల నుండి కాపాడే టార్పాలిన్ కవర్ల వంటివి సబ్సిడీతో అందజేయాలి.

- భారత అవినాష్, జనగామ

### టిక్కెట్లపై రాయితీ పునరుద్ధరణ లేనట్లేనా?

2019వ సంవత్సరం వరకూ భారత రైల్వే శాఖ 60 సంవత్సరాలు నిండిన పురుషులకు 40శాతం, 58 సంవత్సరాలు నిండిన మహిళలకు 50శాతం రాయితీ టికెట్లపై అందించేది. అయితే 2020 సంవత్సరంలో కరోనా మహమ్మారి కారణంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రయోజనాలను తాత్కాలికంగా నిలిపివేసి ఇంతవరకూ ఆప్రయోజనాలను పునరుద్ధరించలేదు. అప్పట్లో ప్రజలు కరోనా పరిస్థితిని అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అంగీకరించారు.ఇప్పుడు కరోనా మహమ్మారి పూర్తిగా తగ్గినాకూడా రాయితీలను పునరుద్ధరించకుండా ఈ ప్రయోజనాలకు శాశ్వతంగా స్వస్తి పలికేలా కనపడుతుంది. ప్రయాణికుల్లో చాలా మందివృద్ధులు,మధ్యతరగతి ఉద్యోగులు, తక్కువ వేతనదారుల వంటి సామాన్యులే ఎక్కువ. కేంద్రం ఇప్పటికే వందేభారత్, బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు ఖర్చు చేస్తోంది. 2023- 24 రైల్వే బడ్జెట్లో రూ. 2.4 లక్షల కోట్ల మూలధన వ్యయం కేటాయించారు. అంతటి భారీ బడ్జెట్ ఉన్నప్పుడు, వృద్ధులకు ఇచ్చే రాయితీలను కొనసాగించలేకపోవడం కేవలం నిధుల సమస్య కాదనిపిస్తుంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి టికెట్ రాయితీలను పునరుద్ధరించాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### శుభ్ర పరుస్తూ ఉండాలి

ప్రజలు సంచరించే ప్రదేశాలను ప్రభుత్వ మున్సిపాలిటీ శాఖలు శుభ్ర పరుస్తూ ఉండాలి. ముఖ్యంగా పాఠశాలలు, దావాఖానాలు, బస్, రైల్వే స్టేషన్‌లు, రైతు మార్కెట్లు , సినిమా హాళ్ళు, హోటళ్ళు,దేవాలయాలు,సందర్శనా ప్రదేశాలు,ప్రభుత్వ కార్యాలయాలు, పారిశ్రామిక కర్మాగారాలు, గిడ్డంగులు తదితర ప్రజలు సంచరించే ప్రదేశాలను శుభ్ర పరిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.అప్పుడే స్వచ్ఛ భారత్ సాధ్యమవుతుంది.

-డి చాంద్ బాషా, కర్నూలు

### ఉపాధ్యాయులను నియమించాలి

జూనియర్ కళాశాల, హై స్కూల్ ఒకే చోట ఉన్న ప్రాంతంలో గురుకులాల్లో లెక్చరర్ కు కళాశాల స్థాయిలో మాత్రమే టీచింగ్ చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. లెక్చరర్‌కు చిన్నచిన్న క్లాస్ బోధించడానికి పంపవద్దు. ఉన్నతస్థాయి విద్యార్థులకు బోధించడానికి పంపించాలి. కనుక లెక్చరర్స్‌ను ఇంటర్ చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి విజ్ఞానం అభివృద్ధికి మాత్రమే వినియోగించాలి.

-రాపాక రవీందర్, జనగాం

# విద్యార్థుల మానసిక ఆరోగ్యం పెంచలేమా?

**ఉపాధ్యాయులు, వార్డెన్లు మొదలైనవారు విద్యార్థులలో మానసిక క్షోభను గుర్తించి, సరిగ్గా స్పందించడానికి ఇది కీలకం. తల్లిదండ్రులు, సంరక్షకులను నిరంతరం అవగాహనా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. విద్యార్థులపై అనవసరమైన విద్యాఒత్తిడిని తగ్గించి ఇంట్లో సహాయక వాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ సెషన్ల లక్ష్యం. లైంగిక వేధింపులు, ర్యాగింగ్ కులం, వర్గం, లింగం, లైంగిక ధోరణి, వైకల్యం, మతం లేదా జాతి ఆధారిత బెదిరింపులకు సంబంధించిన సంఘటనలను పరిష్కరించడానికి, గోప్యమైన అందుబాటులో ఉండే సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులు లేదా విజిల్ బ్లోయర్‌లపై ప్రతీకార చర్యలకు 'జీరోటాలరెన్స్ విధానం' ఉండాలి. ఇటువంటి కేసులలో మానసిక ఆరోగ్య నిపుణులకు తక్షణ రెఫరల్ తప్పనిసరి. ఫిర్యాదులపై సకాలంలో లేదా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ప్రత్యేకించి అటు వంటి నిర్లక్ష్యం విద్యార్థి ఆత్మహత్యకు లేదా స్వీయహానికీ దారితీస్తే, అది 'సంస్థాగత దోషం'గా పరిగణించబడుతుంది.**

డి జె మోహన రావు

కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లలో మార్కుల కోసం, ర్యాంకుల కోసం జరిగే తీవ్రమైన పోటీలో ఎంతోమంది యువత తమ చిరునవ్వులు పోగొట్టుకుంటున్నారు. వారి మనసులలో పేరుకుపోయిన ఒత్తిడి, బయటకు చెప్పుకోలేని బాధ, చివరికి ప్రాణాలు తీసుకోవడానికి దారితీస్తోంది. ఈ భయంకరమైన పరిస్థితిని గుర్తించిన సుప్రీంకోర్టు 25జూలై 2025 న కీలకమైన తీర్పు ఇచ్చింది. 'నేర్చుకోవడంలో ఆనందం పోయి, ర్యాంకులు, ఫలితాలు, నిరంతర పోటీ ఆందోళనగా మారిపోయింది' అని న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై మద్దతు ఇవ్వడానికి, ఆత్మహత్యలను నివారించడానికి దేశంలో సమగ్రమైన, అమలు చేయదగిన చట్టపరమైన నియంత్రణలు లేవని కోర్టు లోతుగా విశ్లేషించింది. విద్యార్థుల ఆత్మహత్యలను ఆపడానికి 15 ముఖ్యమైన సూత్రాలతో కూడిన ఒక ప్రణాళికను ప్రకటించింది. విద్య అంటే కేవలం చదువు మాత్రమే కాదు, పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని ఈ తీర్పు తేటతెల్లం చేసింది. జాతీయ నేర గణాంక సంస్థ 2022 నాటి 'యాక్సిడెంటల్ డెత్స్ అండ్ సూసైడ్స్ ఇన్ ఇండియా' నివేదిక మన దేశంలో ఆత్మహత్య చేసుకున్న వారిలో 7.6 మంది విద్యార్థులే అని పేర్కొంది. 2022లో సుమారు 13,044 మంది విద్యార్థులు తమ ప్రాణాలు తీసుకున్నారు. వీరిలో 2,248 మంది కేవలం పరీక్షలలో ఫెయిల్ అవడం వల్లే చనిపోయారని స్పష్టం చేసింది. 2001లో 5,425 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా 2022 నాటికి ఈ సంఖ్య 13,044కి చేరింది. నియంత్రణ లేని కోచింగ్ పరిశ్రమ ఎలా యువత జీవితాలను ప్రమాదంలో పడేస్తుందో విశ్లేషిస్తుంది. ఈ తీర్పునకు తక్షణ కారణం, సుక్దేబ్ సాహా అనే ఒక తండ్రి తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై చేసిన పోరాటం. విశాఖపట్నంలోని ఒక కోచింగ్ సెంటర్‌లో నీట్ కోసం చదువుతున్న అతని 17ఏళ్ల కుమార్తె 2023 జూలై 14న హాస్టల్ పైకప్పు నుండి పడిపోయి అనుమానాస్పదంగా మరణించింది. ఈ సంఘటనపై పోలీసులు సరిగా విచారించడం లేదని కోచింగ్ సెంటర్ యాజమాన్యం నిజాలను దాచిపెడుతోందని ఆరోపిస్తూ సాహా హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ న్యాయం జరగకపోవడంతో చివరికి సుప్రీంకోర్టుకు వచ్చారు. ఈ కేసును విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్‌మెహతా ధర్మాసనం, ఆ ఒక్క సంఘటనను కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా అది దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సంక్షోభానికి, విద్యావ్యవస్థలోని 'వ్యవస్థాగత లోపం'కు నిదర్శనంగా విశ్లేషించింది. పోలీసు దర్యాప్తులో 'లోతైన లోపాలు' ఉన్నాయని, 'కీలక ఆధారాలను దాచిపెట్టే అవకాశం' ఉందని గమనించి సీబీఐ విచారణకు ఆదేశించడం ద్వారా వ్యవస్థల మధ్య జవాబుదారీతనం లేకపోవడంపైనా కోర్టు పరోక్షంగా దృష్టి సారించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21,జీవించేహక్కు పరిధిలో మానసిక ఆరోగ్యం ఒక అంతర్భాగమని కోర్టు స్పష్టంచేసింది. ఈ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అందుకే ఈ ఆదేశాలను జారీచేయాల్సి వచ్చిందని పేర్కొంది. విద్యార్థుల సమస్యలు విద్యా సంస్థలు పట్టించుకోకపోయినా, ఆ నిర్లక్ష్యం ఆత్మహత్యకు దారితీస్తే, ఆ సంస్థలే బాధ్యత



వహించాలని సుప్రీంకోర్టు గట్టిగా హెచ్చరించింది. ఈ తీర్పు విద్యార్థుల మానసిక ఆరోగ్యం శ్రేయస్సును కాపాడటానికి ఒక బహుళరంగ విధానాన్ని ప్రతిబింబిస్తుంది.ప్రతి సూత్రం ఒక నిర్దిష్ట సమస్యను పరిష్కరించడానికి రూపొందించబడింది. అన్ని విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు ఒకే రకమైన మానసిక ఆరోగ్య విధానాన్ని పాటించాలి.ఇది దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్యానికి ఒక ప్రామాణిక విధానాన్ని ఏర్పాటు చేయాలి. 100 మందికి పైగా విద్యార్థులున్న ప్రతి విద్యా సంస్థలో కనీసం ఒక అర్హత కలిగిన కౌన్సెలర్, సైకాలజిస్ట్‌ను తప్పనిసరిగా నియమించాలి. చిన్న సంస్థలు తగినంత మంది కౌన్సెలర్‌లు ఉండేలా చూసుకోవాలి. పరీక్షా సమయాల్లో విద్యార్థి బృందాలకు మెంటార్‌లను కేటాయించాలి. మానసిక ఆరోగ్య సేవలు, స్థానిక ఆసుపత్రులు, ఆత్మహత్య నివారణ హెల్ప్‌లైన్‌లకు తక్షణ రెఫరల్ కోసం అన్ని విద్యా సంస్థలు ప్రోటోకాల్‌లను ఏర్పాటు చేయాలి. ఇది అత్యవసర పరిస్థితుల్లో త్వరగా చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది. టెలిమానస్, ఆత్మహత్యల నివారణ హెల్ప్‌లైన్ నంబర్‌లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్‌లలో పెద్ద అక్షరాలతో ప్రముఖంగా ప్రదర్శించాలి. బోధన, బోధనేతర సిబ్బంది అందరూ కనీసం సంవత్సరానికి రెండుసార్లు ధృవీకరించబడిన మానసిక ఆరోగ్య నిపుణులచే శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక ప్రథమ చికిత్స, ఆత్మహత్య సంకేతాలను గుర్తించడం, స్వీయహానిని ఎదుర్కోవడం, రెఫరల్ విధానాలు ఉండాలి. ఉపాధ్యాయులు, వార్డెన్లు మొదలైనవారు విద్యార్థులలో మానసిక క్షోభను గుర్తించి, సరిగ్గా స్పందించడానికి ఇది కీలకం. తల్లిదండ్రులు, సంరక్షకులను నిరంతరం అవగాహనా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. విద్యార్థులపై అనవసరమైన విద్యాఒత్తిడిని తగ్గించి ఇంట్లో సహాయక వాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ సెషన్ల లక్ష్యం. లైంగిక వేధింపులు, ర్యాగింగ్‌కులం, వర్గం, లింగం, లైంగిక ధోరణి, వైకల్యం, మతం లేదా జాతి ఆధారిత బెదిరింపులకు సంబంధించిన సంఘటనలను పరిష్కరించడానికి, గోప్యమైన అందుబాటులో ఉండే సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులు లేదా విజిల్‌బ్లోయర్ లపై ప్రతీకార చర్యలకు 'జీరోటాలరెన్స్ విధానం' ఉండాలి. ఇటువంటి కేసులలో మానసిక ఆరోగ్యనిపుణులకు తక్షణ రెఫరల్ తప్పనిసరి. ఫిర్యాదులపై సకాలంలో లేదా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ప్రత్యేకించి అటువంటి నిర్లక్ష్యం విద్యార్థి ఆత్మహత్యకు లేదా స్వీయహానికీ దారితీస్తే, అది 'సంస్థాగత దోషం'గా పరిగణించబడుతుంది. ఇది నిర్వాహకులను నియంత్రణను చట్టపరమైన పరిణామాలకు బాధ్యులను చేస్తుంది. అన్ని హాస్టళ్లు ట్యాంపర్‌ప్రూఫ్ సీలింగ్ ఫ్యాన్‌లు, భద్రతా పరికరాలను అమర్చాలి. అలాగే ఆత్మ హత్యాయత్నాలను నిరోధించడానికి పైకప్పులు, బాల్కనీలు ఇతర ప్రమాదకర ప్రాంతాలకు ప్రవేశాన్ని నియంత్రించాలి. విద్యాసంస్థలలో మానసిక ఆరోగ్యం, శ్రేయస్సు పద్ధతులపై వార్షిక బాహ్యానిపుణులతో నిర్వహించాలి. ఆత్మహత్యాయత్నాన్నిజిల్లా అధికారులకు అధికారికంగానివేదించాలి. సంస్థలు అంతర్గత విచారణలు నిర్వహించి,నివారణ చర్యలను నమోదుచేయాలి. ఇది పారదర్శకతను పెంచుతుంది. బాధ్యతను నిర్ధారిస్తుంది.విద్యార్థుల ఆత్మహత్యలు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన డేటాను సేకరించడానికి, విశ్లేషించడానికి ఒక జాతీయ డేటాబేస్‌ను ఏర్పాటు చేయాలని పరోక్షంగా ఈ తీర్పు సూచిస్తుంది.చివరగా అన్నిరాష్ట్రాలు, కేంద్ర పాలితప్రాంతాలు రెండు నెలల్లోగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల నమోదు, నియంత్రణ, పర్యవేక్షణకు నిబంధనలను నోటిఫై చేయాలి. ఈ నిబంధనలు విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్య రక్షణలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది కోచింగ్ సెంటర్ల అదుపులేని వృద్ధిని,వాటిలో నెలకొన్న ఒత్తిడిని పరిష్కరించడానికి ఒక కీలకమైన చట్టపరమైన చర్య.ఈ మార్గదర్శకాల విజయం వాటిని ఎంత పకడ్బందీగా అమలుచేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది.కేవలం మార్కుల వెనుక పరిగెత్తేధోరణిని వదిలిపెట్టి, మానసిక స్థితిస్థాపకతనుప్రోత్సహించే విద్యవైపు మళ్లినప్పుడే సాధ్యమవుతుంది. •

# ఇజ్రాయెల్‌ను ఒంటరి చేయడమే ఏకైక మార్గం!


మహమ్మద్ ఆరిఫ్

గాజాలో ఇజ్రాయెల్ సామూహిక నరమేధానికి పాల్పడుతున్నది. ఒక జాతి మొత్తాన్ని సంహరించేలా.. చిన్నారులు, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా రోజుకు వందలాది మందిని హత్య చేస్తున్నది. మానవతాసహాయం, ఆహారం, వైద్య కోసం ఎదురుచూస్తున్న వారిపై సైతం బుల్లెట్లు, బాంబుల వర్షం కురిపిస్తున్నది. దీంతో 2023 అక్టోబర్ నుంచి సుమారు 6080 వేల మందివరకు మరణించారని గాజా ఆరోగ్యమంత్రిత్వ శాఖ, నేచర్ నివేదికల ద్వారా స్పష్టమవుతున్నది. ఇందులో సుమారు 18 వేల మంది చిన్నారులు ఉండగా, 15 వేల కంటే ఎక్కువ మంది మహిళలున్నారు. రెండు వేల మంది వరకు వృద్ధులు ఉన్నట్టు అంచనా. గాజాలో మరణించిన వారిలో 59.1 శాతం మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఉన్నారని లాన్సెట్ ఒక నివేదికలో స్పష్టం చేసింది. ఇజ్రాయెల్ విధించిన బ్లాకేడ్ వల్ల ఆహారం, నీరు, ఇంధనం, వైద్య సామాగ్రి వంటి ప్రాథమిక అవసరాలు కూడా గాజాకు అందడం లేదు. దీని వల్ల ఆకలి చావులు, వ్యాధులు విస్తరిస్తున్నాయి. ఇప్పటికే వందలాది మంది ఆకలితో మరణించినట్టు పలు రిపోర్టుల ద్వారా తెలుస్తున్నది. ఇందులోనూ 80శాతం మంది చిన్నారులు ఉండడం మనసులను కలచివేస్తున్నది. గత కొన్ని రోజుల్లో ఆహార సహాయ కేంద్రాల వద్ద ఇజ్రాయెల్ సైనికులు జరిపిన కాల్పుల్లో 875 సాధారణ మంది పౌరులు మరణించారని ఐక్యరాజ్య సమితి నివేదించింది. అంతేకాకుండా సుమారు 19 లక్షల మంది నిర్వాసితులుగా మారారు. ఈ నేపథ్యంలో యుద్ధాన్ని వెంటనే ఆపాలని, మానవతా సహాయానికి అనుమతించాలని ఇజ్రాయెల్ పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఇటీవల 28 దేశాలు నిర్ణయించాయి. ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇందులో ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం తదితర దేశాలు ఉన్నాయి. కాగా, వీరి డిమాండ్‌ను ఇజ్రాయెల్ తిరస్కరించింది. దీన్ని బట్టి చూస్తే ఈ 28 దేశాలు ప్రకటనలకే పరిమితమైతే ఎలాంటి లాభం ఉండదని స్పష్టమవుతున్నది. ఇజ్రాయెల్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశాన్ని ఒంటరిచేసేలా కఠిన ఆంక్షలు విధించాల్సిన అవసరమున్నది. గాజాలో యుద్ధ విరామం, మానవతా సహాయం అందేలా ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెచ్చేలా ఇప్పటికే పలు దేశాలు మెల్లమెల్లగా చర్యలు మొదలుపెట్టాయి. ఇజ్రాయెల్ చర్యల కారణంగా వాణిజ్య ఒప్పందాన్ని సమీక్షించాల్సిన అవసరముందని ఈయూ విదేశాంగ విధాన ప్రధాని కాజా కల్లాస్ ప్రకటించారు. యూకే ఇప్పటికే ఇజ్రా యెల్‌తో వాణిజ్య చర్చలను నిలిపివేసింది. ఇజ్రాయెల్‌కు ఆయుధ బదలీలు ఆపాలని యూఎన్ నిపుణులు సైతం హెచ్చరించారు. యూకే, మరి కొన్ని దేశాలు ఆయుధ లైసెన్సులను కొంతవరకు నిలిపివేశాయి. బెలిజ్ ఇజ్రాయెల్‌తో దౌత్యసంబంధాలను నిలిపివేసింది. ఐర్లాండ్, నార్వే, స్లోవేనియా,స్పెయిన్ 2024లో పాలస్తీనాను దేశంగా గుర్తించాయి. యూఎన్ జనరల్ అసెంబ్లీలో పాలస్తీనాను ఒక దేశంగా గుర్తిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రోన్ కూడా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గాజాలో యుద్ధాన్ని ఆపడానికి, మానవతా సంక్షోభాన్ని నివారించడానికి ఇది చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు.అంటే ఫ్రాన్స్ జీ7దేశాల్లో పాలస్తీనాను దేశంగా గుర్తించే మొట్టమొదటి రాజ్యంగా నిలవనుంది. గాజాలో జెనోసైడ్‌ను నిరోధించేలా చర్యలు తీసుకోవాలని ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ ఇప్పటికే ఇజ్రాయెల్‌ను ఆదేశించింది.ఇజ్రాయెల్‌పై కఠినఆంక్షలు విధించడం ద్వారానే ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావచ్చు. ముందుగా ఆయుధాల ఎగుమతులపై పూర్తి నిషేధం విధించాలి. ప్రపంచ దేశాలు గాజా పునర్నిర్మాణానికి నిధులను కేటాయించడం ద్వారాదీర్ఘకాలిక సహాయాన్ని అందించవచ్చు. ఇది విద్య,ఆరోగ్యం, జీవనోపాధికి దోహదపడుతుంది. మరోవైపు అన్ని దేశాల ప్రజలు సైతం ఇజ్రాయెల్‌పై ఒత్తిడిపెంచే చర్యలకు సిద్ధం కావాల్సిన అవసరమున్నది. ఇది ఆయా దేశాలుతీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేయగలవు. గాజాలో నిరాయుధులు, చిన్నారులపై జరుగుతున్న దాడులు, ఆకలి చావులు, మానవతా సంక్షోభాన్ని నివారించడానికి ఈ దేశాలు ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించే ధైర్యం చేయాలి. అప్పుడే గాజా ప్రజలకు న్యాయం సాధ్యమవుతుంది. •

# మనుషుల అక్రమ రవాణా అభివృద్ధికి ముప్పు

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచం నిత్య నూతన ప్రగతిని సాధిస్తున్నా, మానవతను మింగేసే చీకటి కార్యకలాపాలు ఇప్పటికీ సాగుతూనే ఉన్నాయి. వాటిలో అత్యంత భయంకరమైనదిగా గుర్తించదగ్గది మానవుల అక్రమ రవాణా. ఇది కేవలం నేరం మాత్రమే కాదు, మానవ హక్కులపై క్రూరమైన దాడి. ఆధునిక సమాజంలోనూ మనిషిని వస్తువుల్లా కొనుగోలు చేసి, అమ్మేసే తీరును తలచుకుంటే గుండె వేదనతో నిండిపోతుంది. దీనిని అరికట్టే సంకల్పానికి అంకితమైన రోజు - జూలై 30. ప్రపంచ వ్యక్తుల అక్రమ రవాణా నిరోధక దినోత్సవం. ఈ దినోత్సవం 2013లో ఐక్యరాజ్య సమితి ద్వారా అధికారికంగా స్థాపించబడింది. దీని ప్రధాన ఉద్దేశం మానవ రవాణాకు గురైన బాధితుల పట్ల మానవీయ దృక్కోణాన్ని పెంపొందించడం. ఈ నేరాన్ని అరికట్టడంలో అంతర్జాతీయ సమన్వయాన్ని బలోపేతం చేయడం. ప్రతి ఏడాది ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజిక కార్యకర్తలు కలిసి నేరానికి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తారు. మానవ అక్రమ రవాణా అనేది ఆధునిక బానిసత్వపు రూపం. ఇది బలహీనతను ఆయుధంగా మలిచే నేరం. ఆదరణ కరువైన, నిస్సహాయ మహిళలు, బాలికలు, వలస కార్మికులు, శరణార్థులు వంటి వర్గాలు ప్రధానంగా ఈ రకమైన దురాచారానికి గురవుతుంటారు. ఉద్యోగం, వివాహం, సినిమా అవకాశాలు, చదువు వంటి మాయ వాగ్దానాలతో వారినిమోసం చేసి, బలవంతపు శ్రమకు లేదా లైంగిక దోపిడీకి గురి చేస్తారు. యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 25 మిలియన్ల మంది ఈ నేరానికి గురవుతున్నారు. వారిలో సగానికి పైగా మహిళలు, బాలికలే. ఈ నేరంలో ఉపయోగించే పద్ధతులు అత్యంత కటువైనవి. మొదట మోసపూరితంగా ఉద్యోగం లేదా అవకాశంతో ఆకర్షించడం, తర్వాత వారిని బలవంతంగా తరలించడం, చివరకు వారి గమ్యం వారికి తెలియకుండానే వారిని గృహ దాస్యానికి లేదా వేశ్యావృత్తికి, ఎన్నో రకాల శారీరక, మానసిక దోపిడికి గురిచేయడం జరుగుతుంది. ఇది కేవలం దేశాల మధ్య జరగడం కాదు ఒకే రాష్ట్రం, నగరం, గ్రామంలో కూడా జరుగుతూనే ఉంది. నేరస్తులు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని, వారు సమాజంలో తమ ప్రాణాలను కాపాడుకునేందుకు ప్రయత్నించే దాకా వారి జీవితాలను నాశనం చేస్తారు. భారత దేశంలో కూడా మానవ అక్రమ రవాణా ఒక తీవ్రమైన సమస్య. ముఖ్యంగా తూర్పు,ఉత్తర భారతంలో వలస జీవనానికి వెళ్ళే బాలికలు, మహిళలు మాయ మాటలకు లోనై బానిసత్వ జీవితానికి బలవుతున్నారు. శిశు కార్మికులుగా, గృహోద్యోగులుగా, వేశ్యావృత్తిలో, మసాజ్ సెంటర్లలో వారి జీవితాలు శ్రమదమాదులను ఎదుర్కొంటున్నాయి. టెక్నాలజీ అభివృద్ధితో ఈ నేరానికి కొత్త మార్గాలు ఏర్పడ్డాయి. సోషల్ మీడియా, డేటింగ్ యాప్స్, ఫేక్‌వెబ్ సైట్ల ద్వారా నేరస్తులు యువతను వలలోవేసి, వారి స్వేచ్ఛ



ను హరిస్తున్నారు. ప్రభుత్వాలు కొన్ని చట్టాలను తీసుకొచ్చినా, అమలులో సమర్థత లోపిస్తుంది.భారత దేశంలో2013 నాటి ఐపీసీ సెక్షన్ 370 ప్రకారం మానవ రవాణాపై తీవ్ర శిక్షలు ఉన్నా, నేరస్థులపై కేసులు నమోదు కావడం, విచారణ జరగడం, తీర్పు రావడం అన్నీ సమర్థవంతంగా జరగడం లేదు. 2018లో ప్రవేశపెట్టిన 'ట్రాఫికింగ్ ఆఫ్‌పర్సన్స్ బిల్లు' ఇంకా పూర్తిస్థాయిలో అమలులోకి రాలేదు. న్యాయ వ్యవస్థలో పటిష్టత లేకపోవడం, బాధితుల పట్ల మానవీయత లేకపోవడం, సమర్థవంతమైన పునరావాస చర్యలలోపం ఇవన్నీ ఈ సమస్యను పెంచుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ వ్యక్తుల అక్రమ రవాణా దినోత్సవం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటుంది. ఇది ఒక అవగాహన కార్యక్రమం మాత్రమే కాదు ఓ సంఘటన, ఓ శంకుస్థాపన. బాధితుల పట్ల మానవీయతను పెంపొందించడానికి, సమాజాన్ని చైతన్య పరచడానికి ఇది ఒక అవకాశంగా మారుతుంది. బాధితుల గుర్తింపు, పునరావాసం, శిక్షణ, ఉపాధి కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, చట్ట అమలు దారులు సమష్టిగా కృషి చేయాలి.ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని గుర్తించాల్సిన సమయం ఇది.కుటుంబాల్లో పిల్లలతో బలమైన అనుబంధాన్ని నిర్మించడం, వారిలో భద్రతా భావం కల్పించడం, సోషల్ మీడియా వినియోగంపై జాగ్రత్తగా పర్యవేక్షించడం, సమాజంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వడం వంటి చర్యలు ప్రతి ఒక్కరూ చేపట్టాలి. బాధితులను చిన్నచూపు చూడకుండా, వారిని తిరిగి సామాజిక జీవనంలో నిలదొక్కుకునేలా చేయడం ఎంతో అవసరం. ఎన్.జి.ఓల భాగస్వామ్యంతో కౌన్సెలింగ్, విద్య,వృత్తి శిక్షణ, ఆశ్రయం వంటి సేవలను మరింత విస్తృతంగా అందించాలి. అంతర్జాతీయ స్థాయిలో సహకారం అవసరం. ఒక దేశంలో ప్రారంభమై, మరొక దేశంలో ముగిసే ఈ నేరాన్ని అరికట్టేందుకు దేశాల మధ్య సమాచారం, నిఘా, చట్టపరమైన సహకారం పెంచాల్సిన అవసరం ఉంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా డిజిటల్ ట్రాకింగ్, ఐడెంటిఫికేషన్ టూల్స్ ద్వారా బాధితులను గుర్తించడం, నేరగాళ్లను పట్టుకోవడం మరింత వేగవంతం చేయాలి. ఇది కేవలం ప్రభుత్వాల పని కాదు. మనలో ప్రతి ఒక్కరిలో మానవతా చైతన్యం కలిగితేనే అసలైన మార్పు వస్తుంది. మన చుట్టూ ఉన్న అన్యాయాలను నిశ్శబ్దంగా చూస్తూ ఉండకూడదు. బాధితుల పట్ల మన ఉదాసీనత కూడా ఓ నేరమే అవుతుంది. వాళ్లకి మద్దతు ఇవ్వడం,వారి గౌరవాన్ని పునరుద్ధరించడం మన మానవతా ధర్మం. ఈ దినోత్సవం సందేశం చాలా స్పష్టంగా ఉంది - మనిషి వస్తువు కాదు. అతడి, ఆమె స్వేచ్ఛను కొనలేరు, గౌరవాన్ని అమ్మలేరు. ఆధునిక ప్రపంచం అర్థవంతం కావా లంటే అందులో మానవత్వం ఉండాలి. మానవ అక్రమ రవాణా లాంటి దుర్మార్గాలు ఉండే వరకూ, మన సమాజం అభివృద్ధి చెందిందని చెప్పలేం. మానవ హక్కుల రక్షణకే గాక, మానవ విలువలు నిలబెట్టడానికి ఈ దినోత్సవం ఓ శక్తివంతమైన అవకాశంగా నిలుస్తుంది. ఈ పోరాటం మనం దరిది. ఇది బాధితుల కోసం మాత్రమే కాదు, మానవత్వం కోసం సాగుతున్న యుద్ధం. నిశ్శబ్దంగా బాధపడుతున్న వాళ్ల గళానికి ప్రతిధ్వనిగా మారండి. చీకటిలో చిక్కుకున్న మనుషుల కోసం ఒక వెలుగు రేఖవండి. ఎందుకంటే మనిషి బానిస కాదు. •

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పాక్‌ను వెనకేసుకొస్తే మీకేమొస్తుంది?




## విపక్షాలకు చురకలు వేసిన అమిత్‌షా

**న్యూఢిల్లీ,జూలై 29:** పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్చి చంపారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో వెల్లడించారు. ఇది అత్యంత దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్ సభలో చేపట్టిన చర్చలో హోంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదేపదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపిలకు అమిత్ షా చురకలంటించారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌నుఉద్దేశించి.. 'ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు' అంటూ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్‌ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్‌తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్‌ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్‌లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్‌ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హోంమంత్రి నిలదీశారు. పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్నికలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.

**అమిత్‌షా ప్రసంగానికి ప్రధానిమోడీ కితాబు!**

ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో చేసిన ప్రసంగంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహదేవ్, ఆపరేషన్ సిందూర్‌కీలకపాత్ర పోషించాయని ప్రధాని అన్నారు.

ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్ గురించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారని ప్రధాని మోడీ చెప్పారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారని ట్వీట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడంవల్ల ఆ అవకాశం చేజారిపోయిందని అమిత్ షా విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తుచేశారు. తూర్పు పాకిస్థాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పిఒకెను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి లో భారత్ శాశ్వత సభ్యత్వాన్ని పొందలేకపోవడానికి కూడా నెహ్రూనే కారణమని అమిత్ షా ఆరోపించారు. నెహ్రూ నిర్ణయాలవల్లే మనకు ఇంకా భద్రతా మండలిలో శాశ్వత స్థానం దక్కలేదని చెప్పారు. యూఎన్ఎస్‌సిలో శాశ్వత సభ్యత్వం కోసం మోడీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని, మోడీ ప్రభుత్వమని అమిత్ షా వ్యాఖ్యానించారు



# బీహార్ 'సర్'లో తప్పులుంటే జోక్యం తప్పదు..

## ఇసిని హెచ్చరించిన సుప్రీం కోర్టు

**పాట్నా, జూలై 29:** కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో బీహార్ ఓటర్ల జాబితాను సవరిస్తోంది. అయితే ఈ సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, ఓటు నిలుపుకోవడం కోసం, కొత్తగా ఓటు హక్కు కోసం పౌరులు చూపించాల్సిన డాక్యుమెంట్ల జాబితాలో ఆధార్‌కార్డు, ఓటర్ ఐడి కార్డులను చేర్చలేదని పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నదని, ఇసి చట్టప్రకారం పనిచేస్తుందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది.

అయితే ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్తఓటర్లను జాబితాలో చేర్చ డమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదని వ్యాఖ్యానించింది. భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే మాత్రం తాము జోక్యం చేసుకుంటామని స్పష్టం చేసింది. బీహార్ ఓటర్ల జాబితా సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై వచ్చే నెల 12, 13 తేదీల్లో విచారిసామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల జాబితాను ప్రచురించనుందని, పాత జాబితాలోఉన్న అనేకమందిఓటర్లను ఈ జాబితా నుంచి తొలగించారని, దాంతో వారంతా తమ ఓటు హక్కును కోల్పోనున్నారని పిటిషనర్లు సుప్రీంకోర్టుకు తెలిపారు.

దానిపై కోర్టు స్పందిస్తూ.. సవరించిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులను గుర్తిస్తే ఆధారాలతోసహా తమ దృష్టికి తీసుకురావాలని పిటిషనర్లకు సూచించింది. మీరు భయపడుతున్నట్లుగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరిగితే వెంటనే తాము జోక్యం చేసుకుంటామని హామీ ఇచ్చింది. జాబితాలో అవకతవకలు ఉంటే ఆగస్టు 8లోగా పిటిషనర్లు తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ధర్మాసనం సూచించింది. అదేవిధంగా వెరిఫికేషన్ డాక్యుమెంట్ల లిస్టులో ఆధార్‌కార్డు, ఓటర్ఐడికి చోటు కల్పించాలని ఇసిని ఆదేశించింది.



## స్ట్రెచర్‌పై రక్తమోడుతున్న రోగి గాఢనిద్రలో డాక్టర్

**మీరట్,జూలై 29:** ఉత్తరప్రదేశ్ మీరఠ్‌లో విషాదఘటన చోటు చేసుకుంది. ఓ వైద్యుడి నిరక్ష్యానికి నిండు ప్రాణం బలైపోయింది. సమయానికి వైద్యం అందకపోవడంతో తీవ్ర రక్తస్రావంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సునీల్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని కుటుంబ సభ్యులు లాలా లజపతిరాయ్ మెమోరియల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, ఆ సమయంలో విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్ వైద్యం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. ఎసి వేసుకొని నిద్రపోయాడు. బాధితులు ఎంత వేడుకున్నా నిద్రలేవలేదు. దీంతో రాత్రంతా సునీల్ ఎమర్జెన్సీ వార్డులోని స్ట్రెచర్‌పైనే రక్తస్రావంతో అల్లాడిపోయాడు. చివరికి ప్రాణాలు కోల్పోయాడు. వైద్యుడు ఎసి ముందు టేబుల్ మీద కాలు పెట్టుకుని నిద్రిస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అతడి సమీపంలోనే సునీల్ స్ట్రెచర్‌పై నొప్పిని తట్టుకోలేక అల్లాడుతూ కనిపించాడు. ఇవాళ ఉదయం 7 గంటల సమయంలో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఘటనపై లాలా లజపతిరాయ్ మెమోరియల్ మెడికల్ కాలేజీ ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆ జూనియర్ రెసిడెంట్ డాక్టర్ భూపేశ్ కుమార్ రాయ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

## గాల్లో ఇంజిన్ వైఫల్యంతో పైలట్ల మేడే కాల్..

### ఇంధనం ఖాళీచేసి సురక్షితంగా ల్యాండ్ అయిన విమానం

**డల్లాస్,జూలై 29:** యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్ గాల్లో ఉండగానే ఇంజిన్ విఫలం కావడంతో పైలట్ మేడే కాల్ ప్రకటించాడు. వాషింగ్టన్ డల్లాస్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరిన విమానం 5 వేల అడుగుల ఎత్తుకు చేరుకున్న తర్వాత ఎడమవైపు ఇంజిన్ విఫలమైంది. దీంతో వెంటనే అత్యవసర పరిస్థితిని ప్రకటించిన సిబ్బంది.. అది సురక్షితంగా వెనక్కి మళ్లించేందుకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఎటిసి)కి సమాచారం ఇచ్చారు. అనంతరం ఇంధనం ఖాళీ చేయడానికి దాదాపు 3 గంటల పాటు విమానం గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఇంధనం ఖాళీ అయిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ చేశారు. జులై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## 'ఉగ్రవాదుల అంతంతో మాకు కొంత న్యాయం జరిగింది'

**మంబయి,జూలై 29:** పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సంతోష్ జగ్దాలే భార్య ప్రగతి జగ్దాలే ముగ్గురుఉగ్రవాదుల హతంపై స్పందించారు. ఆ ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో తమకు కొంత న్యాయం జరిగిందని అన్నారు. భారత సైన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. గడిచిన మూడు నెలలుగా తాను ఎంతక్షోభను అనుభవిస్తున్నానో మాటల్లో చెప్పలేనని ఉబికివస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ గద్గదస్వరంతో చెప్పారు. నువ్వు పహల్గాంకు ఎందుకు వెళ్లావు? నువ్వు తప్పకుండ ఇంటికి తిరిగి రావాలి'అని తాను తరచూ ఆయన ఫొటోతో మాట్లాడుతున్నానని మీడియా ప్రతినిధులతో చెబుతూ ప్రగతి జగ్దాలే ఏడ్చారు.

# ఆకస్మికంగా కాల్పుల విరమణ దేనికి?

## లోక్‌సభలో సిందూర్‌పై చర్చలో ఎంపి అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ,జూలై 13:** విజయవంతంగా మిలటరీ ఆపరేషన్ నిర్వహించి అకస్మాత్తుగా కాల్పుల విరమణ జరపడం వెనుక లాజిక్ ఏమిటని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్రాన్ని నిలదీశారు. పాకిస్థాన్‌కు గట్టి సందేశం ఇచ్చే అవకాశాన్ని వదులుకున్నారని, వాళ్లకు ఒక గుణపాఠం చెప్పి ఉండాల్సిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్ సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేకచర్చలో అఖిలేష్ మాట్లాడారు. ముందుగా ఇండియన్ ఆర్మీకిధన్యవాదాలు తెలియజేస్తున్నా. ప్రపంచంలోనే మన ఆర్మీ ముందంజలో ఉంది. వారి ధైర్యసాహసాలకు అందరం గర్విస్తున్నాం. ఆర్మీ ఈ ఆపరేషన్ చేపట్టినప్పుడు పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడింది. దీనితో పాటు పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేసింది. ఛానెల్స్ చూస్తున్నప్పుడు కరాచీ మనది, లాహోర్ మనది, ఇప్పుడు పాక్ కూడా మనదే అనిపించింది. అలాంటి తరుణంలో ప్రభుత్వం ఎందుకు ఆపరేషన్‌ను వెనక్కి లాగిందనేది తెలుసుకోవాలనుకుంటున్నాం. కాల్పుల విరమణ ప్రకటనకు కారణం ఏమిటి, ప్రభుత్వమే ప్రకటన చేస్తుందని అంతా ఆశించాం. కానీ వాళ్లకున్న లోతైన మిత్రత్వం కారణంగా ప్రభుత్వం వాళ్ల మిత్రుడిని కాల్పుల విరమణ ప్రకటన చేయమని అడిగింది అని పరోక్షంగా తానే యుద్ధాన్ని ఆపానంటూ డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించుకోవడాన్ని ప్రస్తావించారు. నిర్లక్ష్యంకారణంగానే అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పహల్గాం ఉగ్రదాడి నిరూపిస్తోందని అఖిలేష్ విమర్శించారు. దేశాన్ని పాలించేందుకు ప్రజల భావోద్వేగాలను తమకు ప్రయోజనకారిగా ప్రభుత్వం మార్చుకుంటోందని ఆరోపించారు. ఆపరేషన్ మహదేవ్ టైమింగ్‌నుకూడా అఖిలేష్ ప్రశ్నించారు. ఉగ్రవాదులు హతమైనందుకు మాకు సంతోషమే. కానీ దీనిని ప్రతిచోటా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నది ఎవరు, సపోర్ట్ అవసరమైనప్పుడు అన్ని రాజకీయ పార్టీలు మీతో కలిసివచ్చాయి.

అదలా ఉంచితే, ఎన్‌కౌంటర్ నిన్ననే ఎందుకు జరిగింది, టెక్నాలజీ గురించి మీకు అంతగా తెలిసినప్పుడు పుల్వామాలో ఆర్డీఎక్స్‌ను తీసుకెళ్తున్న వాహనాన్ని ఇంతవరకూ ఎందుకు పట్టుకోలేదు ఇవాల్టికీ బిజెపి అనుకుంటే పుల్వామాకి ఏ మార్గం గుండా వాహనం వచ్చిందో తెలుసుకోగలదని అఖిలేష్ అన్నారు.

# చిదంబరంజీ.. పాక్‌ను ఎందుకు కాపాడాలనుకుంటున్నారు?

## లోక్‌సభలో అమిత్‌షా గుస్సా

**న్యూఢిల్లీ, జూలై 29:** పహల్గాం దాడిల్లో 26 మందిని బలిగొన్న ఉగ్రవాదులు స్వదేశీ వ్యక్తులంటూ కాంగ్రెస్ నేత పి.చిదంబరం చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా స్పందించారు. ఆయన పాకిస్థాన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ తమ వద్ద ఉన్నాయని షా స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చ కొనసాగుతోంది. ఈ చర్చ సందర్భంగా ఇవాళ అమిత్ షా మాట్లాడారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. పహల్గాం దాడికి ఆపరేషన్ మహదేవ్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్నట్లు ప్రకటించారు. ఈ ఆపరేషన్ ద్వారా పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సభలో ప్రకటించారు. ఇక ఈ సందర్భంగా దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ ఉన్నాయని వెల్లడించారు. 'చిదంబరం జీ నిన్న ఓ ప్రశ్న లేవనెత్తారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చారని రుజువు ఏమిటని? అడుగు తున్నారు. ఆయన ఎవరిని కాపాడాలనుకుంటున్నారు? పాకిస్థాన్‌ను సమర్థించడం ద్వారా ఆయనకు ఏం వస్తుంది? ఆపరేషన్ మహదేవ్‌లో హతమైన ముగ్గురు పాక్‌కు చెందిన ఉగ్రవాదులే. అందుకు సంబంధించిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయి.

వారి దగ్గర పాక్‌లో తయారైన చాక్లెట్లు దొరికాయి. ఆ ముగ్గురి ఉగ్రవాదుల ఓటర్ వివరాలూ ఉన్నాయి. చిదంబరం పాక్‌కు క్లీన్‌చిట్ ఎందుకుఇచ్చారు..? పాకిస్థాన్‌ను కాపాడేందుకు వారు చేస్తున్నకుట్రను 130 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు' అంటూ అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాక్ అణు బెదిరింపులకు భారత్ బెదరదు.. అదరదు!



## రాజ్యసభలో రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ,జూలై 29:** ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్దాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు.

ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగాఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయనచెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదోఒకరోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు. కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు.

పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మరో వైపు లోక్‌సభలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోడీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఉక్రెయిన్ జైలుపై రష్యా వైమానిక దాడులు

## 17 మంది మృతి.. 80 మందికి గాయాలు

**కీవ్, జూలై 29:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. తాజాగా సోమవారం అర్ధరాత్రి తమ దేశంలోని జైలుపై మాస్కో వైమానిక దాడులకు పాల్పడిందని ఉక్రెయిన్ అధికారులు ఆరోపించారు. ఈ దాడిలో 17 మంది ప్రాణాలు కోల్పోగా.. 80మందిగాయపడినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లోని ఆగ్నేయ జపోర్జియా ప్రాంతంలోని జైలుపై ఈ దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. బిలెన్‌కివ్స్కాలోని మరో కాలనీపై కూడా ఈదాడుల ప్రభావం కన్పించిందని పేర్కొన్నారు. ఈ ఘటనలో 17 మంది చనిపోగా.. 42 మంది ఖైదీలు తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. సిబ్బందిలో ఒకరితోపాటు మరికొందరు గాయపడ్డారని తెలిపారు. జైలు డైనింగ్ హాలుతో సహా పరిపాలనా, క్వారంటైన్ భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మరో మూడంతస్తుల భవనం పాక్షికంగా దెబ్బతిన్నదని, ప్రసూతి ఆస్పత్రి సహా పలు ఆస్పత్రుల్లోని వైద్య సౌకర్యాలు నాశనమయ్యాయని వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఖైదీలు ఎవరూ జైలు నుంచి తప్పించుకోలేదని స్పష్టం చేశారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు కీవ్ అధికారులు పేర్కొన్నారు. జైళ్ల వంటి పౌరుల మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమన్నారు. ఇక, రష్యా ప్రయోగించినవాటిల్లో 32 డ్రోన్లను అడ్డుకున్నామని ఆదేశ వైమానిక దళం తెలిపింది. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య సుదీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతోంది. ఇటీవల పరస్పరం డ్రోన్ల దాడులతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపి శాంతి నెల కొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

# కన్వరియాల బస్సు.. గ్యాస్ సిలిండర్ల ట్రక్కు ఢీ

## 18 మంది మృతి, మరికొందరికి తీవ్ర గాయాలు

**దేవఘర్,జూలై 29:** జార్ఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కన్వరియాలతో వెళ్తున్న బస్సు గ్యాస్ సిలిండర్ల వాహనాన్ని ఢీకొన్నది. మంగళవారం ఉదయం 4.30 నిమిషాలకు దేవఘర్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 18 మంది మృతిచెందారని బిజెపి ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు. దుమ్కా జోన్ ఐజీ శైలేంద్ర కుమార్ సిన్హా మాట్లాడుతూ.. 32 సీట్లు ఉన్న బస్సులో కన్వరియాలు వెళ్తున్నట్లు తెలిపారు. మోహన్‌పురా పోలీసుస్టేషన్ పరిధిలోని జామునియా అటవీ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ డిప్యూటీ ఎస్పీ లక్ష్మణ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదంలో కనీసం 9 మంది మృతిచెందారని, గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.తన లోక్‌సభ నియోజకవర్గం దేవఘర్‌లో శ్రావణమాసం సందర్భంగా కన్వర్ యాత్ చేస్తున్న 18 మంది భక్తులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినట్లు ఎంపీ దూబే తెలిపారు. గాయపడ్డవారిని తొలుత మోహన్‌పుర కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు, ఆ తర్వాత దేవఘర్ సదర్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో కనీసం 20 మంది యాత్రికులకు తీవ్ర గాయాలైనట్లు చెబుతున్నారు.

# సంక్షిప్తంగా..

## డాక్టర్‌నుంచి సైబర్ నేరగాళ్లు రూ.19 కోట్లు స్వాహా

**సూరత్, జూలై 29:** దేశంలోనే అత్యంత పెద్ద డిజిటల్ అరెస్టు పేరిట స్కాం జరిగింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌కు చెందిన ఓ డాక్టర్‌ను సైబర్ క్రిమినల్స్ మోసం చేశారు. ఆ డాక్టర్ వద్ద నుంచి సుమారు 19 కోట్లు కాజేశారు. మూడు నెలల వ్యవధిలో ఆ మొత్తాన్ని డిజిటల్ అరెస్టు రూపంలో దోచేశారు. అధికారులమని చెబుతూ కొందరు వ్యక్తులు ఫోన్‌లో బెదిరించి ఆ డబ్బును తమ అకౌంట్లలోకి మళ్లించుకున్నారు. ఈ కేసులో సూరత్‌కు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని అకౌంట్‌లో రూ.కోటి ఉన్నట్లు గుర్తించారు. అయితే సీనియర్ డాక్టర్‌ను 19 కోట్ల మేర మోసం చేసిన వ్యక్తులకు చెందిన నెట్వర్క్ గుట్టు విప్పేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తొలుత మార్చి 15వ తేదీన ఓ లేడీ డాక్టర్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్‌లో అభ్యంతరకరమైన కాంటెంట్ ఉన్నట్లు ఆమెను బెదిరించారు. ఫోన్‌ను డిస్‌కనెక్ట్ చేసి, మనీల్యాండరింగ్ కేసు నమోదు చేయనున్నట్లు ఆ ఫోన్‌కాల్‌లో బెదిరించారు. ఆ తర్వాత వేర్వేరు వ్యక్తుల నుంచి అధికారులమని ఫోన్ కాల్స్ వచ్చాయి. సబ్ ఇన్‌స్పెక్టర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అంటూ ఆమెను బెదిరించారు. దీంతో ఆ డాక్టర్ డిజిటల్ అరెస్టు అయ్యింది. ఆ భయంలో ఆమె సుమారు 19 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేసింది.

## చైనాలో భారీ వరదలు.. 34 మంది మృతి



**బీజింగ్, జూలై 29:** చైనాను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. వీటి కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 80వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఈ మేరకు అక్కడి మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. రాజధాని బీజింగ్‌లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మియున్ జిల్లా వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నది. ఇక్కడ 28 మంది, యాంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పొరుగునున్న హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఈ క్రమంలో పలువురి ఆచూకీ గల్లంతయ్యింది. ఇక, బీజింగ్‌లోని 80 వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో మియున్‌కు చెందిన వారే 17 వేల మంది ఉన్నారు. లువాన్‌పింగ్ కౌంటీలోని గ్రామీణ ప్రాంతంలోకూడా కొండచరియలువిరిగిపడ్డాయి.

## భారత్ సంతతి కోపైలట్ అమెరికాలో అరెస్టు

**వాషింగ్టన్, జూలై 29:** భారత్ సంతతికి చెందిన కోపైలట్ రుస్తుం భగ్వాగర్ అమెరికాలో అరెస్టయ్యాడు. శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో అతడిని కాక్‌పిట్ నుంచే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డెల్టా ఎయిర్‌లైన్స్‌లో విధులు నిర్వర్తిస్తోన్న అతడిపై చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆరోపణలు ఉన్నాయి. డెల్టా సంస్థకు చెందిన బోయింగ్ విమానం మిన్నియాపోలిస్ నుంచి బయల్దేరి, శాన్‌ఫ్రాన్సిస్కోలో ల్యాండ్ అయింది. అది దిగిన పది నిమిషాల వ్యవధిలోనే పోలీసులు కాక్‌పిట్‌లోకి దూసుకువచ్చారు. విమానం నుంచి దిగాలని ఎదురుచూస్తున్న ప్రయాణికులు ఆ పరిణామంతో ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. లోపలికి వెళ్లిన భద్రతా సిబ్బంది కోపైటల్ భగ్వాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. 'వేర్వేరు సంస్థలకు చెందిన దుస్తులు ధరించిన అధికారులు తుపాకులతో లోపలికి వచ్చారు. అతడికి బేడీలు వేసి తీసుకెళ్లారు' అని ఓ ప్రయాణికుడు మీడియాకు వెల్లడించారు.ఈ అరెస్టుతో భగ్వాగర్ షాక్‌కు గురయ్యాడు. దీని గురించి తనకు ముందుగా తెలియదని చెప్పాడు.

## వాళ్లెవరో..ఏందో..నాకైతే తెల్వదు: ఫరూక్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ,జూలై 29:** పహల్గాంలో దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం మధ్యాహ్నం లోక్‌సభలో ప్రకటించడంపై నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) పార్టీ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా తనదైన శైలిలో స్పందించారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడింది ఆ ముగ్గురు ఉగ్రవాదులేనో లేదంటే మరొకరో అని అనుమానిస్తున్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. 'ఎన్‌కౌంటర్‌లో హతమైన ఆ ముగ్గురు ఉగ్రవాదులు ఎవరో.. ఏందో.. నాకైతే తెలియదు' అని ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. 'పహల్గాం దాడికి పాల్పడింది హతమైన ఆ ముగ్గురు ఉగ్రవాదులేనని కేంద్ర హోంమంత్రి చెప్పారు. అదే నిజమైతే ప్రభుత్వానికి నా అభినందనలు' అని అన్నారు. కాగా పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు శ్రీనగర్‌లో ఉన్నారనే సమాచారం అందడంతో సోమవారం భద్రతాదళాలు ఆ ఏరియాను చుట్టుముట్టి ముగ్గురిని హతమార్చాయి.

# డబుల్ బెడ్ ఇళ్లలో ఉండని వారికి నోటీసులు

## వాటి రద్దుకు ఆదేశాలు ఇచ్చే యోచనలో ప్రభుత్వం

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** తెలంగాణలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఇళ్లు పొంది నివాసం ఉండని వారి కేటాయింపులు రద్దు చేయాలని యోచిస్తోంది. దాదాపు 37 శాతం మంది లబ్ధిదారులు ఇళ్లలో ఉండటం లేదు. నగరం వెలుపల ఉపాధి లేక కొందరు ఆసక్తి చూపడం లేదు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు, ఖాళీ ఇళ్ల కేటాయింపులు రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..డబుల్ బెడ్రూం ఇళ్లు పొందిన లబ్ధిదారులకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే డబుల్ బెడ్రూం ఇల్లు అద్దెకు ఇచ్చిన వారిపై చర్యలకు సిద్ధమైన సర్కార్.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకోబోతుంది. డబుల్ బెడ్రూం ఇళ్లు తీసుకుని దానిలో నివాసం ఉండని వారిపై ప్రభుత్వం చర్యలకు సిద్ధమయ్యిందని సమాచారం. డబుల్ ఇళ్లు పొందిన తర్వాత దానిలో నివాసం ఉండని వారి ఇళ్లు రద్దు చేసేందుకు ప్రభుత్వం రెడీ అవుతోంది.డబుల్ బెడ్రూం ఇళ్లు పొంది వాటిల్లో నివాసం ఉండకుండా.. ఖాళీగా ఉంటున్న ఇళ్లను రద్దు చేయాలని ప్రభుత్వ విభాగాలు భావిస్తున్నాయి.

అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించి రెండు సవంత్సరాలు కావొస్తున్నా ఇప్పటికీ దాదాపు 37 శాతం ఇళ్లలో లబ్ధిదారులు నివాసం ఉండటం లేదని అధికారుల దృష్టికి వచ్చింది. వీరిలో కొందరికి అప్పటికే సొంతిళ్లు ఉండటంతో వారు డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసం ఉండటం లేదు. ఇక మరికొందరికేమో నగర శివారు ప్రాంతాల్లో ఇళ్లు వచ్చాయి. దీంతో అక్కడకు వెళితే ఉపాధి లభిస్తుందో లేదోనని కొందరు లబ్ధిదారులు.. వారికి కేటాయించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసం ఉండటానికి ఆసక్తి చూపడం లేదని సమాచారం.గ్రేటర్ హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చినట్టు సమాచారం.

ఈక్రమంలో అధికారులకు కీలక ఆదశాలు జారీ చేశారు. లబ్ధిదారులకు ఇళ్లు ఇచ్చినప్పటికీ వారు వాటిల్లో ఉండటం లేదని.. అలాంటి వారి ఇళ్లను గుర్తించి కేటాయింపు రద్దు చేయాలని ప్రభుత్వం సూచించినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి చర్యలు ప్రారంభించాలని హైదరాబాద్, దాని పరిసర జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటికే కొందరు లబ్ధిదారులకు మొదటి విడత నోటిసుల జారీ చేసినట్టు రెవెన్యూ విభాగం వర్గాలు చెబుతున్నాయి.నిర్ణీత గడువులోగా ఇళ్లలోకి వెళ్లకపోతే కేటాయింపు రద్దు చేస్తామని నోటీసుల్లో పేర్కొంటున్నారు.

ఇక డబుల్ బెడ్రూం ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారుల్లో చాలా మంది రోజూవారి కూలి పని చేసుకునే వారు.. ఇళ్లలో పని చేసుకునే వారే ఉన్నారు. వీరికి శివారు ప్రాంతాల్లో ఇళ్లను కేటాయించడంతో.. నగరం విడిచి వెళితే ఉపాధి దొరకదనే ఆందోళనతో ఆ ఇళ్లలో ఉండటం లేదు. అలానే డబుల్ ఇళ్లను అద్దెకివ్వడం, అమ్మడమూ నిబంధనల ఉల్లంఘున కిందకు వస్తుందని, అలాంటి కేటాయింపులనూ రద్దు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



# త్వరలో డైరెక్టర్ పోస్టుల నియామకాలు

## కాంగ్రెస్ నాయకులతో ఎఐసిసి ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ సమావేశం

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిసిసి అధ్యక్షులు, మండల కమిటీలు సంస్థాగత నిర్మాణం, రాష్ట్రంలోని కార్పొరేషన్‌లు, బోర్డులలో ఉండే డైరెక్టర్లు, మెంబర్ల నియమకలపై ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్.కుమార్ గౌడ్ సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు 10 ఉమ్మడి జిల్లాల పార్టీ ఇంచార్జ్‌లు, పార్లమెంట్ ఇంచార్జ్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డిసిసి అధ్యక్షులతో జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఇప్పటకే జిల్లా ఇంచార్జ్‌లు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించి ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి ఇద్దరు చొప్పున ఆశావహుల పేర్లను సిఫారసులు చేశారు. జిల్లా ఇంచార్జ్‌లు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డిసిసిలు కలిసి వాటికి సంబంధించిన నివేదికలను మీనాక్షి నటరాజన్‌కి, మహేష్ కుమార్‌గౌడ్‌కు అందజేశారు. నియోజక వర్గానికి ఇద్దరు చొప్పున ప్రభుత్వ సంస్థలలో నియమించే వారిలో సామాజిక న్యాయం పాటిస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు మహిళలకు తగిన ప్రాధాన్యత ఇస్తూ పేర్లను సిపారసు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 60 శాతం మంది అభ్యర్థులను 50 సంవత్సరాలలోపు వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, నివేదికలు అన్ని ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు అందింది. ఒకటి రెండు రోజుల్లో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం కానున్నారు. సమావేశం పూర్తికాగానే డైరెక్టర్ల పోస్టులు, ప్రభుత్వ సంస్థలలో సభ్యుల పోస్టుల నియామకాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా ఈ సమావేశంలో సంస్థాగత నిర్మాణానికి సంబంధించిన అంశాలపై, పార్టీ పదవులు, ప్రభుత్వ సంస్థలలో సభ్యుల నియమాకాలపైనే చర్చ జరిగింది.

# మోడీ ప్రసంగాలు ఇస్తుంటే.. రాహుల్‌గాంధీ ఆశలు నింపుతున్నారు

## పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగాలు ఇస్తుండగా, రాహుల్‌గాంధీ ఆశను నింపుతున్నారు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ట్వీట్ చేశారు. పూంచ్‌లో సరిహద్దు హింసలో అనాథలైన 22 మంది అమాయక పిల్లలు రాహుల్ గాంధీకి విషాదకరమైన శీర్షిక మాత్రమే కాదు... వారు ఆయన బాధ్యత అంటూ పేర్కొన్నారు. ఆయన కెమెరాలు టిఆర్‌పిని కోరుకోలేదు అంటూ ట్వీట్టర్‌లో పేర్కొన్నారు. ఆయన విద్య, గౌరవం, భవిష్యత్తును అందించారని, వ్యవస్థ విఫలమైనప్పుడు, ఆయన పక్క నుండి చూడలేదని, ఆయన కుటుంబంలాగా రంగంలోకి దిగారంటూ పేర్కొన్నారు.పాలకుడికి, నాయకుడికి మధ్య ఉన్న తేడా ఇదే.మోడీ మీరు చాలా ప్రచారం చేసిన సీమ సురక్ష వాగ్దానం ఎక్కడ? మీ మానవత్వం ఎక్కడ ఉంది, రాహుల్ గాంధీ ధైర్యంతో, కరుణతో, నిబద్ధతతో భారత్ భవిష్యత్తును రూపొందిస్తున్నారు అంటూ ట్వీట్ చేశారు.

### బిసిలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ

బిసిలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చలో ఢిల్లీ కార్యక్రమం గురించి సిఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తామని పేర్కొన్నారు. పది ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్‌లు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలతో సమావేశం జరిగిందన్నారు. నామినేటెడ్ పోస్టులకోసం సుదీర్ఘ చర్చ జరిగిందని, కార్పొరేషన్‌ల పోస్టులు, డైరెక్టర్ల కోసం సిఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. బిసిలపట్ల కవిత పది సంవత్సరాలు అధికారంలో ఉండి బిసిల గురించి ఎందుకు మాట్లాడలేదు అంటూ ప్రశ్నించారు. ఇప్పుడు బిసిల గురించి వల్కబోసినా కవితను ఎవరు నమ్మరు అన్నారు. మేము అధికారంలోకి వచ్చాక రెండు చట్టాలు తీసుకొచ్చామని, ఎవరెన్ని చెప్పినా బిసిలకు కాంగ్రెస్ న్యాయం చేస్తుంది అనడానికి నేను, భట్టి ఉదాహరణ అన్నారు. గంగుల కమలాకర్ పది సంవత్సరాలుగా మంత్రిగా ఉండి బిసిల రిజర్వేషన్‌ను తగ్గిస్తే ఎందుకు మాట్లాడలేదు అన్నారు. ముఖేష్ గౌడ్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసారని, ముఖేష్ గౌడ్,శివ శంకర్ విగ్రహం పెట్టాలని అడుగుతున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి విగ్రహాలు పెడతామన్నారు.



ప్రముఖ అస్సామీ కవి నీలిమ్‌కుమార్‌కు పురస్కారం ప్రదానం చేస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, రఘురామకృష్ణరాజు, ఆంజనేయరెడ్డి, చెన్నయ్య, పత్తిపాక మోహన్, గంగ తదితరులు

# 'జ్ఞానపీఠం' ఎక్కిన ప్రజాకవి సినారె

## భారతీయ సంస్కృతికి ఆయన ప్రతీక: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## ఘనంగా నారాయణరెడ్డి 94వ జయంత్యుత్సవం

## ప్రముఖ అస్సామీ కవి నీలిమ్‌కుమార్‌కు సినారె జాతీయ సాహిత్య పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూలై 29, ప్రభాతవార్త :** పద్మభూషణ్ డా. సి.నారాయణరెడ్డి జ్ఞానపీఠ పురస్కార గ్రహీతేకాదు గొప్ప ప్రజాకవి అని ప్రశంసించిన గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ కవిత్వం మన సమాజ హృదయ స్పందన అని, అందుకు సి.నారాయణరెడ్డి కవిత్వం, సాహితీ రచనలు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన భారతీయ సంస్కృతికి ప్రతీకని, విశ్వంభర కావ్యం మన నాగరికత, బుద్ధుడి నుండి గాంధీవరకు జరిగిన పరిణామ క్రమాన్ని ప్రస్ఫుటం చేస్తుందని చెప్పారు. శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు హైదరాబాద్ ఆధ్వర్యంలో సి.నారాయణరెడ్డి 94వ జయంత్యుత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి రవీంద్రభారతిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, విశిష్ట అతిథి చెన్నూరి ఆంజనేయరెడ్డి, ట్రస్టు అధ్యక్షురాలు గంగ, ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, డా. పత్తిపాక మోహన్, లయ చరణ్‌రెడ్డి, వరేణ్య, మనస్విని తదితరులతో కలిసి ముందుగా సి.నారాయణరెడ్డి కొత్త పుస్తకం భలేశిష్యులును ఆవిష్కరించారు. తర్వాత ప్రముఖ అస్సామీ కవి నీలిమ్‌కుమార్‌ను సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం, రూ. 5 లక్షల నగదు, ప్రశంసాపత్రం, శాలువాతో సత్కరించి ప్రసంగించారు. కవిత్వం, సాహిత్యం లయబద్ధమైన మన హృదయ స్పందనని, సినారె మానవీయ, సకుటుంబ విలువలతో కూడిన కవిత్వం అందించారని పేర్కొన్నారు. రఘురామకృష్ణరాజు నారాయణరెడ్డి క్రమశిక్షణకు మారుపేరని, ఆయన గొప్ప సాహితీవేత్త, అధ్యాపకుడు, పార్లమెంటేరియన్, కార్యనిర్వాహకుడైన బహుముఖ ప్రజ్ఞాశీలి అని కొనియాడారు. తర్వాత పురస్కార గ్రహీత నీలిమ్‌కుమార్ స్పందనలో ఇలాంటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం, మహోన్నతవ్యక్తి పేరున జాతీయ సాహిత్య పురస్కారం అందుకోవడం భాగ్యంగా భావిస్తున్నానని అన్నారు.

# జల విద్యుత్‌పై ఎపి, టిజి వివాదం

## ఆగస్టు 19కి వాయిదా వేసిన సుప్రీం

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** ఉభయ రాష్ట్రాల మధ్య నెలకొన్న జల విద్యుత్ వివాదం సుప్రీం కోర్టుకు చేరింది. జల విద్యుత్‌పై ఇరు రాష్ట్రాల మధ్య ప్రతిష్టంభన ఏర్పడడంతో ఈ విషయమై సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో విచారణ చేసిన అత్యున్నత న్యాయస్థానం ఆగస్టు 19కి వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం అనుమతులు లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని ఆరోపిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2021లో కేంద్రానికి ఫిర్యాదు చేసింది. అదే ఏడాది జూలై 14న ఈ అంశంపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అలాగే, జీవో 34ను రద్దు చేయాలని కోరుతూ 2024 సెప్టెంబర్ 7వ తేదీన ఆంధ్రప్రదేశ్ మరో పిటిషన్ దాఖలు చేసింది. ఈ రెండు పిటిషన్లను కలిపి జస్టిస్ రాజేశ్ బిం దాల్, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ద్విసభ ధర్మాసనం విచారణ చేసింది. ధర్మాసనం తదుపరి విచారణను ఆగస్టు 19కి వాయిదా వేసింది.

# డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్‌గ్రేడ్‌తో పదోన్నతులు



## రెవెన్యూ జెఎసి ఛైర్మన్ లచ్చిరెడ్డి హర్షం

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది.ఈ సంద ర్భంగా రెవెన్యూ ఉద్యోగ సంఘాలు, జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సంఘాల నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతులకు ప్రత్యక్ష్యం గా, పరోక్షంగా సహకారం అందించిన సిఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిసిఎల్‌ఏ ప్రిన్సిపల్ సెక్రటరీ (రెవెన్యూ) లోకేష్ కుమార్‌కు, ఇతర ప్రభుత్వ పెద్దలకు పేరుపేరున రెవెన్యూ ఉద్యోగుల సంఘాల నాయ కులు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ.. ప్రభుత్వ పరిపాలన లో కీలకమైన రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అన్ని స్థాయిలలోని రెవెన్యూ ఉద్యో గులు కృషి చేయాలన్నారు. అన్ని క్యాడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.ఈ పదోన్నతులు రెవెన్యూ శాఖలో ఉద్యోగుల నైతిక స్థైర్యాన్ని పెంచి,ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేయడానికి దోహద పడతాయ న్నారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రెవెన్యూ శాఖలో పదోన్నతుల శకం మొదలైందన్నారు. చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం అందు బాటులోకి తెచ్చిందన్నారు. ప్రస్తుతం 44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించిందన్నారు.ఇదే కాకుండా సీని యర్ అసిస్టెంట్ నుంచి నయాబ్ తహశీల్దార్ వరకు పదోన్నతులను కల్పించిందన్నారు. ఈ విధంగా అన్నిస్థాయిలలో పదోన్నతులను కల్పిస్తూ రెవెన్యూ శాఖను ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్రంలోని 10,954 గ్రామాలలో జీపీఓల నియామకం చేపడుతుందన్నారు. ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులకే కాకుండా ప్రజలకు,రైతులకు కూడా రెవెన్యూ సేవలు సులభంగా, వేగంగా అందేలా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శికె. రామకృష్ణ, తహసీల్దార్ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక తదితరులు పాల్గొన్నారు.

# కవిత బిసి రిజర్వేషన్లపై దీక్ష ఢిల్లీలో చేయాలి

## పిసిసి జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** బిసి రిజర్వేష్లపై ఎమ్మెల్సీ కవిత 72 గంటల దీక్షను గల్లీ కాదు ఢిల్లీలో చేయాలి పిసిసి జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. బిసి రిజర్వేషన్ల పైన గత పాలకుల కనీస ప్రయత్నం చేయలేదని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారత దేశ చరిత్రలో తెలంగాణలో రాష్ట్రంలో బిసి హక్కులకు పెద్ద పీట వేసిన తెలంగాణ ప్రభుత్వం అన్నారు. కవిత బిసి పట్ల నిజమైన ప్రేమ గౌరవం ఉంటే ఢిల్లీలో మోడీ పైన బిజెపిపైన పోరాటం చేయాలని హితవు పలికారు. బిసి బిల్లు రిజర్వేషన్లను చట్ట బద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలని ప్రభుత్వం, డెడికేషన్ కమిషన్ వేసింది అన్నారు. బిసి రిజర్వేషన్లపై బిఆర్ఎస్, బిజెపిలు సరైన అవగాహన లేకుండా వ్యావరిస్తున్నారని విమర్శిం చారు. బిఆర్ఎస్ హయాంలో 23 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చారు అని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాడు తప్పించుకుందన్నారు. కవిత దీక్ష చేస్తామనడం అర్థం లేని పోరాటం అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి కవితమ్మ బిసి రిజర్వేషన్ల పైన ఏ రోజు నోరుమెదపని కవితమ్మకు తన రాజకీయ అవసరా లకు బిసి వాదం ఎత్తుకున్నారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీకి నిజాయితో నిబద్ధత ఉందని అన్నారు. ఊరంతా వడ్లు ఆరబెడితే, నక్క తోక ఎండబెట్టుకుందని అనే చందంగా బిజెపి వ్యవహారం మారిందన్నారు. బిసి బిల్లు పైన కులగణన పైన బిఆర్ఎస్ పార్టీ వైఖరి ప్రకటించలేదు అన్నారు. రిజర్వేషన్లను సాధించుకునే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో సామాజిక విప్లవం తెచ్చిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ సామాజిక శక్తులు అండగా, నిలవాలని కోరుతున్నామని అన్నారు. ఢిల్లీలో జరిగే పోరాటంలో బిసిల గర్జనలో మోడీ ప్రభుత్వానికి చలనం రావాలని అన్నారు.

# బిసి బిల్లు సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష

## ఆగస్టు 4, 5, 6 తేదీల్లో ఇందిరాపార్కు వద్ద కార్యక్రమం

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వెల్లడి




**హైదరాబాద్,జూలై 29,ప్రభాతవార్త:** బీసీ బిల్లు సాధన కోసం దీక్ష చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రానున్నట్లు ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ధోరణిపై విరుచుపడిన ఆమె.. ప్రభుత్వానికి చిత్తశుద్ధే లేదంటూ విమర్శించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బిహార్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నా చేపట్టిడ్రామా చేసిందని.. నిజంగా చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షం ఏర్పాటు చేసి తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. అఆగే అంబేడ్కర్ విగ్రహం సాధించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 72 గంటల పాటు తాను దీక్ష చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎంత ఒత్తిడి వచ్చినప్పటికీ తలొగ్గకుండా దీక్ష చేశామని తాను దీక్ష విరమించిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఒత్తిడికి తలొగ్గి అసెంబ్లీ లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారన్నారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ తీరును కవిత తప్పుబట్టారు. ఢిల్లీలో ధర్నా చేస్తామన్న వ్యాఖ్యలపై మాట్లాడుతూ ఆనాడు చేసిన ధర్నాకే రాహుల్ గాంధీ హాజరు కాలేదన్నా కవిత ధర్నా కోసం తెలంగాణ వాదులను పిలిచే విధానం ఎంతో అవహేళనగా ఉందన్నారు. మర్యాద పాటించాలని, పద్ధతి పాటించాలంటూ కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సాగదీత ధోరణి అవలంబిస్తోందన్న కవిత బీసీలకు అండగా ఉండాల్సిన సమయంలో బీజేపీ నేతలు తప్పించుకుని తిరుగుతున్నారంటూ విమర్శించారు. బీసీలు బాగుండాలని.. రాజ్యాధికారంలో బీసీలకు వాటా రావాలని ఆమె ఆకాంక్షి ంచారు.

# పులితోనే జీవవైవిధ్యం

## ప్రపంచ పులుల దినోత్సవంలో నేషనల్ కన్సర్వేషన్ అథారిటీ మాజీ సభ్యుడు అనూప్‌కుమార్ నాయక్

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** జీవ వైవిధ్యానికి ప్రధాన ఆధారంగా నిలుస్తున్న పులులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని ఎన్‌టి సిఏ (నేషనల్ కన్స ర్వేషన్ అథారిటీ) మాజీ సభ్యుడు, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి అనూప్‌కుమార్ నాయక్ అన్నారు. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా దూలపల్లిలోని తెలంగాణ ఫారెస్ట్ అకాడెమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. పర్యావరణవ్యవస్థలలో పులులు పోషించే కీలక పాత్రను గుర్తిం చాల్సిన అవసరం ఉందన్నారు. పెద్దపులి అంటే శక్తి, అందం వంటి చిహ్నాలు మాత్రమే కాదు, అవి ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడే కీస్టోన్ జాతులని మనమందరం గ్రహించాలన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒక పులిమీద అడవి, పర్యావరణం, ప్రకృతి, జంతుజాలం, గడ్డి భూములు, జీవవైవిద్యం వంటివి ఆధారపడి ఉండటంతో పులుల మనుగడ అనేది మానవాళి మనుగడకు ప్రధానమన్న విషయాన్ని ప్రజలు తెలుసు కోవాలన్నారు. అటవీదళాల ప్రధాన సంరక్షిణాధికారిణి డాక్టర్ సువర్ణ మాట్లా డుతూ.. పెద్దపులుల సంరక్షణపై ప్రజలల్లో అవగాహన కల్పించడంతో పాటు వారిని భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతీ ఏటా జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని నిర్వహించుకుంటు న్నామన్నారు. పులుల ఆవాసాల సంరక్షణ, విస్తరణకు ప్రజల మద్దతు అవసరమని,పులుల సంరక్షణ గురించి అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. పెద్దపులుల సంరక్షణకు రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్), కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్)లను చాలా బాగా నిర్వహించడంతో పులుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. ప్రత్యేకించి అమ్రాబాద్ అడవుల్లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వాటి సంఖ్య 36కు చేరుకుందని తెలిపారు. తెలంగాణలో మెరుగైన అటవీ విస్తరణ, వేటకు తగినసంఖ్యలో జంతు వులు, నీటివనరులు వంటివి ఉండడంతో పొరుగున మహారాష్ట్రలోని తిప్పేశ్వర్, తడోబాల్లో పులుల ఇక్కడకు తరలివస్తున్నా యన్నారు. గడ్డిభూముల పెంపకంతో శాకాహార జంతువుల సంఖ్యపెరగడం ఇందుకు కలిసివస్తుందన్నారు. చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ఈలు సింగ్‌మేరు మాట్లా డుతూ వన్యప్రాణులు మానవుల మధ్య సంఘర్షణ నివారించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, పులులకు భద్రత,వాటి సహజ ఆవాసాల సమీప ప్రాంతాలలో నివసించే ప్రజల శ్రేయసుకు ప్రాధాన్యమిచ్చే విధంగా టైగర్ ప్రాజెక్ట్‌ను పునరావిష్కరించుకునే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.కవ్వాల్ టైగర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతారాం.నాగర్ కర్నూల్ డీఎఫ్‌వో రోహిత్ కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కు సంబంధించిన అన్ని వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించారుఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమలో వైల్డ్‌లైఫ్‌కు విశేషసేవలు అందించిన అటవీ అధికారిశంకరన్‌ను అధికారులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమలో పిసిసిఎఫ్(ఐటి వింగ్) జవహరి,టిజిఎఫ్‌డిసి ఛైర్మన్ ఛైర్మన్ సునీత ఎన్ భాగవత్ తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ ఎస్‌జే ఆశ ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

# గోవా మద్యం పట్టివేత

## కారుతోపాటు 162 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లాలోని పద్ద అడిషర్ల పల్లికి చెందిన కొంతమంది కుటుంబసభ్యులో గోవా విహారయాత్రకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు తమ వెంట 162 మద్యం బాటిళ్లను కొనుగలోలు చేసుకుని కారులో తీసుకు వస్తున్న పక్కా సమాచారం అందుకున్న డిటిఫ్ ఎస్ఐహన్మంతు సింబ్బంది కలిసి జహీరాబాద్ చీరాగ్‌పల్లి ఎక్సైజ్ చెక్‌పోస్టు తనిఖీలు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న మద్యం విలువ రూ. 1.50 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు.మద్యంతో పాటు కారును ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. వీటిలో 112 ఫుల్ మద్యం బాటిళ్లు, 50 బాటిళ్లు 330 ఎంఎల్ బీరు బాటిళ్ల ఉన్నట్లు వారు తెలిపారు. ఈ దాడిలో డీటీఎఫ్ సంగారెడ్డి టీమ్, జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్ టీమ్, జహీరాబాద్ చెక్‌పోస్టు టీమ్ పాల్గొన్నారు.గోవా మద్యం బాటిళ్లను పట్టుకున్న టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ షానవాజ్ ఖాసీం,మెదక్ డిప్యూటీ కమిషనర్ జె.హరి కిరణ్, ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్‌చంద్‌లు అభినందించారు.

# తెలుగు ఫిలిం ఛాంబర్ వద్ద తెలంగాణవాదుల ఆందోళన

**హైదరాబాద్, జూలై 29 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం ఛాం బర్ వద్ద తెలంగాణవాదులు ఆందోళనకు దిగారు. తెలంగాణ నటుల విష యంలో వివక్ష చూపుతున్నారని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరితో సహా తెలంగాణవాదులు నిర్మాతల మండలి లోపలికి చొచ్చుకుని పోయేందుకు ప్రయత్నించారు. ఫిలిం ఛాంబర్ సెక్రటరీ ప్రసన్నకుమార్‌తో పాశం యాదగిరి వాగ్వాదానికి దిగారు. చాంబర్‌లో పైడి జయరాజ్ ఫొటో చిన్నదిగా పెట్టారని, సినారే ఫొటో ఎందుకు లేదని తెలంగాణ వాదులు ప్రశ్నించారు. ఓ హీరోయిన్ ఫొటో కింద పైడి జయరాజ్ ఫొటో పెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసుల జోక్యంతో వ్యవహారం సద్దుమణిగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ఆంధ్రా గో బ్యాక్ అంటూ నినాదాలు ఇచ్చారు. తెలంగాణ వాళ్ల ఫోటోలు చిన్నవిగా ఉన్నాయని అడిగితే తమను లాగిపారేస్తున్నారని మండిపడ్డారు. తాము దాడి చేయలేదని దాడి చేస్తే చాంబర్ తగలబడిపోయిందా? పగిలిపోయిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ వాళ్ల పట్ల వివక్ష చూపితే దాడి చేయడంకాదు మిమ్మల్ని ఇక్కడ బతకనివ్వమని హెచ్చరించారు. ఇండస్ట్రీలో కులతత్వం, ప్రాంతీయతత్వం ఉందన్నారు. చంద్రబాబు ఏజెంట్లు తెలంగాణలో ఉండటానికి వీల్లేదన్నారు.



ప్రసంగిస్తున్న భద్రాచలం మాజీ ఎంపి డాక్టర్ మిడియం బాబురావు

# ఆదివాసులను హిందూమతంలో విలీనం చేసే కుట్ర

## భద్రాచలం మాజీ ఎంపి డాక్టర్ మిడియం బాబురావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 29, ప్రభాతవార్త:** ఆదివాసులను హిందూ మతంలో విలీనం చేయాలన్న ప్రయత్నం పూర్తిగా రాజకీయ లక్ష్యాలతో కూడినదనే విషయాన్ని ఆదివాసులు గ్రహించాలని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 2027 జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ లేక ప్రకృతి ఆరాదకులుగా ప్రత్యేక క్యాటగిరిగా గిరిజన తెగలను గుర్తించాలని భద్రాచలం మాజీ పార్లమెంట్ సభ్యుడు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబురావు అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జనగణనలో షెడ్యూల్ ట్రైబ్స్ కాలం కేటాయించాలానే అంశంపై సెమినార్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘం పూసం సచిన్ అధ్యక్షతన జరిగింది. బాబురావు మాట్లాడుతూ.. ఆదివాసులను హిందూ మతంలో విలీనం చేయాలన్న ప్రయత్నం పూర్తిగా రాజకీయ లక్ష్యాలతో కూడినదనే విషయాన్ని ఆదివాసులు గ్రహించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘం పూసం సచిన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవి కుమార్, ఎర్మ పున్నం, సహాయ కార్యదర్సులు ఆత్రం తనుష్, తొడసం శంబు, కోరేంగా మాలశ్రీ, దుగ్గి చిరంజీవి, అశోక్, భాగల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ప్రధాని మోడీ మౌనం సిగ్గుచేటు! : సోనియా



**న్యూఢిల్లీ, జూలై 29:** పాలస్తీనాలోని గాజాలో ఇజ్రాయెల్ సైన్యం సాగిస్తున్న నరమేధంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మౌనం వహించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ మండిపడ్డారు. పిరికితనం, భయాభావంతో నైతిక విలువలకు మోడీ తిలోదకాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె రాసిన వ్యాసం గాజా సంకట్ పర్ మూక్ దర్శక్ మోడీ సర్కార్ అనే శీర్షికతో ప్రముఖ హిందీ పత్రికలో మంగళవారం ప్రచురితం అయింది. పాలస్తీనా అంశంలో దశాబ్దాలుగా భారత్ అనుసరిస్తున్న వైఖరిని స్పష్టంగా, ధైర్యంగా, సూటిగా వ్యక్తం చేయలేని ప్రధానిని సోనియాగాంధీ వ్యాసంలో రాసుకొచ్చారు. ఇక ఇదే సమయంలో 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లోని మహిళలు, పిల్లలపై హమాస్ జరిపిన దాడిని, ఇజ్రాయెలీలను బందీలుగా ఉంచుకున్న అంశాన్ని ఖండించి తీరాలన్నారు. గత రెండేళ్లలో 55వేల మందికిపైగా పాలస్తీనా పౌరులను ఇజ్రాయెల్ చంపడం, గాజాలోని ఇళ్లను నేలమట్టం చేయడం మానవతా సూత్రాలకు వ్యతిరేకమని ఆమె తెలిపారు. చనిపోయిన వారిలో 17వేల మంది పిల్లలే ఉండటం అనేది హృదయాన్ని కలచివేసే అంశమన్నారు.

ఈ దారుణాలన్నీ వలసవాద మనస్తత్వం కలిగిన కొందరు అత్యాశపరులైన రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తల స్వార్థ ప్రయోజనాలకోసం జరుగుతున్నాయని సోనియా ధ్వజమెత్తారు. ఈ సంక్షోభం అంతర్జాతీయ వ్యవస్థలోని అత్యంత తీవ్రమైన బలహీనతలను బహిర్గతం చేసిందన్నారు. దక్షిణాఫ్రికా, బ్రెజిల్ చొరవ భేష్, పాలస్తీనాలో నరమేధాన్ని ఆపాలని 2024 జనవరి 26న అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను ఇజ్రాయెల్ బేఖాతరు చేసిందని సోనియాగాంధీ చెప్పారు. పాలస్తీనా ప్రజల హక్కులను కాపాడటంలో అంతర్జాతీయ చట్టాలు, సంస్థలు విఫలం అయ్యాయన్నారు. గాజాలో శాశ్వత కాల్పుల విరమణను డిమాండ్ చేస్తూ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాలను కూడా ఇజ్రాయెల్ విస్మరించిందన్నారు. ఇజ్రాయెల్ ప్రభుత్వంపై ఆంక్షలు విధించడంలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి విఫలమైందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో దక్షిణాఫ్రికా చొరవ చూపి అంతర్జాతీయ న్యాయస్థానంలో ఇజ్రాయెల్‌ను నిందించడానికి సాహసంచేసిందని సోనియాగాంధీ అభినందించారు. ఈ జాబితాలో ఇప్పుడు బ్రెజిల్ కూడా చేరిందన్నారు.

పాలస్తీనా దేశాన్ని గుర్తించాలని ఫ్రాన్స్ నిర్ణయించిందని, గాజాలో దురాక్రమణను ప్రోత్సహించిన ఇజ్రాయెల్ నాయకులపై బ్రిటన్, కెనడా వంటి దేశాలు ఆంక్షలు విధించాయని సోనియాగాంధీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ లోపల కూడా నిరసన స్వరాలు పెరుగుతున్నాయని తెలిపారు. గాజాలో ఇజ్రాయెల్ యుద్ధ నేరాల వాస్తవికతను ఒక మాజీ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి సైతం అంగీకరించారని చెప్పారు. మానవత్వానికి జరుగుతున్న ఈ ఘోర అవమానాన్ని మోడీ ప్రభుత్వం మౌనంగా చూస్తుండటం సరికాదని, ఈ విధానం భారత ప్రజలను నిరాశకు గురిచేసిందని సోనియాగాంధీ పేర్కొన్నారు.



# క్రెడాయ్ నూతన కార్యవర్గం ఎంపిక

**హైదరాబాద్, జూలై 29,ప్రభాతవార్త :** కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) 2025-2027కుగాను నూతన కార్యవర్గం ఎంపిక జరిగినట్లు క్రెడాయ్ ఒక ప్రకటనలో తెలిపింది.ప్రేమ్ సాగర్‌రెడ్డి ఛైర్మన్‌గా, అద్యక్షులుగా కె.ఇంద్రసేనారెడ్డి, ఎస్. రామ్‌రెడ్డి, ఎంపిక కాగా, ఉపాధ్యక్షులుగా ఎం.శ్రీకాంత్, గోవర్దన్‌రెడ్డి, రామ్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా పాలెర్ల నాగప్రసాద్‌లను ఎన్నుకున్నట్లు క్రెడాయ్ ఒక ప్రకటనలో తెలిపింది.

# పుణేలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని పూణేలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సోమవారం సహచర ఉద్యోగులతో పాటు సమావేశానికి వచ్చి ఉన్నట్లుండి ఏడంతస్తుల భవనం నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా వున్నాయి. మహా రాష్ట్రలోని నాసిక్‌కు చెందిన పీయూష్ అశోక్ కవాడే (23) ఇటీవలే పూణేలోని హింజేవాడిలో గల ఐటి పార్కు వద్ద వున్న ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా చేరాడు. ఎప్పటిలాగే సోమవారం ఉదయం పది గంటల సమయంలో విధులకు వచ్చిన పీయూష్ సహచర ఉద్యోగులతో కలిసి కంపెనీ సమావేశానికి వచ్చాడు. సమావేశం జరుగుతుండగానే తనకు ఆరోగ్యం బాగాలేదని బయటకు వచ్చిన పీయూష్ వెంటనే భవనం పైకి ఏడో అంతస్తు వద్దకు వచ్చాడు. అనంతరం అంద రు చూస్తుండగానే ఒక్కసారిగా కిందకు దూకాడు. ఈ ఘటనలో పీయూష్ తలతో పాటు శరీరంలోని పలుచోట్ల తీవ్రంగా గాయాలు తగలడంతో ఘ టనా స్థలిలోనే చనిపోయాడు. ఇతని ప్యాంట్ జేబులో ఒక లేఖ లభించింది. ఇందులో తాను జీవితంలో విఫలమయ్యానని, తనను క్షమించమని వుంది. మీకు కుమారుడిగా వుండేందుకు అర్హుడిని కాను అని తన తల్లిదండ్రులకు రాసిన లేఖలో వుంది. కాగా ఈ ఘటన తరువాత పీయూష్ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం స్థానిక మార్చ్యురీకి తరలించారు, దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు.



ఐపిఎల్ సీజన్ సందర్భంగా ఆర్‌సిబి బెంగళూరు జట్టు ఆటగాళ్లు ప్రదర్శించిన ఐపిఎల్ జెర్సీలు

# ముంబయి వాంఖడే స్టేడియంలో ఐపిఎల్ జెర్సీలు చోరీ

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** ముంబాయిలోని ప్రసిద్ధ వాంఖడే స్టేడియంలో భారీ భద్రతమధ్య ఉండే ఐపిఎల్ జెర్సీలు చోరీకి గురయ్యాయి. గత జూన్ 13వ తేదీన జరిగిన ఈ చోరీపై బిసిసిఐ అధికారులు ఆలస్యంగా జూలై 17వ తేదీన పోలీ సులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా వున్నాయి, ముంబాయి వాంఖడే స్టేడియం లో గత ఐపిఎల్ సీజన్‌కు సంబంధించి పలు జట్లకు చెందిన జెర్సీలు స్టోర్ రూంలో వున్నాయి. ఇందులో ఆరు లక్షల 52 వేల రూపాయల విలువచేసే జెర్సీలు అపహాంణకు గురయ్యాయి. దీనిపై వాంఖడే స్టేడియంలో పనిచేసే హేమంగ్ భరత్ కుమార్ పో లీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు మరైన్ డ్రైవ్ పోలీసులు చోరీ కేసు నమోదు చేశారు. ఈ ఘటన వెనుక సెక్యూరిటీ మేనేజర్‌గా వు న్న ఫారుక్ అస్లాంఖాన్ హస్తం వుందని ఫిర్యాదిదారు ఆరోపించారు. స్టేడియంలోని సిసి ఫుటేజిలను పోలీసులు పరిశీలించి అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# మేం ఎప్పుడూ పాక్‌కు క్లీన్‌చిట్ ఇవ్వలేదు

## పహల్గాం దాడి కచ్చితంగా భద్రతా వైఫల్యమే

## రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, జూలై 29:** పహల్గాం ఉగ్రదాడికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా బాధ్యత వహించాలని రాజ్య సభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. అమిత్ షాను కాపాడే ఉద్దేశంతోనే భద్రతాలోపంపై జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌తో ప్రకటన చేయించారా అని ప్రశ్నించారు. దేశంలో తీవ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేశామని మోదీ సర్కార్ చెప్పిందన్న ఖర్గే, అలాంటప్పుడు పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని ప్రశ్నించారు. రాజ్యసభలో 'ఆపరేషన్ సిందూర్'పై చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన, తామెప్పుడూ పాకిస్థాన్‌కు క్లీన్ చిట్ ఇవ్వలేదని చెప్పారు. పహల్గాం దాడికి 3 రోజుల ముందు జమ్మూకశ్మీర్‌కు వెళ్లాల్సిన పర్యటనను ప్రధాని రద్దు చేసుకున్నారు. దీనిపై ఇంతకుముందు కూడా అడిగాను. లేఖ రాశాను. కానీ ఇప్పటివరకూ జవాబు ఇవ్వలేదు. ఈ దాడికి సంబంధించి ప్రభుత్వానికి ముందే సమాచారం ఉందా అందుకే అక్కడికి వెళ్లే పర్యటన రద్దు చేసుకున్నారా మీకుఈ విషయం ముందే తెలిస్తే అక్కడికి పర్యాటకులు వెళ్లారు. దర్శనానికి ప్రజలు వెళ్లారు. అక్కడకు వెళ్లాలనుకు నేవారికి హోంమంత్రి జమ్మూ కశ్మీర్‌కు వెళ్లడం మంచిది కాదని, పరిస్థితిని బాగాలేదని చెప్పాలికదా. మిమ్మల్ని మీరు రక్షించుకునేందుకు ఇతరుల జీవితాలు పోయినా ఫర్వాలేదా? ఇదేనా మీ దేశభక్తి అని మల్లికార్జున ఖర్గే, ప్రశ్నించారు. పహల్గాం దాడి కచ్చితంగా భద్రతా వైఫల్యమని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా అన్నారు. అన్నీ తన ఘనతగా చెప్పుకునే జవాబుదారీ మోడీపహల్గాం ఘటనకు ఎందుకు బాధ్యత వహించరు సైనికులు సాధించిన విజయాన్ని కూడా రాజకీయం చేయటం తగదు. ఆపరేషన్ సిందూర్‌లో భారత విజయంపై కాంగ్రెస్ కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహిం చింది. భారత్ పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎన్నోసార్లు అన్నారు. యుద్ధం ఆపితేనే వాణిజ్య ఒప్పందం ఉంటుందని ట్రంప్ హెచ్చరించినట్లు స్పష్టంగా చెప్పారు. కాల్పుల విరమణలో అమెరికా అధ్యక్షుడి ప్రమేయం లేదని ఎందుకు ఖండించలేదు? వాణిజ్య ఒప్పంద బెదిరింపులకు దేశ ప్రయోజనాలను ఫణంగా పెడతారా అని ఖర్గే ప్రశ్నించారు. విపక్షాలు



పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తున్నాయని అసత్య ఆరోపణలు చేస్తున్నారు. అసత్యాలతో ఎక్కువ కాలం ప్రజలను మభ్య పెట్టలేరు. మేం ఎప్పుడూ పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వలేదు, ఇవ్వబోము. కాంగ్రెస్ దేశాన్ని నిర్మించిన పార్టీ. కాంగ్రెస్‌కు చాలా చరిత్ర ఉంది. ఇప్పుడు మీరందరూ నెహ్రూ పై ఆరోపణలు చేస్తున్నారు. మీరంతా చిన్నప్పటి నుంచి చాచా నెహ్రూ జయంతిని ఘనంగా చేశారు. పహల్గాం ఘటనతో సంబంధం లేని అంశాలను లేవనెత్తుతున్నారు. మన దేశానికి చెం దిన ఒక్క యుద్ధ విమానం కూలకపోతే ప్రధాని మోదీ ఆ విషయం చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం ఉందో లేదో చెప్పాలని, కాల్పుల విరమణ షరతులేమిటని అడిగారు.

# పదేళ్లలో ఆర్‌టిఐ వద్ద 18వేల కేసులు పెండింగ్

## 2 నెలల్లో 30 శాఖల కేసులు పరిష్కరించాం:

## ఆర్‌టిఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

## జిల్లాల పర్యటన ప్రారంభించిన ఆర్‌టిఐ కమిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూలై 29:** రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, కమిషనర్లు దేశాల భూపాల్, పీవీ శ్రీనివాస్ రావు, బోరెడ్డి అయోధ్య రెడ్డి, మోహిసిన్ పర్వీన్, మెర్ల వైష్ణవి మెదక్ జిల్లా కేంద్రంలో మంగళవారం పలు సమావేశాలను నిర్వహించారు. మెదక్ జిల్లా సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులతో ఆర్టిఐ యాక్ట్ అమలు చేయు విధి విధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మొదట సమాచార కమిషనర్లకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల బొకేతో స్వాగతం పలికారు. అనంతరం చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ గౌరవ వందన స్వీకరించి, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాల్గొని మొక్కలు నాటారు. తదుపరి ప్రజావాణి హాలులో పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సులో ఇతర కమిషనర్లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టి మొదటిగా మెదక్ జిల్లాకు వచ్చామని, సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు,నిధుల వినియోగం,అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. సెక్షన్లు, సబ్ సెక్షన్లపై క్షుణ్ణంగా చదివి పౌర సమాచార అధికారులు సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన ఉందన్నారు రాష్ట్రంలో ఉన్న29 ప్రభుత్వ శాఖలలో 15 శాఖలలో ఏం కేసులు లేకపోవడం హర్షించ దగ్గ విషయంగా పేర్కొన్నారు. 136 దేశాలలో ఆర్టిఐ యాక్ట్ అమలులో ఉందని,ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారుతనం ఎంత అవసరమో పారదర్శకత అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారితనం పారదర్శకత సార్థకత స్థాయికి వెళ్తాయని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషన్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషన్ దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

# తమిళనాడులో పరువు హత్య కలకలం!

**తిరునల్వేలి, జూలై 29:** తమిళనాడులో పరువు హత్య కలకలం రేపింది. తిరునల్వేలిలో ఆదివారం పట్టపగటు 27 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను దారుణంగా హతమార్చారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కవిన్ ఆసుపత్రిలో ఉండగానే దుండగుడు నరికి చంపేశాడు. పోలీసుల దర్యాప్తులో పరువు హత్యగా తేల్చారు. అక్కను ప్రేమించాడని తమ్ముడు సుర్జిత్ హత్య చేశాడు.

సుర్జిత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు సూర్జిత్ తల్లిదండ్రులు ఇద్దరూ పోలీస్ డిపార్ట్‌మెంట్ వాళ్లే కావడం గమనార్హం. కవిన్ దారుణ హత్య వెనుక అమ్మాయి సోదరుడితో పాటు, ఆమె తల్లిదండ్రుల హస్తం ఉందని బాధిత కుటుంబం ఆందోళనకు దిగింది. దీంతో ఉన్నతాధికారులు వెంటనే స్పందించారు.

సూర్జిత్ తల్లిదండ్రులు ఇద్దరనీ విరినీ విఆర్‌లో పెట్టారు. ఈ పరువు హత్య కేసులో కింది స్థాయి కులం వారనే కోణం కూడా ఉండడంతో అన్ని రకాలుగా దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలంలో సీసీటీవీ ఫుటేజ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాన్ని తిరునెల్వేలి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ కేసు ఇప్పుడు తమిళనాడులో సంచలనంగా మారింది.

# కాంగ్రెస్, బిజెపిలను నిలదీయండి

## బనకచర్లను ఎట్టి పరిస్థితుల్లో నిలువరించాల్సిందే

## ఎర్రవల్లిలో పార్టీ నేతలతో కెసిఆర్ సుదీర్ఘ సమావేశం

## సమావేశానికి హాజరైన కెటిఆర్, హరీశ్, జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూలై 29:** రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం, వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం..రాజీ లేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా..ఆంధ్రా ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్ట్ ను ఎట్టిపరిస్థితుల్లో నిలువరించాల్సిందేనని,అందుకు పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర రైతాంగ సంక్షేమం కాపాడడం... వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ తరఫున క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణపై మంగళవారం ఎర్రవెల్లి నివాసంలో అధినేత కేసీఆర్ సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు పార్టీ సీనియర్ నేతలు తన్నీరు హరీశ్ రావు, జి.జగదీశ్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గపు వైఖరిని తీవ్రంగా ఎండ గట్టాలని సూచించారు. ఇక్కడ చంద్రబాబు..అక్కడ మోడీల ప్రయోజనాలను కాపా డేందుకు రాష్ట్ర సీఎం తహతహ లాడుతుండడాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశ పూర్వకంగా పండబెట్టి.. వానాకాలం నాట్లు అయిపోతున్నా కూడా.. ఇంతవరకు రైతాంగానికి సాగునీరు అందించని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజాక్షేత్రంలో నిలదీయాలని చెప్పారు.



పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలకు ఎన్నడైనా అండగా నిలబడేది బిఆర్ఎస్ పార్టీనే అని చెబుతూ నేతలకు పలు సూచనలు చేశారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి ఆంధ్రా ప్రయోజనాలను కాపాడేందుకు స్వయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే పాలనా విధా నాలను అమలుచేయడం దుర్మార్గమని తప్పు పట్టారు. తమను నమ్మిన పాపానికి, తెలంగాణ రైతాంగానికి శాశ్వత అన్యాయం వడిగడుతున్న కాంగ్రెస్ కన్నేపల్లి పంప్ హౌస్ దగ్గర గోదావరి జలాలను ఎత్తిపోయాలి. పంపులను ఆన్ చేయాలి. చెరువులు కుంటలు రిజర్వాయర్లను నింపాలి సూచించారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది. రైతులు వరి నాట్లు వేసుకుంటున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరం దీని మీద పోరాటాలు చేయాలని పార్టీ నేతలకు సూచించారు.

# ఇంజినీరింగ్ కాలేజీల ప్రిన్సిపాళ్లతో ఫీజుల నిర్ధారణ అధికారుల కమిటీ భేటీ

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులను నిర్ణయించడానికి ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీ మంగళవారం సమావేశం అయింది. జెఎన్‌టియు హైదరాబాద్ క్యాంపస్‌లో కమిటీ ఇంజనీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమైంది. సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపాల్స్ నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతోపాటు బోధనా సిబ్బందికి ఇంక్రిమెంట్స్ ఇవ్వాల్సి ఉంటుందని అందుకే కనీసం 15 శాతం ఫీజులను తప్పకుండా పెంచాలనే ప్రతిపాదనను ప్రిన్సిపాల్స్ ఫీజుల కమిటీ ముందుంచినట్టు తెలిసింది. ప్రిన్సిపాల్స్ చెప్పిన అంశాలను పరిగణనలోకి తీసుకున్న కమిటీ.. మరోసారి కాలేజీ యాజమాన్యాలతో కూడా సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. కాలేజీ యాజమాన్యాలు చెప్పే అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కమిటీ భావిస్తోంది.

అనంతరం కమిటీ తమ ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించ నున్నట్టు తెలుస్తోంది. మరో రెండు, మూడు సార్లు సమావేశాలు నిర్వహించిన అనంతరం ప్రతిపాదనలను సిద్ధం చేయనున్నట్టు తెలుస్తోంది. 2025-28 బ్లాక్ పిరియడ్‌కి సంబంధించి ప్రైవేటు ఇంజనీరింగ్‌తోపాటు ఎంబిఏ, ఎంసిఏ, బిఈడి, ఎంఈడి, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ తదితర వృత్తివిద్య కోర్సులను అందిస్తున్న కాలేజీల్లో ట్యూషన్ ఫీజును నిర్ధారణ చేయడం కోసం ప్రభుత్వం అధికారుల కమిటీని నియమించిన విషయం తెలిసిందే. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ జివో ఎంఎస్ నంబర్ 29ని ప్రభుత్వం జారీ చేసిన విషయంతెలిసిందే. తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టిఏఎఫ్ఆర్‌సి) 2025-28 బ్లాక్ పీరియడ్ కోసం ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ ప్రొఫెషనల్ కాలేజీలు ఏఎఫ్ఆర్‌సికి సమర్పించిన ఫీజు ప్రతిపాదనలు.. సంబంధిత సుప్రీంకోర్టు, హైకోర్టుల పారామీటర్స్, నిబంధనలు, షరతులకు భిన్నంగా ఉన్నాయని ఈ నేపథ్యంలో ప్రైవేటు కాలేజీల్లో ఫీజు నిర్ధారణ కోసం పారామీటర్లను పరిశీలించి ప్రతిపాదనలు, సూచనలను చేయడానికి కమిటీని వేయాలని కోరగా ప్రభుత్వం 10 మందితో కమిటీని ఏర్పాటు చేసింది. అధికారుల కమిటీ మంగళవారం ప్రిన్సిపాల్స్‌తో సమావేశమైంది.

> 15 శాతం ఫీజులను పెంచాలని కోరిన ప్రిన్సిపాళ్లు
> తదుపరి సమావేశాల తరువాత
> ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న కమిటీ

# చైనాలో చిన్నారులకు యేటా రూ.43వేలు బహుమతి

## సంతానోత్పత్తిపై ఫోకస్ పెంచిన జిన్‌పింగ్ సర్కార్

**బీజింగ్, జూలై 29:** ప్రపంచంలో జనాభా పరంగా రెండో స్థానంలో ఉన్న చైనా జనాభాను మరింత పెంచడానికి కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఒకప్పుడు ఒక్కరే సంతానం ఉండాలని మంకుపట్టుతో ఆదేశాలు అమలుచేసిన ప్రభుత్వం ఇపుడు దేశంలో వృద్ధజనాభా పెరిగిపోతుండటం వృద్ధుల సంక్షేమానికి అధికనిధులు కేటాయించాల్సి రావడం వంటి వాటితోపాటు యువ జనాభా ప్రాతినిధ్యం తగ్గడంతో ఉత్పాదకతపైనా ప్రభావంచూపుతున్నట్లు భావిస్తున్నది. అందువల్లనే ఇపుడు సంతానోత్పత్తిపై చైనా అత్యధికప్రాధాన్యతనిస్తోంది.



ఇద్దరుపిల్లల్ని కనేందుకు సైతం ప్రోత్సాహకాలు పెంచింది. చైనాలో ముఖ్యంగా యువత ముందు స్థిరపడిన తర్వాతనే పిల్లల్ని కనాలన్న తాపత్రయం పెరిగిపోవడం పాలకులకు కలవరం కలిగిస్తోంది. ఇందుకోసం వివాహాలు కూడా దగ్గరుండి జరిపించే శాఖను కూడా ఏర్పాటుచేసిన చైనా ఇపుడు పిల్లల సంరక్షణ కోసం తల్లిదండ్రుల ఖాతాలలోకి ఒక్కో బిడ్డకు ఏడాదికి 500 డాలర్ల (సుమారు రూ.43వేలు) నగదు బదిలీ చేసేందుకు ప్రణాళికలు రచించింది. పిల్లలకు మూడేండ్ల వయసు వచ్చే వరకు ఈ పథకాన్ని వర్తింపచేయనున్నట్టు చైనా ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు చైనా మంత్రివర్గం పరిశీలిస్తున్నదని ప్రభుత్వ మీడియా సంస్థ సీసీటీవీ కథనం ప్రసారం చేసింది. పిల్లల పెంపకంలో భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్టు పేర్కొంది. నిరుడు చైనాలో 90 లక్షల 54 వేల మంది జన్మించారు. ఈ సంఖ్య 2016లో జననాల్లో కేవలం సగమే మాత్రమే. చైనా ప్రభుత్వం 30 ఏండ్ల పాటు ఒకరే సంతానం ఉండాలన్న విధానాన్ని అమలు చేసి 2016లో రద్దు చేసింది. చాలా మంది పెండ్లిళ్లు చేసుకోవడం లేదని, పిల్లలను కనేందుకు కూడా ఆసక్తి చూపడం లేదని, పెరుగుతున్న ఆర్థిక భారమే ఇందుకు కారణమని చైనా సర్కారు గుర్తించింది. ఈ క్రమంలో జనాభా పెంచేందుకు ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నది.

# రాష్ట్రంలో కొత్త కాలనీల్లో 41 ప్రాథమిక పాఠశాలలు ప్రారంభం

## 1,565 అడ్మిషన్లు పొందిన విద్యార్థులు

**హైదరాబాద్, జూలై 29,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాలనీల్లో ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయాలన్న ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 41 కొత్త ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేశారు. 41 ప్రాథమిక పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరినట్టు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేసిన నేపథ్యంలో పలు కాలనీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాలనీల్లో ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో జిల్లా విద్యాధికారులు రాష్ట్రంలో అదనంగా 571 పాఠశాలలను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉన్నట్టు వివరాలను పంపించారు. అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలించిన పాఠశాల విద్యశాఖ అధికారులు రాష్ట్రంలో 157 స్కూల్స్‌ను ఏర్పాటు చేయవచ్చని సూచించారు. వెంటనే ప్రారంభించాలని పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయం నుంచి డీఈవోలను ఆదేశించడంతో.. కొత్తగా ఏర్పడిన కాలనీల్లో ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించారు. 41 పాఠశాలలను ప్రారంభించగా ఇప్పటి వరకు 1,565 మంది విద్యార్థులు చేరినట్టు అధికారులు చెబుతున్నారు.



# మన్‌హట్టన్‌లో దుండగుడి కాల్పులు

## పోలీస్‌సహా ఐదుగురు మృతి

న్యూయార్క్,జూలై 29: అమెరికాలోని అత్యంత రద్దీనగరం న్యూయార్క్‌లో కాల్పుల కలకలం సృష్టించాయి. మన్‌హట్టన్‌లో ఓ దుండగుడు జరిపిన కాల్పుల్లో పోలీస్ సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అనంతరం ఆ దుండగుడు తనని తాను కాల్చుకున్నాడు. ఈ ఘటనను న్యూయార్క్ మేయర్ ఎరిక్ ఆడమ్స్ తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలకు ఎక్స్ వేదికగా సానుభూతిని వ్యక్తం చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, సెంట్రల్ మన్‌హట్టన్‌లో పలు సంస్థలకు చెందిన ప్రధాన కార్యాలయాలు ఉండటం వల్ల నిరంతంర రద్దీగా ఉంటుంది. అమెరికా కాలమాన ప్రకారం, సోమవారం సాయంత్రం 6:30 గంటలకు బుల్లెట్ ప్రూఫ్ ధరించిన ఓ దుండగుడు ఏఆర్ రైఫిల్‌తో 345 పార్క్ అవెన్యూ భవనంలోకి ప్రవేశించాడు. అనంతరం అక్కడ విచక్షణ రహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో న్యూయార్క్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అధికారితో సహా ఐదుగురు మరణించారు. కాల్పుల శబ్దానికి భయపడిన ప్రజలు భవనం నుంచి పరుగులు తీశారు. ఆ తర్వాత దుండగుడు తనని తాను కాల్చుకున్నట్లు తెలుస్తోంది. కాల్పుల సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆ ప్రాంతాన్ని అదుపులోకి తీసుకొని పరిశీలిస్తున్నారు. దుండగుడు లాస్‌వెగాస్‌కు చెందిన షేన్ తమురా (27)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అతడి దగ్గర ఉన్న రైఫిల్‌కు లైసెన్స్ ఉందని, అయితే అది గడువు ముగిసిందని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు పేర్కొన్నారు.

# సివిల్ సప్లై స్కాంలో రేవంత్, ఉత్తమ్ పాత్రధారులు

## ఇడికి ఫిర్యాదు చేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి, గంగుల కమలాకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూలై29:** రాష్ట్ర సివిల్ సప్లైస్ స్కాంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని బిఆర్ఎస్ సీనియర్ నేత పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈ కుంభకోణంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డినే ప్రధాన పాత్రధారులు అని పేర్కొన్నారు. పౌరసరఫరాల శాఖలో కుంభకోణంపై మాజీ మంత్రి గంగుల కమలాకర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి)కి ఫిర్యాదు చేశారు.అనంతరం తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. పద్దెనిమిది నెలల క్రితం జరిగిన ధాన్యం కొనుగోలు టెండర్ల కుంభకోణంపై ఇప్పటికే ఎనిమిది సార్లు ప్రెస్‌మీట్ పెట్టామని, ఇదే అంశంపై అసెంబ్లీలో తమ నేతలు కెటిఆర్, హరీశ్‌రావు లేవనెత్తినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని అన్నారు. దీనిపై హైకోర్టును కూడా ఆశ్రయించామని తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి బిడ్డర్లు ధాన్యం టన్నుకు రూ.2230 అదనంగా వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపించారని ఆరోపించారు. అక్రమంగా డబ్బులు చేరిన 187 ఖాతాల వివరాలను సేకరించామని తెలిపారు. ఇందులో మనీలాండరింగ్ జరిగిందని పేర్కొన్నారు. తాము సేకరించిన ఆధారాలతో ఇడికి ఫిర్యాదు చేశామని చెప్పారు. ఇడితో పాటు సిబిఐ, డైరెక్టరేట్ ఆఫ్ ఇంటెలిజెన్స్‌కు కూడా ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. మొత్తం 700 పేజీలకు పైగా బుక్‌లెట్ తయారుచేసి దర్యాప్తు సంస్థలకు పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కుంభకోణంలో తప్పకుండా దోషులకు శిక్ష పడుతుందని .. ఎవ్వరూ తప్పించుకోలేరని పేర్కొ న్నారు.

**అన్ని దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం: గంగుల**


ధాన్యం కొనుగోలు టెండర్లలో మొదటి నుంచి అవకతవకలు జరిగాయని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రభుత్వ ఖజానాల్లోకి రావాల్సిన డబ్బులు ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ స్కాంపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని తెలిపారు. ఈ కుంభకోణంపై ఎసిబి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

# తెర

## రంగంలోకి బ్రహ్మాస్త్ర టీమ్

ప్రముఖ దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన బ్రహ్మాస్త్ర సినిమాలోని కేసరియా పాట దేశాన్ని ఊపేసింది. మరోసారి అయాన్ తన టీంను వార్ 2 కోసం రంగంలోకి దింపారు. ఇండియన్ ఐకానిక్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ కాంబోలో వార్ 2 సినిమాని యష్ రాజ్ ఫిల్మ్స్ భారీ ఎత్తున నిర్మించింది. ఆగస్ట్ 14న రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. తాజాగా ఈ మూవీలోని ఓ డ్యూయెట్ సాంగ్ అప్డేట్ వచ్చింది. హృతిక్, కియారా మీద చిత్రీకరించే ఈ పాట కోసం తన బ్లాక్ బస్టర్ కేసరియా సంగీత బృందాన్ని రంగంలోకి దించారు అయాన్ ముఖర్జీ. వార్ 2లోని ఈ యుగళ గీతం కోసం ప్రీతమ్, అరిజిత్ సింగ్, అమితాబ్ భట్టాచార్య మళ్ళీ ఒకే చోటకు చేరారు. బ్రహ్మాస్త్రలో ఆ పాటను అలియాభట్, రణబీర్ కపూర్ మీద చిత్రీకరించారు.

త్వరలోనే వార్ 2లోని ఈ పాటను సోషల్ మీడియాలో రిలీజ్ చేసి మరింత హైప్ పెంచాలని చిత్రయూనిట్ భావిస్తోంది. వార్ 2లో హృతిక్, కియారా పాత్ర మధ్య ప్రేమను చూపించే అందమైన



ట్రాక్‌గా ఈ పాటను కంపోజ్ చేస్తున్నారట. ఇదే వార్ 2 నుంచి వచ్చే మొదటి పాట అవుతుందన్న సంగతి తెలిసిందే. థియేట్రికల్ యాక్షన్ ప్యాక్డ్ వార్ 2 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషలలో థియేటర్లలో విడుదల కానుంది.

## నెట్ వర్క్ మిస్ అయితే..

ఇరవై యేళ్ళ క్రితం ప్రేమికులు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది కామ్నా జఠల్మాని. కాస్తంత గ్యాప్ తర్వాత ఇప్పుడు కామ్నా నెట్ వర్క్ వెబ్ సీరిస్ లో ఓ కీలక పాత్రను



పోషించింది. ఇది ఆహాలో స్ట్రీమింగ్ కాబోతోంది. ప్రముఖ నటుడు శ్రీరామ్, శ్రీనివాస సాయి, ప్రియా వడ్లమాని, జామ్నా జఠల్మానీ ప్రధాన పాత్రలు పోషించిన వెబ్ సీరిస్ నెట్ వర్క్. ఈ నెల 31 నుండి ఆహాలో ఇది స్ట్రీమింగ్ కాబోతోంది. సతీశ్ చంద్ర నాదెళ్ళ దర్శకత్వంలో లావణ్య ఎన్.ఎస్., జంగం ఎం గ్రేస్ నిర్మించిన ఈ వెబ్ సీరిస్ కు శేఖర్ చంద్ర సంగీతం అందించారు. ఒక్క రోజులో జరిగే నాలుగు కథల సమాహారం ఇది. ఓ క్లిష్టమైన పరిస్థితుల్లో నెట్ వర్క్ మిస్ అయితే... ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో తెలియచెప్పే వెబ్ సీరిస్ ఇది. తాజాగా దీని ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.



## రేయింబవళ్లు ఉస్తాద్ పరుగులు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రేయింబవళ్ళు పనిచేస్తున్నారు. ఓ పక్క ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే కమిట్ అయిన సినిమాను పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ నటించిన ఖిహరిహర వీరమల్లుఖి సినిమా ఈ నెల 24న విడుదలై థియేటర్లలో సందడి చేస్తుండగానే... ఆయన ఓజీ సినిమా షూటింగ్‌ను పూర్తి చేశారు. తాజాగా ఖిఉస్తాద్ భగత్ సింగ్ సినిమా క్లయిమాక్స్‌నూ కంప్లీట్ చేశారు. భావోద్వేగాలు, యాక్షన్‌తో కూడిన ఈ క్లయిమాక్స్‌ను దర్శకుడు హరీశ్ శంకర్ అద్భుతంగా తెరకెక్కించాడని నిర్మాతలు, మైత్రీ మూవీస్ అధినేతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ చెబుతున్నారు. ఈ క్లయిమాక్స్‌కు నబకాంత కొరియోగ్రఫీ అందించారు. ఈ సీక్వెన్స్ అద్భుతంగా రావడంత పవన్ కళ్యాణ్ సైతం హర్షం వ్యక్తం చేశారు. షూటింగ్ పూర్తి అయిన తర్వాత నబకాంత టీమ్ లోని అందరికీ ఆయన ఫోటోగ్రాఫ్స్ ఇచ్చారని చిత్రబృందం తెలిపింది. గబ్బర్ సింగ్ లాంటి సూపర్ డూపర్ హిట్ సినిమా తర్వాత పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రాబోతున్న ఈ సినిమా మీద కూడా భారీ అంచనాలే ఉన్నాయి. ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లుగా నటించారు. ఇందులో ఇతర ప్రధాన పాత్రలను పార్థిబన్, కె. ఎస్. రవికుమార్, రాంకీ, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, నాగ మహేష్, టెంపర్ వంశీ తదితరులు పోషిస్తున్నారు. ఈ సినిమాకు అత్యున్నత సాంకేతిక బృందం పనిచేస్తోంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. యువ ప్రతిభావంతుడు ఉజ్వల్ కులకర్ణి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రామ్‌లక్ష్మణ్ ద్వయం, నబకాంత మాస్టర్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడిగా అయనంక బోస్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా నీతా లుల్లా, కళా దర్శకుడిగా ఆనంద్ సాయి వ్యవహరిస్తున్నారు.

## రగిలే రగిలే మొదలయ్యే యుద్ధాలే

విజయ్ దేవరకొండ, భాగ్య శ్రీ భోర్సే జంటగా జర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్‌మెంట్స్ నిర్మాణంలో రూపొందిన చిత్రం కింగ్డమ్. అనిరుద్ రవిచందర్ సంగీతం అందించాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసి ఓ రేంజ్‌లో నిల బెట్టాయి. జూలై 31న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా ప్రేఓకుల ఎదుటకు రాబోతుంది.

ఈ నేపథ్యంలో ఇటీవల తిరుపతి, హైదరాబాద్‌లలో ప్రత్యేక ఈవెంట్లు నిర్వహించి సినిమాకు మరింత బజ్ తీసకు వచ్చారు. కాగా తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి రగిలే రగిలే అంటూ సాగే థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించగా సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో ˇకింగ్‌డమ్ఠ ప్రీ రిలీజ్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.





## మిఠాయి పొట్లమే..


విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ జంటగా తమిళంలో రీసెంట్‌గా వచ్చిన చిత్రం తలైవన్ తలైవి. ఇప్పుడీ సినిమాను సర్ మేడమ్‌అనే పేరుతో తెలుగులోకి అనువదించి రిలీజ్ చేస్తున్నారు. గత వారమే రిలీజ్ కావాల్సి ఉన్న ఈ సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ నేపథ్యంలో వాయిదా వేసి ఆగష్టు1న థియేటర్లకు తీసుకు వస్తున్నారు. ఈక్రమంలో ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్ సినిమాపై మంచి స్పందనను తీసుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా ఈచిత్రం నుంచి గంటల వ్యవధిలోనే రెండు పాటలను యూ ట్యూబ్ లో రిలీజ్ చేశారు. అందులో ఒకటి మెలోడీ కాగా, మరోటి ఎమోషనల్ సాంగ్. ఈ రెండు పాటలకు రాంబాబు గోసాల సాహిత్యం అందించగా సంతోష్ నారాయణన్‌సంగీతం అందించారు. మిఠాయి పొట్లమే అంటూ సాగే పాటను శ్రీధర్ రమేశ్, పవిత్రా చారి ఆలపించగా, కన్నా నీ చూపే ఊపిరిలే అంటూ సాగే పాటను శరత్ సంతోష్ ఆలపించాడు.

## మాస్ జాతరకు ఫినిషింగ్ టచ్



మన టాలీవుడ్ మోస్ట్ ఎనర్జిటిక్ స్టార్ హీరో మాస్ మహారాజ రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు బాను భోగవరపు తెరకెక్కిస్తున్న అవైటెడ్ మాస్ చిత్రమేˇమాస్ జాతర". మళ్ళీ క్రాక్ సినిమా తర్వాత తన నుంచి వస్తున్న ప్రాపర్ కమర్షియల్ సినిమాగా మంచి అంచనాలు దీనిపై ఉన్నాయి. ప్రామిసింగ్ గ్లింప్స్ సహా మంచి ఫస్ట్ సింగిల్‌లో ప్రామిసింగ్ ఎంటర్టైన్మెంట్ ని అందించడానికి రెడీ అవుతున్న సినిమాకి మాస్ మహారాజ ఫినిషింగ్ టచ్ ఇచ్చే పనిలో ఉన్నారు. లేటెస్ట్‌గా సినిమా డబ్బింగ్‌ని ముగించేందుకు రవితేజ ఇప్పుడు డబ్బింగ్ స్టూడియోలో ఎంటర్ అయ్యారు. సో ఇవి అయ్యిపోతే ఇక అసలు మాస్ జాతర దగ్గరలోనే ఉందని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి భీమ్స్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్టైన్మెంట్స్ అలాగే ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ ఆగస్ట్ 27న సినిమా గ్రాండ్ గా విడుదలకి సిద్ధం అవుతోంది.

## నవ్వులపల్లకిలో భార్యభర్తల బాట



లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం సతీ లీలావతి. ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. భార్య, భర్త మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్‌గానే కాకుండా ఎంటర్‌టైనింగ్‌గానూ తెరకెక్కించిన ఫన్నీ ఎంటర్‌టైనర్ సతీ లీలావతి. మంగళవారం మేకర్స్ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే లావణ్య, దేవ్ మోహన్ జంట పెళ్లి చేసుకుని ఆనందంగా ఉంటుంది. కానీ నెక్ట్స్ సీన్‌లోనే దేవ్ మోహన్‌ను లావణ్య కొట్టి కట్టేసుంటుంది. వారి మధ్య జరిగే గొడవకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను టీజర్‌లో మనం గమనించవచ్చు. అలాగే భార్య భర్తల మధ్య జరిగే గొడవలో వి.కె.నరేష్, వి.టి.వి.గణేష్, సప్తగిరి, జాఫర్, మొట్ట రాజేంద్రన్ ఎందకు ఇన్ వాల్వ్ అయ్యారు. అసలు గొడవేంటి? అనే విషయాలను తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందేనంటున్నారు దర్శక నిర్మాతలు. షూటింగ్ పూర్తి చేసుకున్న సతీ లీలావత్తి సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న ప్లానింగ్ ప్రకారం మేకర్స్ సినిమాను శరవేగంగా పూర్తి చేసి సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఫీల్ గుడ్ మూవీగా అందరినీ ఆకట్టుకునేలా, అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ మూవీకి సంగీత దర్శకుడిగా మిక్కీ జే మేయర్, కెమెరామెన్‌గా బినేంద్ర మీనన్, ఎడిటర్‌గా సతీష్ సూర్య పని చేస్తున్నారు.




## కింగ్‌కు అరుదైన గౌరవం

అక్కినేని నాగార్జునను తెలుగు ప్రేక్షకులు నాగ్ అని, మన్మథుడు అని, కింగ్ అని ముద్దుగా పిలుచుకుంటూ ఉంటారు. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాల ప్రభావం వల్ల పాన్ ఇండియా ప్రేక్షకులూ అలానే అంటున్నారు. అయితే ఓ దేశంలో మాత్రం నాగార్జునను నాగ్ సమా అని పిలుస్తున్నారు. దీని వెనుక పెద్ద కథే ఉంది. కుబేర సినిమా విడుదల సందర్భంగా ఈ విషయం బయటకు వచ్చింది. కుబేర సినిమా ఇటీవల ఓటీటీలో విడుదలైన తర్వాత ప్రపంచం మొత్తం ఆసక్తిగా చూస్తోంది. అలా జపాన్ వాసులు సినిమాను చూసి తమ ఆనందాన్ని సోషల్ మీడియాలో వెలిబుచ్చుతున్నారు. సినిమా గురించి, అందులో దీపక్ పాత్రలో నాగార్జున నటన గురించి, నాగ్ గురించి ప్రత్యేకంగా రాసుకొస్తున్నారు. ఈ క్రమంలో నాగ్ సమా అని పిలుస్తుండటం గమనార్హం. దీంతో అసలు ఈˇసమ్మాఠ ఏంటి అని ఆరా తీస్తే ఆసక్తికర విషయం ఒకటి బయటికొచ్చింది. మన గౌరవం, మర్యాద ఇచ్చేటప్పుడు గారు అని అంటుంటాం కదా అలా జపనీయులు సమా అని అంటారట. జపాన్లో దేవుళ్ల, రాజులను, గొప్పవాళ్ల గురించి మాట్లాడేటప్పుడు ఆఖరులో సమా అనే పదం జోడిస్తారు. ఆ గౌరవం ఇప్పుడు నాగార్జునకు దక్కింది. దీనికి సంబంధించి జపనీయుల సోషల్ మీడియా పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇదంతా ఎక్కడ మొదలైందా అని చూస్తే.. రణబీర్ కపూర్ బ్రహ్మాస్త్ర సినిమాలో అక్కినేని నాగార్జున ఓ ప్రధాన పాత్ర పోషించారు. ఆ సినిమా జపాన్ ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకుంది. అప్పటి నుండి నాగార్జునకు అక్కడ ఫ్యాన్ బేస్ పెరిగింది. అలాˇసమ్మాఠ అనే గౌరవం కూడా యాడ్ అయింది. ఇప్పుడు కుబేర సినిమాలో నటన చూసిన తర్వాత ఆ ప్రేమ, అభిమానం, సమా ఇంకా పెరిగాయన్నమాట. రజనీకాంత్ కూలీ సినిమాలోనూ నాగార్జున నటిస్తుండటంతో ఆ సినిమా గురించి మాట్లాడుతున్నప్పుడు కూడా నాగ్ సమా అనే రాస్తున్నారు జపనీయులు.

## భయపెడుతున్న సంజు బాబా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ అలాగే రిద్ధి కుమార్ లు హీరోయిన్స్‌గా దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రమే ది రాజా సాబ్ కోసం అందరికీ తెలిసిందే. హారర్ అండ్ కామెడీ ఎంటర్టైనర్ గా ప్లాన్ చేస్తున్న భారీ చిత్రం టీజర్ తర్వాత మాత్రం మరిన్ని అంచనాలు సెట్ చేసుకుంది. మరి ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ కూడా పవర్ఫుల్ రోల్ చేస్తున్న సంగతి తెలిసిందే. టీజర్‌లో తనపై విజువల్స్ కూడా అందరినీ ఆశ్చర్యపరిచాయి. ఇక నేడు సంజయ్ పుట్టినరోజు




కానుకగా మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్‌ని విడుదల చేశారు. మరి ఇందులో సంజయ్ సంజు బాబాగా ఒక వయసు మళ్ళిన ముసలి రాజుగా మీసం మెలేస్తూ, సాలీడు గూళ్ళ నడుమ భయానకంగా కనిపిస్తున్నాడు.

ఇలా మేకర్స్ స్పెషల్ విషెస్ ని అందించారు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా టీజీ విశ్వ ప్రసాద్ అలాగే ఇషాన్ సక్సేనాలు నిర్మాణం వహిస్తున్నారు.

## ఎప్పటికీ నేను తెలుగోళ్ల బక్కోడినే

అభిమానులందు తెలుగు అభిమానులు వేరయా అని చెప్తే అతిశయోక్తి అస్సలు అనిపించదు. భాషా బేధం లేకుండా.. రంగురూపు చూడకుండా.. చిన్నా పెద్ద అస్సలు పట్టించుకోకుండా కథ నచ్చితే హిట్ చేస్తారు. హీరో నచ్చితే గుండెల్లో పెట్టుకుంటారు. ఒక్కసారి కనుక అభిమానిగా మారితే పోయేవరకు వారి గుండెల్లోనే ఉంచుకుంటారు. అది తెలుగువారి అభిమానం. అందుకే ఎన్ని ఇండస్ట్రీలో ఉన్న ఏ ఒక్క స్టార్ ను అడిగినా చెప్తారు.. తెలుగువారి అభిమానం గురించి. కేవలం హీరోలను మాత్రమే అభిమానిస్తారేమో అనుకుంటారు.

తెలుగువారికి ఎవరైనా నచ్చారు అంటే.. వారిని సింహాసనం మీద కూర్చోబెడతారు. ఒకప్పుడు మ్యూజిక్ డైరెక్టర్స్ అంటే అప్పుడప్పుడు కనిపించడం తప్ప ప్రమోషన్స్‌లో కనిపించేవారు కాదు. కానీ, ఇప్పుడు అలా కాదు.. మ్యూజిక్ డైరెక్టర్స్ డైరెక్ట్‌గా మ్యూజిక్ కన్సర్ట్ ఏర్పాటుచేసి సినిమాలోని సాంగ్స్‌ను పాడి వినిపిస్తున్నారు. అలా ప్రమోషన్స్‌లో ఎక్కువ కనిపించే మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్. కోలీవుడ్‌ను తన మ్యూజిక్‌తో షేక్ ఆడించిన అనిరుధ్ ఈ మధ్య తెలుగు సినిమాలతో బిజీగా మారాడు. తెలుగువారు అనిరుధ్‌కు ముద్దుగా బక్కోడు అని పేరు పెట్టిన విషయం కూడా తెల్సిందే. ప్రస్తుతం అనిరుధ్ మ్యూజిక్ అందిస్తున్న చిత్రాల్లో కింగ్డమ్ ఒకటి. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో ప్రమోషన్స్ షురూ చేసిన మేకర్స్ కింగ్డమ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఇక ఈ ఈవెంట్‌లో బక్కోడు.. తన హిట్ సాంగ్స్ పాడి రచ్చ రేపాడు. ఇక ఈ ఈవెంట్‌లో అనిరుధ్.. తెలుగువారు తనపై చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు తెలిపాడు. అది కూడా తెలుగు నేర్చుకొని మరీ అనిరుధ్.. వారి ప్రేమకు థాంక్స్ చెప్పుకొచ్చాడు. కింగ్డమ్ సినిమా కోసం అందరూ చాలా కష్టపడ్డాం. ముఖ్యంగా నాగవంశీ.. నా నుంచి వచ్చే ప్రతి సాంగ్ కోసం నాగవంశీ ఎదురుచూస్తూ ఉంటాడు. ఈ సినిమాలో నటించిన భాగ్యశ్రీ, సత్యదేవ్, వెంకటేష్ అందరూ చాలా బాగా చేశారు. ఇక రౌడీ హీరో విజయ్ గురించి చెప్పాలి. సాధారణంగా ఏ హీరో అయినా రిలీజ్ ఇంకో వారంలో ఉంది అంటే




వర్క్ ఫినిష్ చెయ్ అని చెప్తారు. కానీ, వీడీ నాకు పెద్ద మెసేజ్ చేశాడు. వర్క్ తో పాటు హెల్త్ కూడా ముఖ్యమే. రెస్ట్ తీసుకో అని పంపాడు. అది విజయ్ పెద్ద మనసు. కింగ్డమ్ సినిమా.. నాకే కాదు గౌతమ్‌కు, విజయ్ కు, నాగవంశీకి కెరీర్ మైల్డ్ స్టోన్ సినిమా అని చెప్పొచ్చు. ఇక ఇక్కడకు వచ్చిన అభిమానుల గురించి చెప్పాలి. 13 ఏళ్ల క్రితం నా మొదటి సినిమా 3 రిలీజ్ అయ్యింది. అప్పటినుంచి వారు నాపై ప్రేమను చూపిస్తూనే ఉన్నారు. నా తెలుగు ఫ్యామిలీ నన్ను మీ అబ్బాయిగా దత్తత తీసేసుకున్నారు. నన్ను మీ వాడిని చేసుకున్నారు. మీరు నా వాళ్లు అయ్యిపోయారు. ఎప్పటికీ నేను మీ అనిరుధ్ నే.. బక్కోడినే అంటూ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం అనిరుధ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక ఈ వ్యాఖ్యలు విన్న తెలుగు అభిమానులు బక్కోడా.. ఒక్క మాటతో గుండెలను పిండేశావ్ కదరా అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

## రొమాంటిక్‌గా తెలుసు కదా

యూత్ ఐకాన్ స్టార్ సిద్ధు జొన్నలగడ్ హీరోగా రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా తెరకెక్కుతున్న చిత్రం తెలుసు కదా. ఈ సినిమాతో కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. ఈ సినిమాను దీపావళి కానుకగా అక్టోబరు 17న రిలీజ్ చేయబోతున్నారు. మూవీ ప్రమోషన్ లో భాగంగా తాజాగా మల్లిక గంధ అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ రాయగా తమన్ సంగీతం అందించాడు. సింగర్ సిద్ శ్రీరామ్ మరోసారి తనమార్క్ చూపించారు. పాటను అద్భుతంగా పాడాడు. థమన్ మ్యూజిక్, సిద్ శ్రీరామ్ వాయిస్ పాటను ఎక్కడికో తీసుకువెళ్లింది. తంబురా, ఫ్లూట్ లాంటి ట్రెడిషనల్ వాయిద్యాలను మోడ్రన్ టచ్ లో వినిపించడం అదిరిపోయింది. సిద్ శ్రీరామ్ లిస్టులో మరో హిట్ పడినట్టే అని మ్యూజిక్ లవర్స్ అంటున్నారు. ఈ మెలోడీ సాంగ్‌లో సిద్ధు, రాశీఖన్నా మధ్య రొమాంటిక్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. కాగా ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.



## మూడు ముక్కల పవర్ పేట నుంచి నితిన్ ఔట్



పెద్ద హీరోతో సినిమా కాకపోయినా.. టాలీవుడ్‌లో గత కొన్నేళ్లుగా మాట్లాడిన, ఇప్పుడు పెద్దగా మాట్లాడని సినిమా పవర్ పేట. గుర్తొచ్చిందా ఈ సినిమా అప్పుడెప్పుడో నితిన్ – కృష్ణ చైతన్య కాంబినేషన్‌లో అనౌన్స్ అవ్వడానికి అంతా రెడీ చేసుకున్న సినిమా ఇది. చాలా రోజులు ఈ సినిమా గురించి చర్చలు జరిగాయి. ఎందుకంటే సగటు తెలుగు సినిమా స్టైల్‌కు చాలా దూరంగా ఈ సినిమా ఉంటుంది అని అప్పట్లో చెప్పుకొచ్చారు. ఇప్పుడు వివిధ పరిస్థితుల నేపథ్యంలో ఈ సినిమా చేతులు మారింది అని అంటున్నారు. అలాగే నిర్మాత కూడా మారారు అని సమాచారం. రౌడీ ఫెలో, చల్ మోహనరంగా, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలతో డిఫరెంట్ దర్శకుడు అనే పేరు తెచ్చుకున్నారు కృష్ణ చైతన్య. అయితే విజయం విషయంలో మాత్రం ఇంకా ఆశించిన ఫలితం అందుకోవడం లేదు. ఈ క్రమంలో పవర్ పేట పేరుతో ఒక కథ రాసుకున్నారు. నితిన్ హీరోగా తెరకెక్కించాలని ప్లాన్ చేశారు. బడ్జెట్ కారణాలు, నితిన్‌కు వరస ఫ్లాపులు, కృష్ణ చైతన్య సినిమాల ఫలితాలు ఇలా కొన్ని కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు వేరే హీరో, నిర్మాతతో పట్టాలెక్కించే పనిలో ఉన్నారని సమాచారం. యాత్ర, ఆనందో బ్రహ్మ లాంటి సినిమాలు తీసిన 70 ఎంఎం ఎంటర్ టైన్మెంట్స్ నిర్మాణంలో ఈ సినిమా స్టార్ట్ అవుతుంది అని చెబుతున్నారు. హీరోగా సందీప్ కిషన్ నటిస్తాడని సమాచారం. గతంలో వచ్చిన సమాచారం ప్రకారం అయితే పవర్ పేట సినిమా మూడు భాగాలుగా రావాలి. కానీ ఇప్పుడు ఒక్క పార్ట్‌గానే తీద్దాం అనుకుంటున్నారట. గుంటూరు నగరం నేపథ్యంలో ఒక గ్యాంగ్ స్టర్ బాల్యం నుంచి వయసు మళ్లే దాకా జరిగిన పరిణామాలు సినిమాలో చూపిస్తారట.. 70 ఎంఎం టర్‌టైన్మెంట్స్ టీమ్ ఐదుగురు యువ హీరోలతో సినిమా అనౌన్స్ చేసి రీఎంట్రీ స్ట్రాంగ్‌గా ఇచ్చే ఉద్దేశంలో ఉందని సమాచారం. ఈ సినిమా ఆ ఐదులో ఒకటి అని చెబుతున్నారు.



### అవతార్ 3 ట్రైలర్ ఆగయా

అవతార్ ఫైర్ అండ్ యాష్ ట్రైలర్ విడుదలైంది, విజువల్ ఎఫెక్ట్స్, యుద్ధ సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అయితే ఈ మూవీ డిసెంబర్ 19, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

# పుస్తకాల ఎటిఎమ్



అపార జ్ఞాన సంపదకు భాండాగారం. మూడక్షరాల పుస్తకం.. చారిత్రక ఆధారాల్ని సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలోనే కాదు.. మనిషి వ్యక్తిత్వాన్ని మార్చగల శక్తీ పుస్తకానికి ఉందంటారు ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి. అందుకే, ఈ తరంలో తగ్గుతున్న పఠనాసక్తిని తిరిగి పెంపొందించడానికి ప్రయోగాత్మకంగా సొంత డబ్బుతో 'ఏలూరు బుక్ నూక్స్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అది విజయవంతం కావడంతో త్వరలోనే మరో 100 ప్రదేశాలకు విస్తరించ నున్నారు. పుసనతకాలు చదవాలనే ఆసక్తి ఉన్నా.. అందరికీ లైబ్రరీకి వెళ్లే తీరిక ఉండదు. అందుకే, రోడ్డువారన ఎళ్తూనే కాసేపు ఆగి పుస్తకాలు చదివేలా నగరంలో బుక్ బాక్స్‌లను ఏర్పాటుచేశాం. భద్రత లేకుండా బహిరంగంగా పుస్తకాలు పెడితే ఉంటాయా? అసలు ఎవరు చదువుతారు? అన్నారు కొందరు. అదీ నిజమే! ఎంతని కాపలా కాస్తాం. ప్రజలు మనది అనుకోవాలి. నిజానికి పుస్తకాలు పెట్టిన తొలిరోజు రాత్రే కొందరు వాటిని మాయం చేశారు. బాధనిపించినా వెనక్కి తగ్గలేదు. తిరిగి మరికొన్నికొత్త బుక్స్ పెట్టాం. దాతలు ముందుకు రావడంతో మరికొన్ని చోట్లా ఏర్పాటుచేశాం. ఇందులో కథలు స్ఫూర్తి పుస్తకాలతోపాటు అకడమిక్, కాంపిటీటివ్ బుక్స్ కూడా ఉన్నాయి. ఇప్పుడు విద్యార్థులు, బాటసారులు.. ఇలా చాలామందే వాటినిఉపయోగించుకుంటున్నారు. ప్రజల సలహాతో ప్రస్తుతం ఇది 'ఎనీ టైమ్ బుక్' కార్యక్రమంగా మారింది. త్వరలోనే జిల్లాలోని మరో 100 ప్రదేశాల్లో వీటిని ఏర్పాటుచేయ నున్నాం అంటారు ధాత్రిరెడ్డి. □



# కేక పెట్టించిన కెక్ చీర!



పెళ్లంటేనే ఒక అద్భుతం. పెళ్లికి ముందు, తర్వాత కూడా బోలెడన్ని ఆచారాలూ, ఆర్భాటాలూ ఉంటాయి. రంగురంగుల పట్టు వస్త్రాలు, ఆహా అనిపించే విందు భోజనాలతో కనువిందుగా, కోలాహలంగా ఉంటుంది. ఆ వైభవానికి ఇంకాస్త కళాత్మకత జోడించాలనుకున్నారు అబ్బాయి తరుపువారు. కోనసీమ జిల్లా అమలాపురంలో ఒక నిశ్చయ తాంబూల వేడుకలో మగపెళ్లివారు వధువుకు అచ్చం పట్టుచీర లాంటి కేక్‌తో స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఎరుపు, జరీ బోర్డరుతో ఆకుపచ్చ చీర భేషుగ్గా ఉందనుకుంటే. దాని మీద అదనపు హంగులుగా జాకెటు ముక్క, తాంబూలం,గాజులు, గొలుసు, పసుపు, కుంకుమ భరిణెలు- టాపింగ్‌తో అబ్బురపరిచేలా ఉంది. అచ్చం పట్టుచీరను పోలిన కేకు అందర్నీ ఆకట్టుకుంది. చక్కటి మధుర జ్ఞాపకంగా, మనసులో నిలిచిపోయేలా ఉంది' అంటూ అమ్మాయి తరపువారు సంబరపడిపోతున్నారు. □

# చాకెట్లూ.. పురస్కారాలు

**చాక్లెట్.. చాలామంది చిన్ననాటి జ్ఞాపకాల్లో భాగం. బాగా నచినచందనుకోండి.. భిన్న రకాల్నీ రుచి చూడాలనుకుంటాం. అపర్ణ గొర్రెపాటి కూడా అంతే! అయితే ఆమె రుచిని ఆస్వాదించడానికే పరిమితం కాలేదు. కొత్తవాటిని సృష్టించి ఇతరులు ఆస్వాదించేలా చేయాలనుకున్నారు. అంతేనా చాక్లెటీర్‌గా విదేశాల్లోనూ గుర్తింపు పొందారు. ఈ తొలి తరం వ్యాపారవేత్త గూర్చి తెలుసుకుందాం.**



చాక్లెట్లు, క్యాండీలంటే ఇష్టపడని అమ్మాయి ఉంటుందా? నేనూ అంతే అన్నీ ప్రయత్నించేదాన్ని. బంధువుల్లో ఎవరైనా విదేశాలకు వెళ్లొస్తే చాక్లెట్లు తెచ్చే వాళ్లు. వాటి రుచి, ఫ్లేవర్లు మనకు దొరికే వాటితో పోలిస్తే భిన్నంగా తోచేవి. అయితే తయారీ ప్రయత్నించాలనుకున్నది మాత్రం మా బాబుకోసం.



మార్కెట్‌లో దొరికేవి అంతగా సంతృప్తి ఇవ్వక పోయేసరికి తయారీలో శిక్షణ తీసుకున్నా. మాది హైదరాబాద్ కుటుంబంలో అందరూ డాక్టర్లు, ప్రొఫెసర్లు, రైటర్లు, లాయర్లే. నేనూ వాళ్ల బాటలోనే నడుస్తా అనుకున్నారు. కానీ సాఫ్ట్‌స్కిల్స్ ట్రైనర్‌నయ్యా. కార్పొరేట్ ఉద్యోగులకు కమ్యూనికేషన్, లీడర్‌షిప్, టీమ్ బిల్డింగ్.. వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చేదాన్ని. ఖాళీ సమయంలో చాక్లెట్ తయారీ నేర్చుకునేదాన్ని. ఎంతగా నచ్చిందంటే సంబంధిత కోర్సులన్నీ చేయాలనిపించింది. ముంబయి, ఫ్రాన్స్‌ల్లో ప్రొఫెషనల్ కోర్సులే చేశా. ఫ్రాన్స్‌లో వంద ఏళ్లనాటి ప్రముఖ సంస్థలోనూ, బెల్జియం, అమెరికాల్లో ప్రముఖ మాస్టర్ షెఫ్‌లతోనూ పనిచేశా. ఈ అనుభవంతో సొంత సంస్థను స్థాపించాలని హైదరాబాద్‌కి వచ్చా. నా లక్ష్యం స్వచ్ఛమైన చాక్లెట్ కదా.. అందుకే ఆ అర్థమొచ్చేలా నా సంస్థకు 'జుకి' అని పేరు పెట్టా.

వ్యాపారానికి కొత్త. ప్రతిదీ నేర్చుకోవాల్సిందే. మెటీరియల్ సమకూర్చుకోవడం, మార్కెటింగ్, రిటైలింగ్ వంటివన్నీ అవగాహన తెచ్చుకోవడం అంత సులవు కాలేదు. దీనికితోడు మే సంస్థ స్థాపించగానే కొవిడ్. భవిష్యత్తేంటన్న భయం మామూలే. కానీ వెంటనే తేరుకుని ఆన్‌లైన్ సేవలు మొదలుపెట్టాం ఈ విషయంలో మా బృందం నా వెన్నంటే నిలిచింది. కాబట్టే, నిలదొక్కుకోగలిగాం. చాక్లెట్ నా దృష్టిలోఓ భావోద్వేగం, వేడుక, కళాఖండం.. అందుకే ఫ్లేవర్లు, దాని రూపరేఖలు, వాడే పదార్థాలు, బ్రెడ్, డెజర్ట్‌ల్లో వేటితో జత చేయాలి.. ఇలా ప్రతిదానిలో ప్రయోగాలు చేస్తుంటా. కేవలం తయారీ, డెజర్ట్‌లు, పేస్ట్రీల మెనూ సిద్ధం చేయడం, ప్రెజెంటేషన్‌పై దృష్టి పెట్టడమే కాదు. మా చాక్లెట్లు, ఉత్పత్తుల గురించి వినియోగదారులకు పరియం చేస్తుంటా. ఎప్పటికప్పుడు వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్‌నీ తీసుకుంటా. కాబట్టే, గ్లోబల్ లీడర్స్ సమిట్‌లో జుకి 'వరల్డ్ బెస్ట్ ఎమర్జింగ్ బ్రాండ్స్' పురస్కారం దక్కించుకుంది. 'టైమ్స్' నుంచి 2021-24 వరకు వరుసగా బెస్ట్ చాక్లెటీర్ అవార్డునీ అందుకున్నా. ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ద ఇయర్, విమెన్ అచీవర్, విమెన్ ఎంపవర్‌మెంట్ లీడర్‌షిప్ సహా ఎన్నో పురస్కారాలూ వరించాయి.

**తిరిగి ఇవ్వాలనీ...** నా ప్రయాణమేమీ సులువు కాదు. ఏళ్ల అభ్యాసం, ఎన్నో ప్రయోగాలు, వైఫల్యాలు.. ఇవన్నీ దాటుకుంటూ ముందుకుసాగా. అందుకే నాలా చాక్లెట్ల తయారీ, బేకింగ్ మీద ఆసక్తి ఉన్నవారికోసం ఏదైనా చేయాలనుకున్నా. '100 ఫోల్డ్స్ అకాడమీ' ప్రారంభించి శిక్షణనిస్తున్నా. ఆరోగ్యకరమైన, విలువలతో కూడిన నిపుణులను తయారు చేయడం నా ఉద్దేశం. దీన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లడం, జుకిని విస్తరించడం.. భవిష్యత్ లక్ష్యాలు. ఒక్కోసారి వెనక్కి చూసుకున్నప్పుడు నచినచంది చేయాలనిపించినప్పుడు వెంటనే ధైర్యంగా చేయాల్సింది అనిపిస్తుంటుంది. అందుకే ఈ తరానికి నచ్చితే తప్పక ప్రయత్నించమని చెబుతా. అలాగే, నేర్చుకోవడానికీ.. నేర్చుకుంది మర్చిపోయి, తిరిగి కొత్తది నేర్చుకోవడానికీ ఎప్పుడూ సిద్ధంగా ఉండండి. సానుకూలమైన వ్యక్తులు మీ చుట్టూ ఉండేలా చూసుకోండి. కానీ మిమ్మల్నే మీరు నమ్మడి. వైఫల్యాలు వస్తాయి. అలాగని ఆగొద్దు. వాటిని పాఠాలుగా తీసుకుంటూ ముందుకే సాగండి. అప్పుడే అసలైన విజయాలు పరిచయమవుతాయనీ సలహానిస్తుంటా.



చాక్లెట్ తయారీ ఫ్యాక్టరీల్లో ప్రొడక్షన్, ప్యాకేజింగ్ సేల్స్ అన్నింటినీ ఎక్కువగా మహిళలే చేస్తారు. అంతేకాదు, అందరికీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో చాక్లెట్లన్నీ శాకాహార పదార్థాలతో తయారుచేస్తారట. □

# ఇంట్లో మొక్కలకు వాన నీరు

**ఇంట్లో డైనింగ్ టేబుల్ లేదా కిటికీలో ఉండే ఇండోర్ మొక్కలకు ఈ సీజన్‌లో వర్షపు నీటిని అందేలా చేయొచ్చు. అలాగని భారీ వర్షంలో కాకుండా చిన్న చిన్నకులు పడే చోట వీటిని ఉంచితే అవి చక్కగా పెరుగుతాయి.**

వర్షపునీరు మొక్కలకు పలు ప్రయోజనాలనిస్తుంది. సాధారణంగా పంపు నీటిలో లవణాలు, ఖనిజాలుంటాయి. ఈ నీటిని మొక్కలకు పోయడంవల్ల ఇవన్నీ తొట్టెలలోని మట్టిలో కరిగి ఉంటాయి. ప్రత్యేకంగా కాల్షియం,



మెగ్నీసియం ఎక్కువగా చేరిపోతయాఇ. దాంతో మట్టిపై కాల్షియం కార్బొనేట్ పొర ఏర్పడుతుంది. ఫలితంగా మట్టి ఎండిపోయినట్లు అయ్యి నీటిని పీల్చుకోదు. మొక్కకు ఆక్సిజన్ అందనివ్వదు. అయితే వర్షపునీరు సహజంగా మృదువైంది. ఇది తొట్టెలో పేరుకున్న ఖనిజాలను బయటకు పంపడంలో సహచపడి, మొక్క ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. ఆకులపై ఉండే రంధ్రాలను వర్షపునీరు తెరిచేలా చేస్తుంది. దీంతో కిరణజన్య సంయోగక్రియ కోసం కార్బన్ డయాక్సైడ్, పోషకాలను తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపడేలా చేస్తుంది. దీంతో మొక్క ఎదుగుదల బాగుంటుంది.

**.. ఏం చేయాలి....**

సాధారణంగా ఇండోర్ మొక్కల తొట్టెల్లోని మట్టి చెమ్మగా ఉంటుంది. వీటిని గాలి ఎక్కువగా వీచకుండా చిన్నగా పడుతున్న వర్షంలో ఉంచితే దెబ్బ తినవు. వర్షపునీరులో ఎక్కువ ఆక్సిజన్ ఉంటుంది. దీంతో తొట్టెలో నీరు నిండపోయినా మొక్కకు అంతగా ప్రమాదం ఉండదు. అలాగని ఎక్కువ వర్షంలో లేదా ఎక్కువ సేపు మాత్రం ఇండోర్ మొక్కలను ఉంచకూడదు. అలాగేరాత్రి సమయాల్లో బయట వదిలేయకుండా ఇంట్లోకి తేవడం మంచిది. పగటిపూట వర్షం వెలిసిన తర్వాత కూడా మొక్కను బయట ఉంచకూడదు. వర్షం తర్వాత వచ్చే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల మొక్క దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఈ వర్షాకాలంలో తగినంత వర్షపాతాన్ని గుర్తించి మీ ఇండోర్ మొక్కలనూ మరింత ఆరోగ్యంగా ఎదిగేలా చేయండి. □

# నువ్వులడ్డు కుదురుగా !

**ఈ లడ్డూలు చలిలో** ఆరోగ్యాన్నీ, రుచినీ ఇస్తాయి. వీటిల్లో క్యాల్షియం, ఐరన్, పొటాషి యం, పీచు ఉంటాయి. కాబట్టి పిల్లల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి కోసం పావు కప్పు పల్లీలు, మూడోవంతు కప్పు తెల్ల నువ్వులు, పావు కప్పు కొబ్బరిపొడి, అర కప్పు బెల్లం తురుము, పావుచెంచా యాలకులపొడి, రెండు చెంచాల నెయ్యి తీసుకోవాలి. మందపాటి అడుగున్న కడాయిలో మొదట నువ్వులు , తర్వాత పల్లీలు దోరగా వేయించుకోవాలి. వాటిని చల్లారనిచ్చి.. ఈ లోపు కొబ్బరి పొడిని బంగారు రంగు వచ్చేంతవరకూ వేయించుకోవాలి. పల్లీల పొట్టు తీసి బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక పాత్రలో యాలకుల పొడి, పల్లీల పొడి, నువ్వులు వేసి కలపాలి. స్టౌపై కడాయి పెట్టి దానిలో బెల్లం తురుము వేసి నాలుగు చెంచాల నీళ్ల పోసుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగే సమయానికి నువ్వులు, ల్లీలు, కొబ్బరి, యాలకులపొడి వేసుకొని బాగా కలపాలి. చేతికి నెయ్యి రాసుకుని పొయ్యిమీద పెట్టండి. పాకం ముదిరి చక్కని లడ్డూలు వేయించిన జీడిపప్పు పలుకులు కలిపినా కూడా కరకలాడుతూ రుచిగా ఉంటాయి. □



# తేమకు బూజు పట్టనీయద్దు !

వర్షకాలంలో తడితనం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కొన్ని రకాల పదార్థాలు బూజు పడుతుంటాయి. ఇలా జరగకూడదంటే వాటిని నిల్వ చేసే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు

✦ వంటింట్లో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది, తడిదనం వల్ల ఆ వాతావరణం ఎప్పుడూ తేమగా ఉంటుంది. క్రిములు, ఫంగస్, వంటివి వృద్ధి చెందే ప్రమాదం ఉంది. కాబట్టి నిత్యావసరసరుకులు మొదలైన వాటిని తేమ లేని చోట భద్రపరచాలి అలాగే తేమ చేరకుండా మధ్యమధ్యలో, కప్‌బోర్డ్ మూలల్లో సిలికాజెల్ ప్యాకెట్లను ఉంచాలి.

✦ గోధుమ పిండి, శనగపిండి వంటివి తేమ తగిలితే పాడవుతాయి.కాబట్టి వాటిని గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరిచి అందులో కొన్ని బిర్యానీ ఆకుల్ని వేయాలి. ఈ ఆకులు ఏమాత్రం తేమ ఉన్నా పీల్చేసు కుంటాయి.



✦ బియ్యం, గోధుమలు, ఇతర ధాన్యాలను కూడా గాలి చొరబడని డబ్బాల్లో నిల్వ చేయవలసి ఉంటుంది. అలాగే వాటిలో కొన్ని వేపాకులు వేయడం వల్ల తేమ చేరకుండా ఉండటంతో పాటు పురుగులు పట్టకుండా కాపాడుకోవచ్చు..

✦. నట్స్ డ్రైఫ్రూట్స్ మొదలైన గాలి చొరబడని, పొడిగా ఉంటే గాజు జార్లలో నిల్వ చేయాలి. ఒకవేళ ఫ్రిజ్‌లో ఉంచాలనుకునే వారు జిప్‌లాక్ బ్యాగ్‌లో వేసి ఫ్రీజర్‌కి దగ్గరగా అమర్చండి. □

# అలసట తగ్గేదిలా!



ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులు.. క్షణం తీరి కుండదు.. ఒత్తిడి, అల సట.. ఈ విధంగా అల సట రాకుండా ఉండాలంటే శరీరంలో తగినంత శక్తి ఉండాలి. మరి ఆ శక్తి రావాలంటే ఏం చేయాలి?

ప్రొటీన్లు మెండుగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర కండర వ్యవస్థ దృఢమవుతుంది. దీంతో ఎలాంటి అలసట లేకుండా సునాయాసంగా పనులు చేసుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రొటీన్లు గుండె బలంగా ఉండేందుకు, రోగ నిరోధకశక్తిని పెంపొందిం చేందుకూ దోహదం చేస్తాయి. అవసరమైన మేరకు ప్రొటీన్లు లభించే ఆహారం తీసుకుంటే తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండిన భావన కూడా కలుగుతుంది.



**నట్స్...** ప్రొటీన్లతో నిండిన బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ పరిమితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయి. సలాడ్లు కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలి.

**పాలు, పాట పదార్థాలు ...** ...కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు తగ్గటానికి తద్పడతాయి. ఈ క్రమంలో తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలను తీసుకోవాలి.



**సోయాబీన్స్..** సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మెతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. మామూలు పాలలో మాదిరిగానే సోయా పాలలోనూ ప్రొటీన్ ఉంటుంది. అయితే ఇవి కొంతమంది పడకపోవచ్చు. అలాంటి తీసువకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.


✦. అలాగే బఠానీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది.

✦ చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి.

✦ ఇతర మాంసాహార పదార్థాల్లో కూడా ప్రొటీన్లు దండిగా ఉంటాయి. అయితే వీటిల్లో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మితంగానే తినాలి. ఈ క్రమంలో చర్మం తీసేసిన చికెన్ తీసుకోవడం మంచిది. అలాగే కోడి గుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది.కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు, గుండెజబ్బు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సలహా మేరకే ఎన్ని గుడ్లను తినొచ్చో నిర్ణయించుకోవాలి. □



# అందచందాలకు బాదం!



బాదం పప్పులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే బాదం నూనెలో కూడా అందానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్'ఇ' మెనోశ్చాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలలు, మాంసకృత్తులు, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు అందాన్ని ఇనుమడింపజేస్తాయి. మరి బాదం నూనె వల్ల కలిగే సౌందర్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

❖ జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం, ఆలివ్ నూనెల్ని సమపాళ్లలో తీసుకొని కలిపి.. ఈ మిశ్రమంతో కుదుళ్లను మర్దనచేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండుసార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.



❖ స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మర్దన చేసుకోవాలి. ఇందులోని పోషకాలు చర్మానికీ తేమనందిస్తాయి.

❖ కళ్ల కింద నల్లటి వలయాలు ఇబ్బంది పెడుతున్నాయా? అయితే రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెనుకళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మార్పుక కనిపిస్తుంది.

❖. చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.

❖ దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది

❖బాదం నూనె సహజసిద్ధమైన సన్‌స్క్రీన్‌లా పనిచేస్తుంది. ఎండ వల్ల కమిలిన చర్మాన్ని సహజ రంగులోకి తీసుకొస్తుంది. పొడిబారి గరుకుగా మారిన చర్మానికి, పగిలిన మడమలకు ఈ నూనెను పట్టించి బాగా మర్దన చేస్తే మార్పు కనిపిస్తుంది. □

# తులసి దళం విశిష్టత!



మహిళలు భక్తి శ్రద్ధలతో తులసి మాతను పూజిస్తారు. ఈ తులసి శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైనది. అందుకే శ్రీ మహా విష్ణువును పూజించడానికి తులసిదళం ఉపయోగిస్తారు. దేవతారాధనలో తులసి ఎంతో విశిష్టమైన స్థానం వున్నది. తులసి మొక్కలు పెరటిలో పెంచుతారు. అక్కడ పవిత్రంగా ఉంచాలి. అపరిశుభ్రత ఉండరాదు. తులసి ఆకులను మాత్రమే తుంచాలి. కొమ్మలను విరువకూడదు. పవిత్రమైన మొక్క తులసి మొక్కగా భావించాలి. సమస్త తీర్థాలు, పవిత్ర నదులు, దేవతలు అందరూ తులసి దళాల్లోనే నివసిస్తారు. అనిపురాణాలు చెబుతున్నాయి. గోదాదేవి కళ్యాణం తులసి అలంకరణతోనే జరగడం విశేషం. గంగానదిలో స్నానం చేస్తే ఎంత ఫలితం కలుగుతుందో అంతట ఫల తులసిని పూజిస్తే కలుగుతుంది. పెళ్లికాని యువతులు తులసికోటని ప్రతి నిత్యం పూజిస్తే చక్కటి ఫలితం లభిస్తుంది. తులసి పరిమళం పవిత్రంగా ఉంటుంది. భక్తి శ్రద్ధలతో తులసిని పూజిస్తే చేసిన పాపాలన్నీ పోతాయి ఓమ్‌నమో నారాయణాయ అని తలచి తులసి ఆకు తుంచాలి. తులసి కోట వద్ద సంధ్యా దీపం వెలిగిస్తే శివకేశవులు కొలువుంటారు. శ్రీ కృష్ణుడు, శ్రీ మహావిష్ణువు ఆరాధనలో తులసి దళం వాడకం విశిష్టమైనది. తులసి దళం ప్రాముఖ్యత గురించి విష్ణుపురాణంలో వివరించడం జరిగింది. అనవసరంగా ఎప్పుడు పడితే అప్పుడు తులసి దళాలు తుంచరాదు. పవిత్రమైన తులసి దళాలు తిరుమల శ్రీవారి అలంకారములలో తులసి దళం ఉపయోగిస్తాం. ఇంటి వాకిట తులసి కోట కళకళ లాడుతూ ఉండాలి. ప్రతి నిత్యం అలికి ముగ్గు వేసి పరిశుభ్రత పాటించాలి. ఆయుర్వేదం లో తులసి ప్రాముఖ్యత



అద్భుతంగా వివరించారు. రోజూ రెండు తలసి ఆకులనుతింటే మంచిది ఆరోగ్యకరం.

- ఎల్. ప్రఫుల్ల చంద్ర.

ఆధ్యాత్మికం

# ఐదో టి20లో వెస్టిండీస్ చిత్తు

## సిరీస్ వైట్‌వాష్ చేసిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ పర్యటనను ఆస్ట్రేలియా అద్భుతమైన విజయంతో ముగించింది. సెయింట్ కిట్స్ వేదికగా మంగళవారం వెస్టిండీస్‌తో జరిగిన ఐదో టీ20లో 3 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపొందింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌ను కంగారులు వైట్ వాష్ చేశారు. ఆఖరి టీ20లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కరేబియన్ జట్టు



19.4 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌట్ అయింది. విండీస్ బ్యాటర్లలో విధ్వంసకర బ్యాటర్ షిమ్రాన్ హైట్‌మైర్ (31 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 52) టాప్ స్కోరర్‌గా నిలవగా, షెర్ఫెన్ రూథర్ ఫర్డ్ (35) హోల్డర్ (20) రాణించారు. ఆసిస్ బౌలర్లలో ద్వార్షుయిస్ 3 వికెట్లు పడగొట్టగా, నాథన్ ఎల్లీస్ 2 వికెట్లు సాధించారు. వీరిద్దరితో పాటు, మాక్స్‌వెల్, జంపా, అబాట్, హార్డీ తలా వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 171 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 7 వికెట్లు కోల్పోయి 17 ఓవర్లలోనే ఛేదించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మిచెల్ ఓవెన్ (37) టాప్ స్కోరర్‌గా నిలవగా, గ్రీన్ (32), హార్డీ (28 నాటౌట్), డేవిడ్ (30) రాణించారు. విండీస్ బౌలర్లు మరోసారి ఆస్ట్రేలియా బ్యాటర్లను కట్టడి చేయలేకపోయారు. అకిల్ హోస్సేన్ ఒక్కడే 3 వికెట్లు పడగొట్టి ఫర్వాలేదనిపించాడు. హోల్డర్, జోషఫ్ తలా 2 వికెట్లు సాధించినప్పటికీ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. కాగా ఆస్ట్రేలియా చేతిలో వెస్టిండీస్ టెస్టు టీ20 సిరీస్‌లోనూ వైట్ వాష్ అయింది.


## మహిళల యూరో ఫుట్‌బాల్..

# విజేతగా ఇంగ్లండ్



## 3-1తో స్పెయిన్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** యూరో ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ మహిళల జట్టు టైటిల్‌ను నిలబెట్టుకుంది. హోరాహోరీ తుది పోరులో ఇంగ్లండ్ జట్టు పెనాల్టీ షూటట్‌లో 3-1తో స్పెయిన్‌పై విజయం సాధించింది. చివరి వరకూ పోటా పోటీగా పోరాడిన స్పెయిన్ పెనాల్టీ షూటౌట్‌లో అనూహ్యంగా చిత్తయింది. కేవలం ఒకే ఒక్క స్ట్రయికర్ గోల్ చేయడ గమనార్హం. మరోవైపు ఇంగ్లండ్ బృందంలో ఇద్దరు బంతిని లక్ష్యాన్ని చేర్చడంలో విఫలంకాగా, ముగ్గురు గోల్స్ చేశారు. అంతకు ముందు నిర్ణీత సమయం ముగిసే సరికి ఇంగ్లండ్, స్పెయిన్ జట్లు 1-1 స్కోరుతో సమ ఉజ్జీలుగా నిలిచాయి. ముందుగా స్పెయిన్ శిబిరం నుండి గోల్ నమోదైంది. తొలి అర్ధభాగంలోనే మరియాన కాల్డెంటె (25వ నిముషంలో) గోల్ చేసి జట్టుకు శుభారంభాన్ని అందించింది. 1-0తో ఆధిక్యంతోనే ప్రథమార్థాన్ని ముగించింది. ద్వితీయార్థం మొదలవగానే ఇంగ్లండ్ ప్లేయర్లు దాడులకు పదును పెట్టారు. ఈ క్రమంలో అలెసియా రుసో (57వ నిముషంలో) గోల్ చేసి స్కోరును 1-1తో సమం చేసింది. తర్వాత ఇరుజట్ల ప్లేయర్లు ఎంతగా శ్రమించినా ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. నిర్ణీత సమయంలో ఫలితం తేలకపోవడంతో అదనపు సమయం ఆడించారు. అయినా స్కోరులో ఏ మార్పు లేకపోవడంతో పెనాల్టీ షూటౌట్ అనివార్యమైంది. ఇక్కడ తొలి షాట్ నుంచే డ్రా మొదలైంది. స్పెయిన్ ఒకటే గోల్ చేసినా, మొదట కిక్ మొదలుపెట్టిన ఇంగ్లండ్ జట్టులో బెతన మీడ్ విఫలం కావడంతో గెలిచేందుకు ఆఖరి షాట్ గోల్ దాకా వేచి చూడక తప్పలేదు. స్పెయిన్ తరపున ప్యాట్రిసియా గూజారో గోల్ కొట్టడంతో నిర్ణీత సమయం మ్యాచ్‌లానే 1-0తో షూటౌట్‌లోనూ తొలుత పై చేయి సాధించింది. అయితే ఇంగ్లండ్ ప్లేయర్లు అలెక్స్ గ్రీన్‌వుడ్, నియామి చార్లెస్‌లు వరుసగా షాట్లు కొట్టడంతో రేసులో పడింది. మరోవైపు స్పెయిన్ మరియానా, ఐతాన బోన్‌మటి విఫలం కావడంతో ఇంగ్లండ్ అనూహ్యంగా 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చివరకు 3-1తో ఫలితం రావడంతో స్పెయిన్ చివరి షాట్ తీసుకోలేదు. కాగా 2022లో జరిగిన అమ్మాయిల యూరోలోనూ ఇంగ్లండే ఛాంపియన్‌గా నిలిచింది.





**న్యూఢిల్లీ:** అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారతదేశానికి చెందిన హార్దీప్ 110 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో ఫైనల్‌కు చేరుకుని, భారతదేశానికి తొలి పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో 16 ఏళ్ల భారత ఆటగాడు సెమీఫైనల్లో టర్కీకి చెందిన ఎమ్రుల్లా కాప్కాన్‌ను 4-2 తేడాతో ఓడించి బంగారు పతక పోరులో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు. హార్దీప్ అంతకుముందు క్వాలిఫికేషన్ రౌండ్‌లో కజకిస్తాన్‌కు చెందిన బక్తూర్ సోవెత్ఖాన్‌పై 2-0 తేడాతో విజయం సాధించి తన ప్రచారాన్ని ప్రారంభించాడు. ఆ తర్వాత అతను 16వ రౌండ్‌లో పోలాండ్‌కు చెందిన మాట్యూజ్ జరోస్లా టోమెల్కాను 4-2 తేడాతో ఓడించి, క్వార్టర్ ఫైనల్స్‌లో ఉక్రెయిన్‌కు చెందిన అనటోలి నోవాచెంకోపై టెక్నికల్ ఆధిపత్యం ద్వారా 9-0 తేడాతో విజయం సాధించాడు. ఇక భారత్‌కే చెందిన ఆదిత్య గుప్తా (55 కిలోల గ్రీకోరోమన్) మరియు అనుజ్ (65 కిలోల గ్రీకోరోమన్) వారి వారి వెయిట్ కేటగిరీల కాంస్య పతక పోటీల్లోకి ప్రవేశించారు. వారిద్దరూ తమ తమ సెమీ ఫైనల్స్‌లో ఓడిపోగా, ఇప్పుడు పోడియంపై మూడవ స్థానం కోసం పోరాడనున్నారు. కిర్గిజాస్తాన్‌కు చెందిన అల్భమ్ అబ్దిరాసులోవ్‌తో మంగళవారం జరిగిన హోరాహోరీ పోరులో గుప్తా 5-6 తేడాతో ఓడిపోగా, జార్జియాకు చెందిన ఎరెక్లే టావ్‌బెరిడ్జ్ చేతిలో అనుజ్ 1-9 తేడాతో ఆధిపత్యాన్ని సాధించాడు. ఈ ఛాంపియన్‌షిప్ ప్రారంభ రోజున పోటీలో ఉన్న ఇతర భారతీయులలో, ఆదిత్య జాదవ్ 48 కిలోల గ్రీకో రోమన్ క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన కైసీ యమమోటో చేతిలో 0-8 తేడాతో ఓడిపోయాడు. మరోవైపు, పురుషుల 80 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో సమర్త్ గోవేకర్, టర్కీకి చెందిన ఇస్మాయిల్ బెరెకెట్ చేతిలో 0-11 ఓటమితో అర్హత రౌండ్‌లోనే తన ప్రచారాన్ని ముగించాడు.

# చివరి మ్యాచ్ డ్రా అయితే..

## టెస్ట్ ట్రోఫీ విజేత?

### లాస్ట్ టైమ్ విన్నర్‌కే ఛాన్స్

### 31న ఇంగ్లండ్‌తో భారత్ తుది పోరు



**న్యూఢిల్లీ:** భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య ఆండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. రెండు జట్ల మధ్య ఈ సిరీస్ చాలా ఉత్కంఠ దశకు చేరుకుంది. ఇప్పటి వరకూ జరిగిన 4 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉంది. ఇప్పుడు చివరి మ్యాచ్ ఈ నెల 31 నుంచి లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ ఫలితం సిరీస్‌ను నిర్ణయిస్తుంది. కానీ ఈ సిరీస్ డ్రాగా ముగిస్తే, ట్రోఫీ ఎవరికి లభిస్తుందనేది ఆసక్తికరమైంది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లూ ఉత్కంఠభరితంగా సాగాయి. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌ను ఇంగ్లాండ్ గెలుచుకుంది. రెండవ మ్యాచ్‌లో, టీమ్ ఇండియా విజయం సాధించింది. కానీ ఇంగ్లాండ్ మూడవ మ్యాచ్‌ను గెలిచి 2-1 ఆధిక్యంలో ఉంది. టీమిండియా నాల్గవ మ్యాచ్‌ను డ్రా చేసుకుని ఉండవచ్చు. కానీ, అది ఇంకా వెనుకబడి ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్ జట్టు సిరీస్ గెలవడానికి ఇంకా ఒక డ్రా మాత్రమే అవసరం. మ్యాచ్ గెలిస్తే, విజయ తేడా 3-1 అవుతుంది. మరోవైపు, టీం ఇండియా ఇప్పుడు ఈ సిరీస్ గెలవదు. కానీ, డ్రా చేసుకునే అవకాశం చాలా ఎక్కువ. 5వ టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు గెలిస్తే, సిరీస్ డ్రాగా ముగుస్తుంది. కానీ మ్యాచ్ డ్రా అయినప్పటికీ, టీం ఇండియా సిరీస్‌ను కోల్పోతుంది. ఇటువంటి పరిస్థితిలో, రెండు జట్ల మధ్య సిరీస్ 2-2తో డ్రాగా ముగిస్తే, ట్రోఫీ ఇంగ్లాండ్‌లోనే ఉంటుందా లేదా టీం ఇండియాతో కలిసి భారత్‌కు వస్తుందా అనేది ప్రశ్న. రెండు జట్ల మధ్య టెస్ట్ సిరీస్ డ్రా అయినప్పుడు, చివరిసారి ఈ ట్రోఫీని గెలుచుకున్న జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. ఇటువంటి పరిస్థితిలో, భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ గురించి మాట్లాడుకుంటే, దీనిని గతంలో పటౌడి ట్రోఫీ అని పిలిచేవారు. ఈ సిరీస్ చివరిసారిగా 2021-22 సంవత్సరంలో జరిగింది. అప్పుడు ఈ సిరీస్ డ్రాగా ముగిసింది. గతంలో ఈ సిరీస్ 2018లో జరిగింది. అప్పుడు ఇంగ్లాండ్ 4-1తో గెలిచింది. అప్పటి నుంచి ఈ ట్రోఫీ ఇంగ్లాండ్ వద్దే ఉంది. ఈసారి కూడా సిరీస్ డ్రా అయితే, అది ఇంగ్లాండ్ వద్దనే ఉంటుంది. ఈ లెక్కన ఈ 5వ మ్యాచ్‌లో గెలిచినా, ఓడినా ఇంగ్లండ్‌కే ట్రోఫీ దక్కుతుంది.

## మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో..

# అగ్రపీఠంలో ఇంగ్లండ్ కెప్టెన్ సీవర్



### దిగజారిన టీమిండియా స్టార్ స్మృతి

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ అగ్రస్థానానికి ఎగబాకింది. గత ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉన్న సీవర్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని టాప్ ప్లేస్‌కు చేరింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో పలు కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఇంత వరకూ టాప్ ర్యాంక్‌లో ఉన్న టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధన ఈ ర్యాంకింగ్స్‌లో కిందికి పడిపోయింది. భారత్‌తో ముగిసిన సిరీస్‌లో రాణించడంతో సీవర్ అత్యున్నత స్థానానికి చేరింది. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ భారత్ చేతిలో 1-2 తేడాతో ఓడినా, సీవర్ 3 మ్యాచ్‌ల్లో 53.33 సగటున 160 పరుగులు చేసి సత్తా చాటింది. మూడో వన్డేలో సీవర్ ఆడిన 98 పరుగుల ఇన్నింగ్స్ ఆమెకు టాప్ ర్యాంక్‌ను కట్టబెట్టింది. ఇక సీవర్ కంటే మెరుగ్గా రాణించకపోవడంతో స్మృతి టాప్ ప్లేస్‌ను కోల్పోయింది. ఈ సిరీస్‌లో 3 ఇన్నింగ్స్‌ల్లో 115 పరుగులకే పరిమితమై రెండో స్థానానికి దిగజారింది. ఇక టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ భారీ జంప్ కొట్టింది. ఇంగ్లండ్‌తో మూడో వన్డేలో రికార్డు సెంచరీ బాదిన ఆమె ఏకంగా 10 స్థానాలు మెరుగుపర్చుకుని 11వ స్థానానికి ఎగబాకింది. అలాగే భారత్ బ్యాటర్లలో జెమీమా రోడ్రిగెజ్ కూడా రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి చేరింది. ఇక బౌలర్ల విషయానికి వస్తే ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ బౌలర్లకు సానుకూల ఫలితాలు రాలేదు. స్పిన్నర్ దీప్తి శర్మ నాలుగో స్థానాన్ని నిలబెట్టుకోగా, ఆమె తర్వాత స్నేహ్ రాణా మెరుగైన స్థానంలో (21) ఉంది. సోఫీ ఎక్లిస్టోన్, యాష్ గార్డనర్, మెగన్ షట్ టాప్-3 బౌలర్లుగా కొనసాగుతున్నారు.

# వాణిజ్యం

# టిసిఎస్‌లో సీనియర్ల నియామకాల్లేవ్..

**ముంబై, జూలై 29:** టెక్ దిగ్గజం టీసీఎస్ సీనియర్ల నియామకాలను నిలిపేసినట్లు వార్తలొస్తున్నాయి. దీంతోపాటు వార్షిక వేతనాల పెంపును ఆపినట్లు కూడా కొన్ని కథనాలు వెలువడ్డాయి. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు సంస్థ సీఈవో కె.కృతివాసన్ ప్రకటించిన సమయంలో ఈ విషయం ప్రచారంలోకి రావడం గమనార్హం. ప్రస్తుతం ఐటీ రంగంలో డిమాండ్ తగ్గడం, కృత్రిమ మేధ నుంచి ముప్పు పొంచి ఉండటం వంటి అంశాలు ఉద్యోగాలపై ప్రభావం చూపిస్తున్నాయి. పరిశ్రమలో పెద్ద కంపెనీగా ఉన్న టీసీఎస్ పాటించే వ్యూహాలను సాఫ్ట్‌వేర్ రంగంలోని ఇతర సంస్థలు కూడా అనుసరించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే నియమించుకొన్న సీనియర్లను కూడా జాయిన్ చేసుకోవడంలో జాప్యం చేస్తోంది. ఇక పుణె, హైదరాబాద్, చెన్నై, కోల్‌కత్తాలోని బెంచ్‌పై నియమిత కాలం కంటే ఎక్కువగా ఉన్న సిబ్బందిని తొలగించే ప్రక్రియను మొదలుపెట్టింది. ఇప్పటికే ఉద్యోగులు 35 రోజులకు మించి బెంచ్‌పై ఉండకూడదనే నియమాన్ని అమలుచేస్తోంది. ఇక కంపెనీలోని పరిణామాలపై ఆ సంస్థ ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. టీసీఎస్ చేపట్టిన వాటిల్లో మధ్య, సీనియర్ స్థాయి లేఆఫ్‌లే కంపెనీకి రూ.2,400నుంచి రూ.3,600 కోట్ల వరకు ఆదా చేయనున్నాయి. కాకపోతే ఈ లేఆఫ్‌లను ఒక్కసారిగా కాకుండా.. మెల్లగా ఓ క్రమపద్ధతిలో అమలు చేస్తామని సీఈవో వెల్లడించారు. టీసీఎస్ కంపెనీ ఉద్యోగుల్లో 2





శాతం ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దాదాపు 12వేలకు పైగా ఉద్యోగాలకోత నిర్ణయంపై కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. మొత్తం పరిస్థితిని కేంద్రం నిశితంగా గమనిస్తోందని, టెక్‌కంపెనీతో టచ్‌లో ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. గతఏడాదికి పైగా వ్యవధిలో కంపెనీషేరు 30శాతం కుంగింది. నిఫ్టీసూచీలోని ఐటీషేర్లలో ఇదే బలహీనంగా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

# దివాలాకు 'బ్లూస్మార్ట్'





**ముంబయి, జూలై 29:** విద్యుత్ ట్యాక్సీ ఆపరేటర్ బ్లూస్మార్ట్ దివాలా ప్రక్రియను ప్రకటించింది. సుపరిపాలన, భద్రతాపూర్వక నిర్వహణపై లోపాలు తలెత్తడంతో సంస్థ దివాలాను ప్రకటించింది. నిందితుడయిన సహ వ్యవస్థాపకుడు వాహన కొనుగోళ్లకు సంబంధించిన నిధులు దుర్వినియోగంచేసిన ఆరో పణలు రావడం, ఆపై చట్టపరమైన దర్యాప్తులు జరగడంతో సంస్థ ఆర్థికపరిస్థితి దెబ్బతిన్నది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఇటీవల తన రూలింగ్‌లో ఎన్సీఎల్‌టీ దివాలా నిపుణులు, తాత్కాలిక పరిష్కార వృత్తినిపుణులు కూడా బ్లూస్మార్ట్ ఆపరేషన్లు తీసుకోవాలని ఆదేశించడంతో ఇపుడు కంపెనీ దివాలాప్రక్రియ వేగవంతం అయింది. అలాగే కంపెనీ ప్రమోటర్లు, యాజమాన్యం కూడా దివాలాప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని, దివాలా ప్రణాళిక పూర్తిగా ఖరారయ్యేంత వరకూ నిపుణులకు సహకరించాలని ఆదేశించింది. జాగ్గీ బ్రదర్స్ ఆధ్వర్యంలోబ్లూస్మార్ట్ మొబిలిటీ ఏర్పాటయింది. ఇదే కంపెనీ జెన్‌సోల్ ఇంజనీరింగ్‌ను కూడా ప్రమోట్‌చేసింది. ఒక పబ్లిక్ లిస్టెడ్ సోలార్ ఇంజనీరింగ్ సంస్థ అయిన బ్లూస్మార్ట్ దివాలాకు రావడం కూడా కార్పొరేట్ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. ఎన్‌సిఎల్‌టీ బెంచ్‌కూడా జెన్సోల్ ఇంజనీరింగ్‌పై దివాలాప్రక్రియకు గత జూన్‌లోనే ఆమోదం తెలిపింది. జెన్సోల్‌కోసం పరిష్కార నిపుణుడిని కూడా నియమించారు. జెన్‌సోల్ ఇటీవలే ఢిల్లీ, ఎన్‌సిఆర్, బెంగళూరు నగరాల్లో సుమారు నాలుగువేల వాహనాలను లీజుప్రాతిపదికన నడుపుతోంది. వాటిని నెలవారీ అద్దెప్రాతిపదికన నామమాత్రపు బేస్‌ధరను చెల్లించేవిధంగా ఒప్పందం కింద వాహనాలు నడుపుతోంది. 2023లో బ్లూస్మార్ట్ మొబిలిటీ 15 కోట్లు నిధులు ఎన్సీడీలద్వారా సమీకరించింది. మార్చి 31నాటికి 64 లక్షల బకాయిలు ఉన్నాయి. ఏప్రిల్ 30వ తేదీనాటికి బకాయి చెల్లింపులు 63 లక్షలు కూడా చెల్లించలేక పోయింది. వివిధ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా సుమారు రూ.100 కోట్ల నిధులను సమీకరించినట్లు తెలుస్తోంది. చెల్లింపుల్లో బ్లూస్మార్ట్ నుంచి వస్తున్న విపరీత జాప్యం, ఆర్థికపరమైన అడ్డంకులు, కార్పొరేట్ దివాలాకు దారితీసాయనే కార్పొరేట్ వర్గాల్లో చర్చనడుస్తోంది.

# స్టాక్ సూచీలకు రియాల్టీ, ఫార్మా మద్దతు

**ముంబై, జూలై 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారాన్ని లాభాలతో ముగించాయి. వరుసగా మూడు రోజులుగా కొనసాగుతోన్న నష్టాలకు బ్రేక్ పడింది. రియాల్టీ, ఫార్మా రంగాలు సూచీలకు మద్దతుగా నిలిచాయి. ఉదయం 80,973.25 పాయింట్ల వద్ద సెన్సెక్స్ ప్రారంభమై, ఇంట్రాడేలో 80,665కు పడిపోయింది. చివరికి సెన్సెక్స్ 446పాయింట్లు పుంజుకొని 81,328 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 140 పాయింట్ల లాభంతో 24,821 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 15 పైసలు తగ్గి రూ.86.82గా ఉంది. జియో ఫైనాన్షియల్, లార్సెన్ అండ్ టూబ్రో, రిలయన్స్, ఏసియన్ పెయింట్స్, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటి, మెటల్, రియాల్టీ రంగాలపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపించడం ఈ లాభాలకు కారణమైంది. మార్కెట్ అస్థిరతను అంచనా వేసే విఐఎస్ సూచి 2.9శాతం పడిపోయింది. యుఎస్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభం అవుతాయనే సంకేతాలు ఈక్విటీ మార్కెట్లపై ప్రభావం చూపించాయి.



# మరింత వేగంగా ఐటీఆర్ రిఫండ్‌లు!

**న్యూఢిల్లీ, జూలై 29:** ఐటీ రిఫండ్‌లు వేగం పుంజుకొంటున్నాయి. దీంతో, ఐటీ రిటర్నులు దాఖలు చేసి రిఫండ్‌ల కోసం నెలలు, రోజుల తరబడి ఎదురుచూపులు ఇక గతమే. ఎందుకంటే ఇప్పుడు అత్యంత వేగంగా రిఫండ్‌లు జారీ అవుతున్నాయి. ఈ ఏడాది పలువురు పన్ను చెల్లింపుదారులు తాము ఐటీ రిటర్నులు ఫైల్ చేసిన కేవలం 4గంటల వ్యవధిలోనే రిఫండ్‌లు పొందినట్లు చెబుతున్నారు. ఈ పరిణామం ఐటీఆర్ ప్రాసెసింగ్ విషయంలో పెను మార్పేనని చెప్పొచ్చు. 12ఏళ్ల క్రితం ఐటీ రిఫండ్‌లు పొందడానికి 90 రోజుల కంటే ఎక్కువ సమయం పట్టేది. కానీ, ఇప్పుడు డిజిటల్ రంగంలో మార్పులతో ఐటీఆర్‌ల ప్రాసెసింగ్ ప్రక్రియ వేగవంతం కావడంతో ఆ సమయం రోజుల నుంచి గంటలకు తగ్గతుండటం పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించే అంశం. నోయిడాకు చెందిన అరుణ్ ప్రకాశ్ అనే వ్యక్తి ఐటీశాఖ ఈఫైలింగ్ పోర్టల్‌లో ఫారం 1 ద్వారా తన రిటర్న్ దాఖలు చేసినకేవలం 4గంటల్లోనేరిఫండ్ పొందినట్లు వెల్లడించారు. నేను సాయంత్రం 5.30గంటల సమయంలో నా రిటర్న్ దాఖలు చేశా. అదేరోజు రాత్రి 9.02 గంటలకు రిఫండ్ నా బ్యాంకు ఖాతాలో జమ అయింది అని పేర్కొంటూ సంబంధిత సమయాన్ని సూచించేలా స్క్రీన్‌షాట్‌ను షేర్ చేశారు. అలాగే, పన్నుల రంగంలో నిపుణుడు దీపక్ వర్మ మాట్లాడుతూ, తన క్లయింట్లలో చాలా మంది ఐటీఆర్ దాఖలు చేసిన అదేరోజు రిఫండ్ అందుకున్నట్లు చెప్పారు. ఇది ఐటీ శాఖ డిజిటల్ సామర్థ్యానికి గొప్ప ఉదాహరణగా పేర్కొన్నారు. అయితే, ఐటీ రిటర్నులు దాఖలు చేసిన వారిలో ఎక్కువ మందికి ఇలా గంటల వ్యవధిలోనే రిఫండ్‌లు వస్తున్నాయా, లేదా? అన్న అంశంపై మాత్రం సమాచారం లేదు.





# రూ.2838 కోట్లకు 'లెన్స్‌కార్ట్' ఐపిఒ

**ముంబయి, జూలై 29:** ఐపిఒకు వస్తున్న లెన్స్‌కార్ట్ మొత్తం కంపెనీ విలువలను రూ.10,891 కోట్లుగా నిర్ధారించిన వ్యవస్థాపకుడు పియూష్ బన్సాల్ కంపెనీ ఐపిఒ ద్వారా 2150 కోట్ల నిధులను సమీకరించేందుకు నిర్ణయించారు. 13.22 కోట్ల వాటాలను ఆఫర్‌ఫర్‌సేల్ పద్దతిలో విక్రయించాలని నిర్ణయించారు. బన్సాల్ ఇతర ఇన్వెస్టర్ల మధ్య వాటాల బదలీ రూ.52 చొప్పున బదలీకి కూడా నిర్ణయం జరిగింది. ఆఫర్‌ఫర్‌సేల్ కింద ఈ బదలీ రూ.688 కోట్లు అని తేలింది. బన్సాల్‌తో పాటు ప్రస్తుత వ్యవస్థాపకులు వాటాల్లో మొత్తం 1.53 శాతం వాటాలు కూడా ఒఎఫ్ఎస్‌లో ఉంటాయి. కంపెనీ మొత్తం విలువల్లో ఇష్యూ వాటా 26శాతంగా ఉంటుందని అంచనా. బన్సాల్‌కు వాటా విక్రేతలు రూ.52 చొప్పున సెబీవద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలుకు ముందే బదలీ చేసారు. ఈ మొత్తమే రూ.688 కోట్లుగా ఉంది. దీనితో మొత్తం ఐపిఒ సొమ్ము రూ.2838 కోట్లు అని అంచనా వేసారు. గడచిన మూడేళ్లగా లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ 2943 కోట్లు ఈక్విటీనిధులను ఇన్వెస్టర్ల నుంచి సమీకరించింది. ప్రాధాన్యత షేర్ల బదలాయింపు, ఐపిఒ వంటి వాటికి ముందే ప్రమోటర్ల గ్రూపునకు 20శాతం వాటాలునానయి. ఈ వాటాల బదలీ అనం తరం ఐపిఒ తర్వాత ప్రమోటర్ల వాటా కంపెనీలో 7.83 శాతా నికి తగ్గుతుంది. కంపెనీ 82.81 కోట్ల ప్రాధాన్యత వాటాలను 85.84 ఈక్విటీ వాటాలుగా బదలాయించనున్నది. ఐపిఒ ద్వారా వచ్చిన నిధుల్లో 272.62 కోట్లనిధులను కంపెనీ సొంత స్టోర్లకు కేటాయిస్తోంది. లీజు చెల్లింపులకు 591.44కోట్లు, టెక్నాలజీ, క్లౌడ్ ఇన్‌ఫ్రాకు 213.37 కోట్లు, రూ.320 కోట్లు బ్రాండ్ మార్కెట్‌కు నిర్దేశించింది. లెన్స్‌కార్ట్ రాబడులు 6652.5 కోట్లుగా ఉన్నాయి. తొలిత్రైమాసికం లో 297.34 కోట్లు ఆర్జించింది. గతసంవత్సర లాభాలకంటే పెరిగాయి.





# 32% పెరిగిన బ్యాంకు ఆఫ్ ఇండియా లాభం

**ముంబయి,జూలై 29:** ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా నికరలాభాలు తొలి త్రైమాసికంలో 32శాతం పెరిగి 2252.1 కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 1702.7 కోట్లు మాత్రమే వచ్చిన లాభాలు ఈ ఏడాది 32శాతం పెరిగాయి. నికరవడ్డీ ఆదాయం మాత్రం ఈ త్రైమాసికంలో 3శాతం తగ్గి 60681.1 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నికరవడీ ఆదాయం 6275.8 కోట్లు ఆర్జించినసంగతి తెలిసిందే. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 3.27శాతం నుంచి త్రైమాసికం వారీగా చూస్తే తగ్గాయి. 2.92శాతంగా నిలిచాయి. నికర నిరర్థక ఆస్తులపరంగా చూస్తే 0.82శాతం నుంచి 0.75శాతానికి దిగి వచ్చాయి. నిర్వహణ లాభాలు 9శాతం పెరిగి 4009 కోట్లకు చేరాయి. కేటాయింపులు కూడా 15.2శాతంగా ఉన్నాయి. 1293 కోట్ల నుంచి 1096 కోట్లకు తగ్గించింది. కేటాయింపుల్ల క్షీణత 18శాతంగా ఉంది. 1338 కోట్లనుంచి 1096 కోట్లకు చేరడం వల్ల బ్యాంకు ఆర్థికపరిపుష్టిపెరిగింది. స్థూల నిరర్ధక ఆస్తులు 19,640.2 కోట్లకు చేరాయి. నిరక నిరర్ధక ఆస్తులు కూడా 5358.49 కోట్ల నుంచి 4949.89 కోట్లకు తగ్గి బ్యాంకు ఆస్తి అప్పులపట్టీని పటిష్టం చేసింది.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.